అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సోమవారం 02-12-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 333 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

ఏడుగురు మావోయిస్టులు మృతి

చల్పాక అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్



మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు

లొంగిపోవాలని హెచ్చరించాం :

ములుగు జిల్లా ఎస్పీ శబరీష్

వివరాలు 5లో

అదానీ స్కామ్‌పై జేపీసీ వేయాలి

ప్రజా సమస్యల్ని చర్చించని పార్లమెంట్

అదానీ లంచావతారం, మణిపూర్ అల్లర్లపై చర్చకు నిరాకరణ

మసీదుల పేర అల్లర్లు సృష్టించే కుట్రలు

మహారాష్ట్ర ఎన్నికల్లో చట్ట ఉల్లంఘనలను ఈసీ నిగ్గుతేల్చాలి

లగచర్ల రైతులు పోరాడి నెగ్గారు..

కాలుష్య సమస్య కాదు భూమి కీలకం

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"పార్లమెంట్‌లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుంది. అదానీ ముడుపుల కుంభకోణంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జేపీసీ) వేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లకు బాధ్యులైన ఆ రాష్ట్ర సీఎంపై చర్యలు తీసుకోవాలి. మరో పక్క దేశంలో పలు చోట్ల మసీదుల కింద దేవాలయాలున్నాయనే నెపంతో అల్లర్లు సృష్టించడం సరికాదు. మహారాష్ట్ర ఎన్నికల్లో జరిగిన చట్ట ఉల్లంఘనలపై ఈసీ స్పందించాలి. దేశానికి అవసరమైన మౌలికమైన అంశాలపైన పార్లమెంట్‌లో చర్చ జరపాలని ...6లో



రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తున్న మతోన్మాదులు, కార్పొరేట్లు

వైవిధ్యభరిత భారతానికి రాజ్యాంగమే రక్షణ : "మతోన్మాదం సవాళ్లు-రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అంశంపై సెమినార్‌లో బీవీ రాఘవులు

వివరాలు 13లో

జనవరిలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి : పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

ఏం జరిగింది..?

హింసాకాండపై బాధితులతో ఆరా

సంభాల్‌లో జ్యుడీషియల్ ప్యానెల్ పర్యటన



లక్నో : ఇటీవల హింసాకాండ చెలరేగిన ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జ్యుడీషియల్ ప్యానెల్ బృందం ఆదివారం పర్యటించింది. హింసాకాండ జరిగిన షాహి జామా మసీద్, ఇతర ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించింది. ఈ ప్యానెల్ అధ్యక్షులు అలహాబాద్ హైకోర్టు మాజీ జడ్జి దేవేంద్ర కుమార్ ఆరోరా, ప్యానెల్ సభ్యులు మాజీ ఐపీఎస్ ...13లో



బండ బాదుడు

పెరిగిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర

రూ.16.50 మేర పెంపు..వెంటనే అమల్లోకి

హైదరాబాద్‌లో అధికంగా రూ.2044

వరుసగా ఐదునెలల్లో ఐదు సార్లు పెరిగిన ధరలు

వినియోగదారులకు తప్పని ఇబ్బందులు


న్యూఢిల్లీ : దేశంలోని వినియోగదారులకు షాకిస్తూ వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలు మళ్లీ పెరిగాయి. చమురు కంపెనీలు సిలిండర్‌పై రూ.16.50 మేర పెంచాయి. పెరిగిన ధరలు ఆదివారం తక్షణమే అమల్లోకి వచ్చాయి. దీనితో, వాణిజ్య సిలిండర్ల ధరలు వరుసగా ఐదు నెలల నుంచి ఐదు సార్లు పెరిగాయి. ఈ పెరిగిన మొత్తం రూ.172.5 కావటం గమనార్హం. ఆదివారం అమల్లోకి వచ్చిన పెరిగిన ధరల ప్రకారం.. ఢిల్లీలో 19 కేజీల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ రిటైల్ ధర ప్రస్తుతం 1818.50గా ఉన్నది. అలాగే, ముంబయిలో రూ.1771, కోల్‌కతాలో రూ.1927, చెన్నైలో రూ.1980గా ఉన్నది. ఇక హైదరాబాద్‌లో వాణిజ్య ...5లో

సంక్రాంతి తర్వాత రైతు భరోసా



అసెంబ్లీ సమావేశాల్లో విధివిధానాలపై చర్చ

- మారీచ, సుబాహుల మాటలు నమ్మొద్దు
- కేసీఆర్ చేసిన అప్పులపై ప్రతినెలా రూ.6,500 కోట్లు వడ్డీలు కడుతున్నాం
- అయినా ప్రజాసంక్షేమంలో వెనక్కి తగ్గం
- రాష్ట్రంలో పండే ధాన్యాన్నే రేషన్ దుకాణాల ద్వారా ఇస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ



విలేకరులతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి చిత్రంలో మంత్రులు జూపల్లి, తుమ్మల, దామోదర, పొంగులేటి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సంక్రాంతి పండుగ తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామనీ, త్వరలో విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా విధివిధానాలపై చర్చిస్తామని తెలిపారు. రైతు రుణమాఫీని పూర్తిచేసినట్టే, రైతు భరోసా హామీని కూడా అమలు చేస్తామని స్పష్టంచేశారు. పాలమూరులో జరిగిన రైతు పండుగలో వేలాది మంది రైతులు పాల్గొని ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇచ్చారని చెప్పారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు రుణమాఫీ, రైతు భరోసాపై మారీచ, సుబాహులు (బీజేపీ, బీఆర్‌ఎస్) చెప్పే రాక్షస మాటలు విని ఆగం కావొద్దని రైతాంగానికి హితవు చెప్పారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా సొమ్మును ఖాతాల్లో వేస్తామనీ, ఇందిరమ్మ ప్రభుత్వంలో సోనియమ్మ గ్యారెంటీ అమలై తీరుతుందనీ, ఆ బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని స్పష్టం చేశారు. వాస్తవాల ప్రాతిపదికగా తమ ప్రభుత్వం భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో, రూ.69 వేల కోట్ల అప్పులతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలన తర్వాత, మాజీ సీఎం కేసీఆర్ నుంచి తిరిగి కాంగ్రెస్ అధికారం చేపట్టేనాటికి రూ.7 లక్షల కోట్ల అప్పుతో మా చేతికొచ్చిందని వివరించారు. ఈ అప్పుకు ప్రతినెలా దాదాపు రూ.6,500 కోట్లను కేవలం వడ్డీలుగా చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందని అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థికమంత్రులు టీ హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లు ఏనాడూ ప్రజలకు చెప్పకపోగా, బంగారు తెలంగాణ ...6లో

అజ్మీర్ దర్గాలో సర్వే ఒక సైద్ధాంతిక దాడి

ప్రధాని మోడీకి మాజీ అధికారులు, దౌత్యవేత్తల లేఖ

చట్టవిరుద్ధమైన కార్యక్రమాలు నిలిపివేయడానికి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి



న్యూఢిల్లీ : రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గాలో సర్వే చేయాలని స్థానిక కోర్టు ఆదేశించడాన్ని 'ఒక సైద్ధాంతిక దాడి'గా మాజీ అధికారులు, దౌత్యవేత్తలు విమర్శించారు. ఇలాంటి చట్ట ...3లో



ఢిల్లీలో ఒంటరి పోరే

ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కీలక నిర్ణయం తీసుకొంది. ఇండియా బ్లాక్‌తో పొత్తుకు తాము సిద్ధంగా లేమని.. ఒంటరిగానే పోటీ చేస్తామని ఆప్ అధినేత కేజ్రీవాల్ ప్రకటించారు. "ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పొత్తులకు దూరంగా ఉంటుంది. ఒంటరి పోరుకు సిద్ధం అవుతోంది" అని విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేజ్రీవాల్ ...13లో

చర్చకు ససేమిరా

కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి

వాయిదాల పర్వంతో ముగిసిన తొలి వారం

లోక్‌సభలో 54 నిమిషాలు..రాజ్యసభలో 75 నిమిషాలే కార్యకలాపాలు



న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల తొలి వారం ముగిసింది. ఈ వారంలో లోక్‌సభలో 54 నిమిషాలు, రాజ్యసభలో 75 నిమిషాల పాటు మాత్రమే కార్యకలాపాలు జరిగాయి. అదానీ గ్రూపుపై వచ్చిన అవినీతి ఆరోపణలను విచారించాలని ప్రతిపక్షాలు ముక్తకంఠంతో డిమాండ్ చేసినా ప్రభుత్వం అందుకు అంగీకరించక మొండి వైఖరి అవలంబించింది. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో చెలరేగిన హింస పైన కూడా చర్చ జరపాలని ప్రతిపక్షాలు కోరాయి. దానికి కూడా ప్రభుత్వం ససేమిరా అంది. తీవ్ర గందరగోళం మధ్య ఉభయ సభలు అనేక ...13లో



తెగని మహా పంచాయితీ

పదవుల పంపకంపై మహాయుతిలో పేచీ

బీజేపీ అధిష్టానం వైపు అందరి చూపు

ముంబయి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతికి మెజార్టీ వచ్చినా.. సర్కార్ ఏర్పాటుకు ఢిల్లీ వైపే చూస్తోంది. పదవుల పంపకాల్లో పేచీ బీజేపీ అధిష్టానానికి తల బొప్పికడుతోంది.సీఎం ఎవరన్నదానిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉన్నది.మహాయుతి కూటమిలోని నేతలు పైకి నవ్వుతూ స్టేట్‌మెంట్లు ఇస్తున్నా..లోనమాత్రం కుతకుతలాడిపోతున్నారు.ఈ అసమ్మతి ఏవిధంగా చల్లార్చాలని మోడీ, అమిత్‌షా సమాలోచనలు చేస్తున్నా..ఈ రచ్చ ఎక్కడికి దారితీస్తుందోనన్న భయం కూడా వెంటాడుతోందని పార్టీశ్రేణుల్లో వినిపిస్తోంది. ఓవైపు ఉప ముఖ్యమంత్రికే హోం శాఖను ఇవ్వాలని శివసేన పట్టుబడుతున్నది. తమ నేత శిండేను ...13లో




హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం

అమలుపై ప్రశ్నించి తీరుతాం

నిర్మాణాత్మక చర్చకైతే మేం సిద్ధం :

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

కాంగ్రెస్ పాలనపై బీజేపీ చార్జిషీట్ విడుదల



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. రేవంత్‌రెడ్డి సర్కారు ఏడాదిలో చేపట్టిన అభివృద్ధిపైనా, ఆరు గ్యారెంటీల అమలుపైనా నిర్మాణాత్మకంగా చర్చించేందుకు తాము సిద్ధమని ప్రకటించారు. సీఎం తన మాటతీరు మార్చుకోకపోతే మాత్రం చర్చకు రాబోమని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియాలో కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ చార్జిషీట్‌ను ఆయన విడుదల చేశారు. కేసీఆర్ రేవంత్‌రెడ్డి సర్కారు కూడా కేసీఆర్ పాలన బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారని చెప్పారు. డిసెంబర్ 9న చేస్తామన్న రుణమాఫీ నేటికీ పూర్తిచేయలేదనీ, రైతుభరోసా డబ్బులు వేయలేదని విమర్శించారు. మ్యానిఫెస్టోలో పది పంటలకు ఇస్తామన్న బోనస్ ఏమైందని నిలదీశారు. కేవలం సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. ఫార్మా సిటీకి వ్యతిరేకంగా అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పోరాటం చేసిందనీ, ఇప్పుడు బీఆర్‌ఎస్ బాటలో రేవంత్ సర్కారు వెళ్తున్నదని చెప్పారు. యువ వికాసం ఉత్తమాటగా మిగిలిందనీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదనీ, రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు ...6లో

పిల్లల్లోనూ ఊబకాయం

ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్న అధిక బరువు

- దేశంలో పెరిగిపోతున్న ఊబకాయులు
- బొద్దుగా ఉంటే ముద్దుగా అంటున్న తల్లిదండ్రులు



ఊబకాయం...ఇది పెద్దల్లోనే కాదు. ఇటీవలి కాలంలో పిల్లల్లోనూ కన్పిస్తున్న వ్యాధి. కొందరు దీనిని తేలికగా తీసుకుంటున్నప్పటికీ ఈ వ్యాధి కారణంగా కలిగే అనారోగ్యాలు, అనర్థాలు అనేకం. 2030 నాటికి ప్రపంచంలో ఊబకాయంతో బాధపడే ప్రతి పది మంది పిల్లల్లో ఒకరు మన దేశానికి చెందిన వారే అవుతారని ఓ అంచనా. ఊబకాయంతో బాధపడే వారు మధుమేహానికి గురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయి. ప్రపంచంలో సంఖ్యాపరంగా మధుమేహులు మన దేశంలో రెండో స్థానంలో ఉన్నారు. ఊబకాయం కారణంగా గుండె జబ్బులు, గుండె పోటు, కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం కూడా ఉంది. మన దేశంలో ఊబకాయుల సంఖ్య పెరుగుతుండడంతో వారితో పాటు ఈ వ్యాధులూ పెరిగిపోతున్నాయి.

న్యూఢిల్లీ : చిన్నతనంలోనే ఊబకాయంతో బాధపడే వారు క్లిష్టమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వయసు, ఎత్తుకు తగిన విధంగా కాకుండా ఎక్కువ బరువు ఉంటే దానిని ఊబకాయం అంటారు. అలాంటి వారిలో బాడీ-మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 95 శాతం కంటే అధికంగా ఉంటుంది. మూడవ, ఐదవ (తాజాది) జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) ప్రకారం అధిక బరువు, ఒబెసిటీతో బాధపడుతున్న పిల్లల సంఖ్య 2005-06లో 1.9 శాతం ఉంటే 2019-20 నాటికి 4 శాతానికి పెరిగింది. 2030 నాటికి దేశంలో ఊబకాయంతో 2.7 కోట్ల మంది పిల్లలు బాధపడుతుంటారని అంచనా. యునిసెఫ్ ప్రపంచ ఒబెసిటీ అట్లాస్-2022 ప్రకారం 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి మంది ఊబకాయ పిల్లల్లో ఒకరు భారత్‌కు చెందిన వారే అవుతారు.

కారణాలు ఇవే

ఒబెసిటీతో బాధపడే చిన్నారులు కానీ, పెద్దలు కానీ తీవ్రమైన ఆరోగ్య ...13లో

వైద్యులు, అధ్యయనాలు ఏం చెబుతున్నాయి?

ప్రపంచ ఆరోగ్య సంస్థ మే నెలలో ఒక నివేదికను విడుదల చేసింది. యువత ఎక్కువగా చక్కెరతో కూడిన పానీయాలు తీసుకుంటున్నారని, ప్రతి రోజూ పండ్లు, కూరగాయలు తీసుకోవడాన్ని తగ్గించేశారని ఆ నివేదిక ఎత్తిచూపింది. ఊబకాయులైన బాలికలు పది సంవత్సరాలకే రజస్వల అవుతున్నారని పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ ...13లో

13లో..

జనాభా తగ్గుదల ఆందోళనకరం

ఇలా జరిగితే సమాజం నశించిపోతుంది

కనీసం ముగ్గురుండాలి

కుటుంబాలు సమాజంలో భాగం : ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

3లో..

ఫెంగల్ బీభత్సం

పుదుచ్చేరిలో పెను విధ్వంసం

ఆరుగురు మృతి..

జలదిగ్బంధంలో జనం

పర్యావరణ పరిరక్షణకు సహకరించండి

కాలుష్య నియంత్రణకు కట్టుబడి ఉండాలి

ప్రభుత్వ కార్యాచరణకు తోడుగా ప్రజలు ఉద్యమిస్తేనే లక్ష్యాలు నెరవేరే అవకాశం : మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలనీ, ప్రభుత్వ కార్యాచరణకు తోడుగా ప్రజలు ఉద్యమిస్తేనే ఆశించిన లక్ష్యాలు నెరవేరే అవకాశం ఉంటుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహకరించాలని కోరారు. సోమవారం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి సురేఖ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మనుషుల తప్పిదాల వల్ల ప్రాణాధారమైన గాలి, నీరు, నేల రోజు రోజుకీ విషతుల్యమై, ప్రాణాలను హరిస్తున్న పరిస్థితి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. 1984 డిసెంబర్ రెండో తేదీన జరిగిన బోపాల్ గ్యాస్ దుర్ఘటనను గుర్తుచేశారు. ఆ ప్రమాదం మనదేశంలోనే గాక ప్రపంచలోనే ఘోర పారిశ్రామిక విపత్తుగా మిగిలిందనీ, ఆనాడు వేల మంది మరణించగా..6 లక్షల మందికిపైగా ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నారని తెలిపారు. పరిశ్రమల కాలుష్యాన్ని నివారించడంతో పాటు కాలుష్యానికి వ్యతిరేకంగా పోరాడేలా ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఏటా డిసెంబర్ రెండో తేదీన జాతీయ కాలుష్య నియంత్రణ దినాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది "స్వచ్ఛమైన గాలి, పచ్చని భూమి - సుస్థిరమైన జీవనం వైపు అడుగు" అనే నేపథ్యంతో ప్రజలకు కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించే దిశగా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కాలుష్య నియంత్రణ దినాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతిఒక్కరూ పర్యావరణ అనుకూల వస్తువులను వాడటంతో పాటు, మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచాలని కోరారు.

అక్రమ అరెస్టులు బూటకపు ఎన్ కౌంటర్లు

- కాంగ్రెస్ ఏడాది విజయోత్సవాలు ఇవేనా? : మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శించారు. "అరెస్టులు, నిర్బంధాలు, కంచెలు, ఆంక్షలు బూటకపు ఎన్ కౌంట్లర్లు రాష్ట్రంలో అశాంతిని రేపుతున్నాయి. అన్ని వర్గాలను మోసం చేసి ఆరు గ్యారెంటీలను అటకెక్కించారు. ఏడో గ్యారెంటీగా డబ్బా కొట్టిన ప్రజాస్వామ్య పాలనకు సైతం విజవంతంగా తూట్లు పొడిచారు. బూటకపు వాగ్దానాలు, బూటకపు ఎన్‌కౌంటర్లు. ఇదేనా ఏడాది పాలన విజయోత్సవాలు" అని ఎద్దేవా చేశారు.

'ఉస్మానియా' రహదారుల సర్వే అధికారులకు సీఎం ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గోషామహల్ స్టేడియంలో నిర్మిస్తున్న కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవన నిర్మాణం కోసం రహదారుల సర్వే చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఈమేరకు హైదరాబాద్‌లోని తన నివాసంలో అధికారులతో సమీక్షించారు. ఆస్పత్రి రహదారులపై పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణం కోసం తక్షణమే సర్వే ప్రారంభించాలని ఆదేశించారు. ఆస్పత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అన్ని శాఖలతో సమన్వయం కోసం నోడల్ ఆఫీసర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిషోర్ నియమించారు. సమావేశంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ,హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

గాదె సుబ్బారెడ్డి మరణం ప్రజానాట్యమండలికి తీరని లోటు

పీఎన్ఎం అధ్యక్షులు ఎన్. మారన్న


నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వీధి నాటక రచయిత, దర్శకుడు, ప్రజానాట్యమండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి మరణం ప్రజానాట్యమండలికి తీరని లోటని పిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మారన్న తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పీఎన్ఎం రాష్ట్ర మాజీ నాయకులు పద్మారావు, మారన్న పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎన్.మారన్న మాట్లాడుతూ ప్రజానాట్యమండలి నిర్మాణంలోనూ, ప్రజా సాంస్కృతికోద్యమ నిర్మాణం కోసం ఎన్నో వీధి నాటికలను రాశారని గుర్తు చేశారు. ప్రజా కళల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం నిరంతరం తాపత్రపడేవారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రంగంలో ఆయన చేసిన కృషి అమోఘమని తెలిపారు. గాదె సుబ్బారెడ్డి ప్రజానాట్యమండలి రాష్ట్ర అభ్యుదయ కళా ఉద్యమ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో పీఎన్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. కళ్యాణ్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి డి.రాజు నగర నాయకులు నాయుడు, రఘు, రాము, నాగరాజు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ హయాంలో మైనార్టీలపై దాడులు

జర్మనీ మాజీ చాన్సలర్ మెర్కెల్





న్యూఢిల్లీ: భారత్‌లో నరేంద్ర మోడీ పాలనలో మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని జర్మనీ మాజీ చాన్సలర్ ఏంజెలా మెర్కెల్ విమర్శించారు. ఇటీవల విడుదలచేసిన ఫ్రీడమ్ మెమరీస్ (1951-2021) పుస్తకంలో మెర్కెల్ ఈ విషయాన్ని పేర్కొన్నారు. హిందూత్వ మూకలు ఇతర మతాలకు చెందినవారిని మరీ ముఖ్యంగా క్రైస్తవులను, ముస్లింలను టార్గెట్‌గా పెట్టుకుని దాడులకు దిగడాన్ని ఆమె ప్రస్తావించారు. 2015 ఏప్రిల్‌లో జర్మనీ పర్యటనకు వచ్చిన మోడీతో జరిపిన సమావేశంలో ఇదే అంశాన్ని తాను లేవనెత్తానని, అయితే, మోడీ దానిని తీవ్రంగా తోసిపుచ్చారని అన్నారు. . తన ఆరోపణలను మోడీ తోసిపుచ్చినప్పటికీ వాస్తవ పరిస్థితి వేరుగా ఉందన్నారు. భారత్‌లో మత స్వేచ్ఛపై తన ఆందోళనలు అలాగే మిగిలిపోయాయని మెర్కెల్ పేర్కొన్నారు. ఏ ప్రజాస్వామ్యానికైనా కీలకం మత స్వేచ్ఛ అని ఆమె నొక్కిచెప్పారు.

2015 ఏప్రిల్‌లో జర్మనీలో మోడీతో తన మొదటి సమావేశాన్ని మెర్కెల్ వివరిస్తూ, 'ఆయనకు.(మోడీకి) విజువల్ ఎఫెక్ట్స్ అంటే మోజు ఎక్కువ ' అని పేర్కొన్నారు. మోడీ తన ఎన్నికల ప్రచారం గురించి ఆమెతో మాట్లాడుతూ, 'తాను స్టూడియోలో మాట్లాడిన విషయాన్ని, తన చిత్రాన్ని 50కిపైగా ప్రదేశాల్లో 'హోలోగ్రామ్' గా ప్రదర్శించారు. 2014 సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో మోడీ హోలోగ్రామ్‌ను ఎక్కువగా ఉపయోగించారని ఆమె పేర్కొన్నారు.. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌తో తన సమావేశాన్ని గురించి మెర్కెల్ వివరించారు.



విస్తృత స్థాయి ప్రపంచ అనుభవం కలిగిన ఆర్థిక వేత్త భారత దేశ ' మొట్టమొదటి హిందువేతర ప్రధాని ' అంటూ మన్మోహన్ సింగ్‌ను ఆమె అభివర్ణించారు. భారత దేశంలో అప్పటికి ఉన్న 120 కోట్ల జనాభాలో మూడింట రెండొంతుల మంది జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వీటి గురించే ఆయన ఎక్కువగా మాట్లాడారు. జర్మనీ జనాభా (8 కోట్టు) కన్నా భారత్ జనాభా అనేక రెట్లు అధికం. ఆయనతో తన సంభాషించినప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాల పట్ల సంపన్న దేశాల వైఖరిపై ఆయనకున్న అనుమానాలను అర్థం చేసుకున్నాను. మన్మోహన్ సింగ్ తన దేశ సాంస్కృతిక వైవిధ్యం గురించి, అయిదు వేల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఉపఖండం గురించి చెప్పారు. భారత రాజ్యాంగం 22 అధికారిక భాషలను గుర్తించిన విషయాన్ని , భిన్నత్వంలో ఏకత్వం గొప్పతనాన్ని గురించి చెప్పారని మెర్కెల్ పేర్కొన్నారు.

వీఆర్ఏ, వీఆర్వోల సమస్యలను పరిష్కరించండి

ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వీఆర్ఏ, వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం షామీర్‌పేట్ మండలం తూంకుంటలో తెలంగాణ పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో వీఆర్వోల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. వీఆర్వోలు గ్రామీణ ప్రాంతాల్లో రెవిన్యూ వ్యవస్థకు పట్టు కొమ్మలుగా సేవలందించారని గుర్తు చేశారు. గత సర్కార్ వారిని చిన్నాభిన్నం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాది క్రితం రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ సర్కార్ వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థల పునరుద్ధరణకు సుముఖంగా ఉందని చెప్పారు. త్వరలో విధానపరమైన నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సింగారం రాములు, రమేష్ పాక, పూల్ సింగ్ చౌహన్, మహిళా అధ్యక్షురాలు పి. రాధ, తెలంగాణ పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై ప్రధాని ఆందోళన

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



భువనేశ్వర్ : సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ కేంద్రంగా చోటుచేసుకుంటున్న ఆర్థిక మోసాలు, నేరాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అత్యాధునిక సాంకేతికతను కొందరు విద్రోహ చర్యలకు వినియోగిస్తున్నారని, కృత్రిమ మేధ ద్వారా డీప్ ఫేక్ కంటెంట్ సృష్టించడం, డిజిటల్ అరెస్టు వంటి మోసపూరిత చర్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. భువనేశ్వర్‌లో మూడు రోజుల పాటు జరిగిన 59వ పోలీస్ డీజీ, ఐజీల అఖిల భారత సదస్సు ముగింపు సెషన్‌లో మోడీ ప్రసంగించారు. పని ఒత్తిడిని తగ్గించుకోవడానికి సాంకేతికను ఉపయోగించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా 250 మంది అధికారులు హాజరయ్యారు. మరో 750 మంది వర్చువల్‌గా పాల్గొన్నారు.

వైద్యారోగ్యశాఖలో మార్పుల దిశగా సర్కారు


రాజీవ్ ఆరోగ్యశ్రీ మొదలు నియామకాల వరకు నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కారాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలో సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం, డిమాండ్లను అమలు చేసేందుకు సర్కారు లోతుగా కసరత్తు చేస్తున్నది. ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించి, డిమాండ్లను నెరవేర్చిన వైద్యారోగ్యశాఖ మిగిలిన వాటిపైన దృ ష్టి సారించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజీ, పెంపు, జూనియర్ డాక్టర్ల స్టయిఫండ్ పెంపు, హాస్టల్ భవనాలకు ఒకే చెప్పడం, వారి ఉపకార వేతనాలను ప్రతి నెలా వచ్చేలా చర్యలతో పాటు వివిధ రోగాలతో ప్రభుత్వాస్పత్రులకు వచ్చే వారికి మెరుగైన చికిత్స అందించేందుకు ప్రయత్నిస్తున్నది. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అదే పనిగా సమీక్షలు నిర్వహించి లోతుగా చర్చిస్తుండటం కూడా ఈ శాఖ ప్రక్షాళనకు దోహదపడుతున్నది.

ఏడాది కాలంలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు, చికిత్సల ధరల పెంపు, కొత్తగా 163 రకాల చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురావడమే గాక, వాటి కోసం అదనంగా రూ.487.29 కోట్లను కేటాయించింది. గతంలో ప్రతి నెలా రూ.52 కోట్లు ఖర్చు చేస్తే, ప్రస్తుతం రూ.76 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ శాఖలో ఇప్పటికే 7,774 పోస్టులను భర్తీ చేయగా, మరో 6,470 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి, 607 అసిస్టెంట్ ప్రొఫెసర్, 1,690 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (స్పెషలిస్ట్), 308 ఫార్మసిస్ట్ (ఆయుష్) పోస్టులకు మెడికల్ బోర్డు నోటిఫికేషన్లు ఇవ్వనున్నది. ఎనిమిది నెలల్లో ఎనిమిది ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ఒక్కో కాలేజీలో 50 సీట్ల చొప్పున అనుమతిని సాధించింది. దీంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సీట్ల సంఖ్య 4,090కి చేరగా, కొత్తగా 50 పీజీ సీట్ల మంజురుతో వాటి సంఖ్య 1,191కు చేరింది.కొడంగల్ నియోజకవర్గంలో సుమారు 225కోట్లతో కాలేజీలు, హాస్పిటల్ నిర్మాణం, 50 ఎంబీబీఎస్ సీట్లతో మెడికల్ కాలేజీ, 50 సీట్లతో ఫిజియోథెరపీ కాలేజీ, 30 సీట్లతో పారామెడికల్ కాలేజీ ఏర్పాటు చేయనున్నారు. కొడంగల్‌లోని 50 బెడ్ల ఆస్పత్రిని 220 బెడ్లకు అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఇప్పటికే 6,956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయగా, మరో 2,322 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నది. కొత్తగా16 నర్సింగ్ కాలేజీలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో ఒక్కో నర్సింగ్ కాలేజీలో 60 బీఎస్సీ నర్సింగ్ సీట్ల చొప్పున, మొత్తం 960 సీట్లు ఈ అకాడమిక్ ఇయర్ నుంచే విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. నర్సింగ్ కాలేజీల సంఖ్య 21 నుంచి 31కి, సీట్ల సంఖ్య 1,400 నుంచి 2,360కి పెరిగింది. కొత్తగా 28 పారామెడికల్ కాలేజీలను ప్రారంభించగా, వాటి సంఖ్య 40కు, సీట్ల సంఖ్య 3,172కు పెరిగింది. నర్సింగ్ కాలేజీలు, పారామెడికల్ కాలేజీల ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 500 కోట్లు కేటాయించింది. ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనం కోసం గోషామహల్‌లో 32 ఎకరాలను కేటాయించింది. రూ.2 వేల కోట్లతో ఆస్పత్రి భవనాలను నిర్మించనున్నది. మంచిర్యాలలో రూ.300 కోట్లతో 600 బెడ్ల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మించనున్నారు. మధిరలో రూ.34 కోట్లతో కొత్త ఏరియా హాస్పిటల్ నిర్మించగా, ఉట్నూరులో కొత్త డయాగ్నస్టిక్ హబ్ నిర్మాణం, వికారాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్, వరంగల్, మహబూబ్‌నగర్‌లో 7 కొత్త ప్రైమరీ హెల్త్ సెంటర్లను మంజూరు చేశారు.



జూనియర్ డాక్టర్ల కోసం ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీల్లో కొత్త హాస్టల్ భవనాల నిర్మాణం కోసం రూ.204.85 కోట్లను కేటాయించింది. వారికి రెగ్యులర్‌గా స్టైఫండ్ వచ్చేలా గ్రీన్‌చానల్ ఏర్పాటు చేసి రూ.406 కోట్లు విడుదల చేసింది. కొత్తగా 18 డయాలసిస్ సెంటర్ల మంజూరుతో పాటు ఇప్పటికే అందుబాటులో ఉన్న 20 డయాలసిస్ సెంటర్లలో అదనంగా 89 డయాలసిస్ మిషన్లను పేషెంట్లకు అందుబాటులోకి తీసుకొచ్చింది. డయాలసిస్ పేషెంట్లకు అవసరమైన సర్జరీలు చేయడానికి, సుమారు రూ.33 కోట్లతో 7 వాస్క్యులర్ సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రతి జిల్లాలో ఎన్‌సీడీ క్లినిక్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. గాంధీలో ఐవీఎఫ్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చి, పేట్లబురుజు ఆస్పత్రిలో రూ.4.15 కోట్లతో ప్రారంభించారు. ప్రతి జిల్లాకో సెంట్రల్ మెడిసినల్ స్టోర్(సీఎంఎస్) ఏర్పాటు చేసింది.

ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ అందుబాటులోకి తేవడంలో భాగంగా సోమవారం కొత్తగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించనున్నారు. వీటితో కలిపి అంబులెన్స్‌ల సంఖ్య 1,003కి పెరిగింది. అంబులెన్స్ రెస్పాన్స్ టైమ్ సగటున 18 నిమిషాల నుంచి 14 నిమిషాలకు తగ్గనున్నది. వీటి నిర్వహణకు ప్రస్తుతం సంవత్సరానికి రూ.145 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తున్నది. రాష్ట్ర, జాతీయ రహదారులపై ప్రతి 30 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 74 ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.


సుమారు రూ.వెయ్యి కోట్లతో రెండు సంవత్సరాల్లో ట్రామా కేర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. కేవలం 15 నిమిషాల వ్యవధిలో పేషెంట్‌ను ట్రామాకేర్ సెంటర్‌కు తరలించి, చికిత్స అందించేలా ట్రామాకేర్ వ్యవస్థను తయారు చేస్తున్నారు.

ట్రాన్స్‌జెండర్లకు మెరుగైన ఆరోగ్య సేవలందించేందుకు ఉస్మానియా హాస్పిటల్‌లో క్లినిక్‌ను అందుబాటులోకి తెచ్చారు. జిల్లాకు ఒకటి చొప్పున 32 క్లినిక్‌లను సోమవారం ప్రారంభించనున్నారు. కొత్తగా 24 మంది ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్లకు నియామకపత్రాలు అందించడంతో పాటు నాచారంలో ఉన్న ఫుడ్‌సేఫ్టీ ల్యాబ్‌ను ఆధునీకరించడంతో పాటు, కొత్తగా మహబూబ్‌నగర్, వరంగల్, నిజామాబాద్‌లో ఫుడ్‌సేఫ్టీ ల్యాబుల ఏర్పాటు, కొత్తగా 5 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. జనరల్ ట్రాన్స్‌ఫర్లు చేపట్టింది. హెచ్‌ఓడీ పోస్టుల సృష్టించింది. కొత్తగా 5 రీజనల్ కేన్సర్ సెంటర్లు మంజూరు చేసింది.

డాలర్ స్థానంలో కరెన్సీ తేస్తే...

100 శాతం పన్నులేస్తా : బ్రిక్స్ దేశాలకు ట్రంప్ వార్నింగ్

ప్రపంచ సమాచారం



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ అంతర్జాతీయ వాణిజ్యంలో అమెరికన్ డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించే ప్రయత్నాలను విరమించుకోకపోతే బ్రిక్స్ కూటమి, దాని మిత్రదేశాలపై 100 శాతం సుంకాలను విధిస్తానని బెదిరించారు. "మేం నిలబడి చూస్తున్నప్పుడు బ్రిక్స్ దేశాలు డాలర్‌కు దూరంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నాయనే ఆలోచన ముగిసింది" అని ట్రంప్ ఆదివారం ఎక్స్ లో పోస్ట్ చేశారు.

ప్రారంభంలో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా , దక్షిణాఫ్రికాతో కూడిన బ్రిక్స్ గ్రూప్, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అర్జెంటీనా, ఈజిప్ట్, ఇథియోపియాలను చేర్చడానికి విస్తరించింది. కొత్త రిజర్వ్ కరెన్సీ కోసం పిలుపునిచ్చిన రష్యా, చైనాల ప్రమేయంతో డాలర్‌కు ప్రత్యామ్నాయా లను స ృష్టించడం గురించి బ్రిక్స్ ఆలోచిస్తోంది. గత ఏడాది దక్షిణాఫ్రికాలో జరిగిన సమ్మిట్‌లో, రష్యాలోని కజాన్‌లో జరిగిన అక్టోబర్‌లో జరిగిన సమ్మిట్‌లో బ్రిక్స్ కరెన్సీ ప్రతిపాదనపై చర్చించినట్టు మీడియా నివేదించింది.

"ఈ దేశాలు కొత్త బ్రిక్స్ కరెన్సీని సృష్టించవు లేదా శక్తివంతమైన యూఎస్ డాలర్‌ను భర్తీ చేయడానికి మరే ఇతర కరెన్సీని తిరిగి ఇవ్వవు. అలాచేస్తే 100 శాతం టారిఫ్‌లను ఎదుర్కొంటారు. అంతేకాదు యూఎస్‌లో విక్రయించడానికి వీడ్కోలు చెప్పాలని సూచించారు. ఈ దేశాల నుంచి మాకు నిబద్ధతతో కూడిన ఆర్థిక వ్యవస్థ" అవసరమని అని ట్రంప్ ఆదివారం అన్నారు.

అక్టోబర్ బ్రిక్స్ సమ్మిట్‌లో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పాశ్చాత్య దేశాలు ఆంక్షల ద్వారా డాలర్‌ను "ఆయుధీకరణ" చేస్తున్నాయని విమర్శిం చారు, ఇది "ఈ కరెన్సీపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది . దాని అధికారాలను తగ్గిస్తుంది" అని అన్నారు.

"డాలర్‌ను ఉపయోగించడానికి నిరాకరించేది మేము కాదు... మేము ప్రత్యామ్నాయాల కోసం వెతకవలసి వస్తుంది" అని పుతిన్ జోడించారు.

అయితే, డాలర్‌ను భర్తీ చేసే అవకాశాలను ట్రంప్ తోసిపుచ్చారు. "అంతర్జాతీయ వాణిజ్యంలో యూఎస్,బ్రిక్ దేశాలు భర్తీ చేసే అవకాశం లేదు. ఏ దేశం ప్రయత్నించినా అమెరికాకు వీడ్కోలు పలకాలి" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

తాజా టారిఫ్ బెదిరింపులు మెక్సికో, కెనడా ,చైనాలకు ఈ వారం ప్రారంభంలో ట్రంప్ జారీ చేసిన ఇలాంటి హెచ్చరికలను ప్రతిధ్వనిస్తున్నాయి. చట్టవిరుద్ధమైన వలసల నుంచి మాదకద్రవ్యాల అక్రమ రవాణా వరకు దేశాలు సమస్యలను కలిగి ఉన్నాయని ఆయన ఆరోపించారు . మెక్సికో , కెనడా నుంచి దిగుమతులపై 25 శాతం, చైనా నుంచి వచ్చే వాటిపై 10 శాతం పెంపును సుంకాలను ప్రతిపాదించారు.

కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో శు క్రవారం ఫ్లోరిడాలోని ట్రంప్ యొక్క మార్-ఎ-లాగో నివాసాన్ని సందర్శించి ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నంలో భాగంగా.. మెక్సికో స్పందించింది. సుంకాలు కార్యరూపం దాల్చినట్లయితే సంభావ్య ప్రతిఘటనలను సూచించింది.

తన "అమెరికా ఫస్ట్" ఆర్థిక ఎజెండాలో భాగంగా, చైనీస్ దిగుమతులపై అదనంగా 60 శాతం సహా విదేశీ వస్తువులపై భారీ సుంకాలను విధిస్తానని ట్రంప్ గత నెలలో చేసిన ప్రతిజ్ఞతో ఎన్నికల విజయం సాధించింది.

అక్టోబర్‌లో, విదేశీ వస్తువులపై భారతదేశం అత్యధిక సుంకాలను విధించిందని ట్రంప్ విమర్శించారు. తాను తిరిగి ఎన్నికైతే పరస్పర పన్నును ప్రవేశపెడతానని ప్రమాణం చేశారు.

"ఇది నా ప్రణాళికలో చాలా ముఖ్యమైన పదం, ఎందుకంటే మేము సాధారణంగా సుంకాలు వసూలు చేయం" అని ట్రంప్ అన్నారు. "చైనా మా నుంచి 200 శాతం సుంకం వసూలు చేస్తుంది. బ్రెజిల్ పెద్ద చార్జర్. అన్నింటికంటే పెద్ద చార్జర్ భారతదేశం అని ప్రస్తావించారు.

సెప్టెంబరు 17న, ట్రంప్ తన దేశంతో వాణిజ్య సంబంధాలను "చాలా పెద్ద దుర్వినియోగదారుడు" అని భారతదేశాన్ని అభివర్ణించారు.



మోడీకి అదానీ కనిపిస్తలేడా.. ?

- అవినీతి నిర్మూలన ఎక్కడ
- సీబీఐ, ఈడీ ఇప్పుడు పనిచేయవా? :

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

అవినీతి నిర్మూలనే తమ లక్ష్యమన్న మోడీకి అదానీ కనిపిస్తలేడా, ఈ విషయంలో ఈడీ, సీబీఐ ఎందుకు పని చేయడం లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవినీతి నిర్మూలనే తమ ధ్యేయమని ప్రగల్భాలు పలికిందన్నారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, జార్ఖండ్ సీఎంపైన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూతురు కవితను అరెస్టు చేసి జైల్లో పెట్టిన మోడీ ప్రభుత్వం సోలార్ విద్యుత్ కొనుగోలు వ్యవహారంలో రూ.20వేల కోట్ల లంచాలు ఇచ్చినట్టు వస్తున్న ఆరోపణలపై అదానీని ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పుడు సీబీఐ, ఈడీ సంస్థలు ఏమయ్యాయన్నారు. మోడీ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారుల కొమ్ము కాస్తోందన్నారు. ప్రతిపక్షాన్ని దెబ్బ తీసేందుకు, ఆ ప్రభుత్వాలను కూల్చేందుకు మాత్రమే రాజ్యాంగ సంస్థలను వినియోగిస్తున్నారని విమర్శించారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ గణన కోసం పార్లమెంటులో సీపీఐ(ఎం) సైతం మద్దతు ఇస్తుందన్నారు. దేశంలో ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయానికి బీజేపీ వ్యతిరేకమన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తోందన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలతో పాటు కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి నిధుల్లో కోత విధిస్తుందన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే బీజేపీ కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగుల కల్పన నిలిచిపోయిందన్నారు. ఈ తరుణంలో ప్రయివేట్ రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, యాదయ్య, మధుసూదన్ రెడ్డి, జగదీష్, మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ లీగ్‌లో అయోధ్య టెంపుల్ ట్రస్ట్

అయోధ్య : రామ మందిర నిర్మాణం జరిగిన అయోధ్యలో క్రికెట్ లీగ్ టోర్నమెంట్ జరగబోతోంది. అందులో పెద్దగా ఆశ్చర్యపడాల్సిన విషయమేమీ లేదు కానీ ఈ టోర్నమెంటులో పాల్గొంటున్న నాలుగు జట్లలో ఒక దానికి శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రాతినిధ్యం వహించడమే వింతగా కన్పిస్తోంది. క్రికెట్ లీగ్‌లో ఎల్ అండ్ టీ లిమిటెడ్, టాటా కన్సల్టింగ్ ఇంజినీరింగ్ లిమిటెడ్, కెనరా బ్యాంక్ జట్లు కూడా పాల్గొంటున్నాయి. శ్రీరామ ప్రీమియర్ క్రికెట్ లీగ్ ఈ నెల 22న జరుగుతుంది. ప్రైవేటు కళాశాలకు చెందిన క్రికెట్ మైదానంలో ఈ పోటీలు జరుగుతాయి. టెన్నిస్ బాల్‌ను ఉపయోగించి టోర్నమెంట్ నిర్వహిస్తారు.

బీజేపీ బలపడటం అత్యంత ప్రమాదకరం



- బీఆర్ఎస్ చేసిన తప్పులే కాంగ్రెస్ చేస్తోంది
- ప్రజాస్వామ్యంపై కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదం :

సిద్దిపేట జిల్లా 3వ మహాసభల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-గజ్వేల్

దేశంలో బీజేపీ బలపడటం అత్యంత ప్రమాదకరమని, ఈ క్రమంలోనే దేశంలో మతోన్మాదం విచ్చిన్న రాజకీయాలకు పాల్పడుతున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో ఆదివారం ప్రారంభమైన సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా 3వ మహాసభల సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని ఆంధ్ర బ్యాంకు నుంచి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని మాట్లాడారు. కులమతాలను రెచ్చగొడుతూ మోడీ కాలం గడుపుతున్నారని విమర్శించారు. అంబానీ, అదానీలను ప్రోత్సహిస్తూ దేశంలో ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారన్నారు. అదానీని అరెస్టు చేయాలని అమెరికా ప్రభుత్వం చెప్పినా, పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుబట్టినా మోడీ మాత్రం మౌనం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేసిన తప్పులే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్నదని ఆరోపించారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల కోసం భూములు తీసుకుంటున్న నేపథ్యంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా వ్యతిరేకించారని, ఇప్పుడు కొడంగల్ నియోజకవర్గంలో లగచర్ల పరిశ్రమ విషయంలో రేవంత్ రెడ్డి అనుకూలంగా తీసుకొని రైతుల భూములను లాక్కుంటున్నారన్నారు. తాము పరిశ్రమలకు వ్యతిరేకం కాదని, రైతులకు బుక్కెడు అన్నం పెట్టే భూములను తీసుకుంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. గిరిజన మహిళలను మానసికంగా, శారీరకంగా వేధించినట్టు తెలిపారు. బాధితులను పరామర్శించడానికి వెళ్ళినప్పుడు అడుగడుగునా పోలీసులు అడ్డుపడ్డారని, అయినా తమ కార్యకర్తలను పోలీస్ స్టేషన్ నుంచి విడిపించుకుని పలు గ్రామాల్లో బాధితుల గోడును విన్నామని, దానిపై ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్టు చెప్పారు. కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు ఏమయిందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందో ఒకసారి గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. కమ్యూనిస్టు పార్టీలకు చట్టసభల్లో సీట్లు లేవని, బలహీనంగా ఉన్నారని బూర్జువాపార్టీలు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. అయినా ప్రజల సమస్యల కోసం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి పోరాటం సాగించే తరుణం దగ్గరల్లో ఉందన్నారు. కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై భవిష్యత్తులో మరిన్ని పోరాటాలను నిర్మించేందుకు ఈ మహాసభలు ఎంతో ఉపయోగపడాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజాసమస్యలపై నిత్యం పోరాటాలు చేయాలి

- దేశానికి కమ్యూనిస్టుల అవసరం పెరిగిన సమయంలో శక్తికి మించి పనిచేయాలి
- హైడ్రా,మూసీ పేరుతో ప్రభుత్వం రాజకీయాలు మానుకోవాలి :

సీపీఐ(ఎం) హైదరాబాద్ నగర మహాసభల ముగింపులో ఎస్.వీరయ్య

- గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సిటీబ్యూరో, జూబ్లీహిల్స్

హైదరాబాద్ నగరంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా, ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. ఎస్ఆర్‌నగరలోని శ్రీనివాస్ నగర్ కమిటీ హాల్‌లో ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ 23వ మహాసభ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ, హైడ్రా, మూసీ పేరుతో, రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. మధ్యతరగతి ప్రజలు, పేదలు, కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటాలు చేయాలన్నారు. దేశానికి కమ్యూనిస్టుల అవసరం పెరిగిందని, ఇలాంటి పరిస్థితుల్లో శక్తికి మించి ప్రజల కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలని, మహిళలపై దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలనీ, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మతోన్మాదం, నిరుద్యోగం, కార్మికుల సమస్యలు, మహిళలపై హింస, పౌరసరఫరాలు తదితర వాటిపై 17 తీర్మానాలను మహాసభలో ఆమోదించారు.

19మందితో నూతన నగర కమిటీ, కార్యదర్శిగా ఎం. వెంకటేశ్

19 మందితో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర కార్యదర్శిగా ఎం.వెంకటేష్, కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎం.శ్రీనివాస్, ఎం.శ్రీనివాసరావు, ఎం.దశరథ్, ఎం.మహేందర్, కేఎస్. రాజన్న, కె.నాగలక్ష్మి ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా ఆర్.వెంకటేష్, జె.కుమారస్వామి, ఎస్. మారన్న, పద్మ, కె.అజయ్ బాబు, జి.కిరణ్, ఆర్.అశోక్, సి.మల్లేష్, ఎం. అజయ్ బాబు, జీ.నరేష్, వరలక్ష్మి, అశోక్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు, పి ప్రభాకర్, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫెంగల్ బీభత్సం



చెన్నై : ఫెంగల్ తుపాను తాకిడికి అతలాకుతలమైన తమిళనాడు క్రమేపీ కుదుటపడుతోంది. తీరం దాటిన ఫెంగల్ తమిళనాడు, పాండిచ్చేరిలో పెను విధ్వంసాన్ని, విషాదాన్ని మిగిల్చింది. ఆరుగురి ప్రాణాలను హరించింది. ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు కరైకల్, మహాబలిపురం మధ్య తుపాను తమిళనాడు తీరాన్ని దాటింది. అది బలహీనపడి పాండిచ్చేరి సమీపంలో అల్పపీడనంగా కొనసాగుతోంది. భారీ వర్షాల కారణంగా చెన్నయ్ నగరం జలమయం కావడంతో విమానాశ్రయాన్ని కొంతసేపు మూసివేశారు. పరిస్థితి మెరుగుపడడంతో అర్ధరాత్రి దాటిన తర్వాత విమానాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. రైలు సర్వీసులను కూడా పునరుద్ధరించారు. తుపాను కారణంగా చెన్నైలో విద్యుద్ఘాతానికి గురై ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. నగరంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి స్టాలిన్ పర్యటించి బాధితులను పరామర్శించారు. సహాయ కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. తుపాను ప్రభావం తగ్గడంతో చెన్నై ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారని చెప్పారు. భారీ వర్షాలు కురిసిన విల్లుపురం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మరో ముగ్గురు మంత్రులు సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారని వివరించారు. సెంట్రల్ చెన్నైలోని కోయంబేడు, విరుగంబాకం, నుంగంబాకం, టి.నగర్, ఆల్వార్‌పేట్ ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకుపోయాయి. విల్లుపురం జిల్లాలో ముందు జాగ్రత్త చర్యగా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

మత సామరస్యానికి ప్రతీక అజ్మీర్ షరీఫ్ దర్గా

కులం, మతం, ప్రాంతమనే తేడా లేదు

జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులూ దర్శించుకున్న సందర్భాలు అనేకం

- సందర్శకుల జాబితాలో తొలి ప్రధాని నెహ్రూ నుంచి ప్రస్తుత పీఎం మోడీ వరకు పలువురు ప్రముఖులు
- ముషారఫ్, షేక్ హసీనా వంటి అంతర్జాతీయ నేతలు కూడా
- యూఎస్ మాజీ ప్రెసిడెంట్ ఒబామా నుంచి చాదర్
- నేడు దాని ఉనికినే ప్రశ్నిస్తూ కోర్టులో పిటిషన్
- బీజేపీవారి పనేనంటున్న ప్రతిపక్ష నాయకులు



న్యూఢిల్లీ : దేశంలోని మసీదులను ఆలయాల పేరుతో చేజిక్కించుకోవాలన్న హిందూత్వ శక్తుల ప్రయత్నాలు అలాగే కొనసాగుతున్నాయి. యూపీలోని వారణాసిలో గల జ్ఞానవాపీ, మథురలోని జామా మసీదులకు సంబంధించి ఇప్పటికే కోర్టులలో పిటిషన్లు దాఖలయ్యాయి. నిన్నటి వరకు.. యూపీలోని సంభాల్ మసీదు సర్వే అంశమూ సుప్రీంకోర్టు జోక్యం చేసుకొనే వరకూ తీవ్ర హింసను సృష్టించిన విషయం విదితమే. ఇప్పుడు అదే జాబితాలోకి చేరింది దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన అజ్మీర్ షరీఫ్ దర్గా.

రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో గల ఈ దర్గాకు వందల ఏండ్ల చరిత్ర ఉన్నది. అన్ని మత, ప్రాంతాలవారు ఇక్కడకు వచ్చి దర్గాను దర్శించుకుంటారు. భారత తొలి ప్రధాని నెహ్రూ నుంచి ప్రస్తుత పీఎం మోడీ వరకు, ఒబామా నుంచి ముషారఫ్ వరకు జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు ఈ దర్గాను దర్శించుకోవటం, చాదర్లు సమర్పించటం వంటి సందర్భాలూ ఉన్నాయి. అంతేకాదు, సినీ తారలు, క్రీడాకారులు కూడా ఇక్కడకు వచ్చి దర్శించుకుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే..మత సామరస్యానికి అజ్మీర్ షరీఫ్ దర్గా మారుపేరుగా నిలిచిందని అంటారు మేధావులు, సామాజికవేత్తలు.

ఇప్పుడు ఈ అజ్మీర్ షరీఫ్ దర్గా అంశం కోర్టుకు చేరింది. దర్గా.. దాని ఉనికి గురించి ప్రశ్నలు ఎదుర్కొంటున్నది. దానిని శివాలయంపై నిర్మించారనీ, సర్వే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ హిందూ సేన దాఖలు చేసిన పిటిషన్‌పై అజ్మీర్‌లోని స్థానిక కోర్టు విచారణ జరిపింది. దీనిపై.. కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ), అజ్మీర్ దర్గా కమిటీలకు నోటీసులు పంపింది. కోర్టు నోటీసులపై సర్వత్రా విస్మయం వ్యక్తమైంది. అయితే, దేశంలో మసీదులపై పిటిషన్లు వేసి, దాని ద్వారా రాజకీయ లబ్ధి పొందాలన్న ప్రయత్నం బీజేపీలో కనిపిస్తున్నదనీ, ఇందులో భాగంగానే హిందూత్వ సంస్థలు, నాయకులు, వ్యక్తులు, కార్యకర్తలతో పిటిషన్లు వేయిస్తూ.. దేశంలో అశాంతిని సృష్టించే ప్రయత్నం చేస్తున్నదని అజ్మీర్ దర్గా కస్టోడియన్‌తో పాటు ప్రతిపక్ష పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు అంటున్నారు.

అజ్మీర్ దర్గా భారత ఉపఖండంలో అతి ముఖ్యమైన సూఫీ ప్రదేశాల్లో ఒకటిగా నిలిచింది. సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక పరంగానూ ఎంతో ఖ్యాతిని గడించింది. దేశ, విదేశాల అధ్యక్షులు, ప్రధానులు కూడా ఇక్కడకు వచ్చి దర్శించుకోవటంతో రాజకీయంగానూ అజ్మీర్ షరఫ్ దర్గా ఒక సెంటిమెంట్‌గా మారింది కొందరికి. అంతేకాదు, ఖ్వాజా మొయినుద్దీన్ ఛిష్తీ(వీరు భారత్‌లో అత్యంత గౌరవనీయమైన సూఫీ సాధువులలో ఒకరు) వర్ధంతి సందర్భంగా జరిపే వార్షిక ఉర్సు పండుగకుగానూ వారు 'చాదర్లు' పంపుతుంటారు.

దర్గాకు మోడీ చాదర్లు

ప్రధాని మోడీ కూడా ఉర్సు ఫెస్టివల్ సందర్భంగా అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్లు రెగ్యులర్‌గా అందిస్తుంటారు. 2016లో, 20 దేశాల నుంచి హాజరైన ప్రతినిధులను ఉద్దేశిస్తూ ప్రపంచ సూఫీ ఫోరమ్‌లో సైతం ఆయన ప్రసంగించారు. మానవాళికి సేవ చేయటమంటే దేవుడికి సేవ చేయటమేనని సూఫీల భావన అని ఆయన చెప్పారు. సూఫీయిజం గురించి పొగడ్తలను కూడా ఆయన వినిపించారు. భారత సూఫీ వారసత్వం భిన్నత్వంలో ఏకత్వం అనే మన శతాబ్దాల సంప్రదాయానికి నిదర్శనమని ఈ ఏడాది ఆగస్టులో కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు అన్నారు. అజ్మీర్ దర్గా.. భారత సాంస్కృతిక దౌత్యంలోనూ భాగంగా ఉన్నది. యూఎస్ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా దర్గాకు చాదర్‌ను సమర్పించారు. ఈ జాబితాలో పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల మాజీ ప్రధానులు, అధ్యక్షులు ఉన్నారు. వారు వ్యక్తిగతంగా ఇక్కడకు వచ్చి చాదర్లు సమర్పించారు.



పలు రంగాల నుంచి ప్రముఖుల రాక

అధ్యక్షులు, వివిధ రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, ఇతర రాజకీయ అగ్రనాయకులు, బాలీవుడ్ ప్రముఖులు, ఇతర సినీతారలు.. అజ్మీర్ దర్గా పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ తరచూ సందర్శిస్తుంటారు. దేశంలోని ఎన్నికల సమయంలోనూ అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాజకీయ నాయకుల రాకపోకలు ఎక్కువగా సాగుతుంటాయి. ప్రధాని మోడీ.. బీజేపీలోని మైనారిటీ నాయకులైన ముక్తార్ అబ్బాస్ నఖ్వీ, రాజస్తాన్‌లోని పార్టీ కీలక నాయకుడు అమిన్ పఠాన్ వంటి వారితో చాదర్లు పంపుతుంటారు. ఇంతటి ప్రాశస్తిని కలిగి ఉన్న అజ్మీర్ దర్గా విషయంలో కోర్టు ఆదేశాలు దేశవ్యాప్తంగా సర్వత్రా ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు.

'అజ్మీర్ కాదు.. అజేయ్‌మేరు'

అజ్మీర్‌లోని పేరుపొందిన హోటల్ ఖాదీమ్.. రాజస్థాన్ పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ పరిధిలోకి వస్తుంది. అయితే, ఈ హోటల్ పేరును అజయ్‌మేరుగా భజన్‌లాల్ శర్మ ప్రభుత్వం మార్చింది. రాజస్థాన్‌లో 12వ శతాబ్దంలో పృథ్వీరాజ్ చౌహాన్ కాలంలో అజ్మీర్.. అజేయ్‌మేరుగా ప్రసిద్ధి అనీ, పురాతన గ్రంథాలు, చరిత్ర పుస్తకాల్లో ఇదే ఉన్నదని అజ్మీర్ నార్త్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్న వాసుదేవ్ దేవ్‌నాని చెప్పటం గమనార్హం.

ప్రార్థనా స్థలాల చట్టాన్ని ఎందుకు పాటించటం లేదు? : ఎంపీ అసదుద్దీన్

దర్గాకు శతాబ్దాలకు పైగా చరిత్ర ఉన్నది. వచ్చే ఏడాది జనవరిలో 813వ ఉర్సును నిర్వహించబోతున్నారు. మొఘల్ చక్రవర్తి అక్బర్ పాలనాకాలంతో పాటు శతాబ్దాల నుంచి దీనిని నిర్వహిస్తున్నారు. "800 ఏండ్ల నుంచి దర్గా ఉన్నది. జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మొదలుకొంటే పలువురు ప్రధానులు చాదర్లు పంపారు" అని ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ స్థానిక కోర్టు ఆదేశాలపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రార్థనా స్థలాల చట్టానికి దిగువ కోర్టులు ఎందుకు కట్టుబడి ఉండటం లేదని ఆయన ప్రశ్నించారు.

కేసులు వేసి.. గందరగోళం సృష్టిస్తున్న బీజేపీ : రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్

రాజస్థాన్ మాజీ సీఎం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశోక్ గెహ్లాట్ సైతం విస్మయాన్నివ్యక్తం చేశారు. ప్రపంచ నలుమూలల నుంచి అనేక మంది చాదర్లు సమర్పించటానికి అక్కడికి వెళ్లారనీ, ఇందులో నెహ్రూ, వాజ్‌పేయి నుంచి మోడీ వరకు పలువురు ప్రధానులు ఉన్నారని తెలిపారు. "మీరు(బీజేపీ) చాదర్లు సమర్పిస్తారు. మీ పార్టీవారే కోర్టులలో కేసులు వేసి, గందరగోళం సృష్టిస్తారా? మీరు ఏం సందేశాన్ని పంపాలనుకుంటున్నారు" అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ, ఆరెస్సెస్ చర్యలు మతాల మధ్య దూరాన్ని, ద్వేషాన్ని పెంచుతున్నాయని ఆరోపించారు.

'తెరవెనక కాషాయపార్టీ'

తెరవెనక ఉంటూ అజ్మీర్ దర్గాపై బీజేపీ రాజకీయ క్రీడ ఆడుతున్నదనీ, ఇందులో భాగంగానే హిందూత్వ శక్తులతో కోర్టులలో పిటిషన్లు వేయిస్తున్నదని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. అజ్మీర్ చరిత్రను చెరిపివేసి, తన కాషాయ సిద్ధాంతాన్ని అక్కడ ప్రయోగించాలనుకుంటున్నదని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రాజస్థాన్‌లోని బీజేపీ ప్రభుత్వ చర్యలనూ వారు ఉటంకిస్తున్నారు.

అజ్మీర్ దర్గాలో సర్వే ఒక సైద్ధాంతిక దాడి

(మొదటిపేజీ తరువాయి)

విరుద్ధమైన, హానికరమైన కార్యక్రమాలు నిలిపివేయడానికి జోక్యం చేసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మోడీకి గత నెల 29న లేఖ రాసారు. అజ్మీర్ దర్గాలో సర్వే చేయాలనే ఆదేశం భారతదేశ వారసత్వం, ఐక్యంగా ఉండాలనే దేశపు ఆలోచనను వక్రీకరిస్తుందని లేఖలో విమర్శించారు. ఇలాంటి చట్ట వ్యతిరేక, హానికరమైన కార్యక్రమాలను మోడీ మాత్రమే ఆపగలరని, ఎందుకంటే 12వ మత గురువు ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ వార్షిక ఉర్సు సందర్భంగా ఈ దర్గాకు చాదర్ పంపినట్లు మోడీ స్వయంగా ప్రకటించారని లేఖలో గుర్తు చేశారు. ఢిల్లీ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ నజీబ్ జంగ్, ఇంగ్లండ్‌లో భారత హైకమిషనర్‌గా పని చేసిన శివ్ ముఖర్జీ, మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్ వై ఖురేషి, ఆర్మీ స్టాఫ్ మాజీ ఉపాధ్యక్షులు లెఫ్టినెంట్ జనరల్ జమానుద్దీన్ షా, ఆర్‌బిఐ మాజీ డిప్యూటీ గవర్నర్ రవి వీర గుప్తా .. వంటి 12 మంది మాజీ అధికారులు, దౌత్యవేత్తలు లేఖ రాసారు. మధ్యయుగపు మసీదులు, దర్గాల్లో ఆలయాల ఉనికి గుర్తింపు కోసం హిందూ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్న అజ్ఞాన సమూహాలు డిమాండ్ చేస్తున్నాయని, 'ప్రార్థనా స్థలాల చట్టం నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ, కోర్టులు కూడా ఇటువంటి డిమాండ్లపై అనవసరమైన శ్రద్ధ, తొందరపాటుతో స్పందిస్తున్నట్లు కనిపిస్తున్నాయి' అని లేఖలో పేర్కొన్నారు. 'ఉదాహరణకు 12వ శతాబ్దపు మతగురువు యొక్క దర్గాలో సర్వేకు స్థానిక కోర్టు ఆదేశించడం ఊహించలేనిదిగా కనిపిస్తోంది. ఈ దర్గా కేవలం ముస్లింలకు మాత్రమే కాకుండా, బహుళ సంప్రదాయలను అనుసరించే భారతీయులందరికీ పవిత్రమైన సూఫీ క్షేత్రాల్లో ఒకటి' అని లేఖలో పేర్కొన్నారు. 'భారత ఉపఖండంలో ప్రత్యేకమైన సూఫీ లేదా భక్తి ఉద్యమం, కరుణ, సహనం, సామరస్యం అంతర్భాగంగా సాగే ఉద్యమంలో ఆదర్శంగా ఉన్న ఒక సాధువు తన అధికారం కోసం ఆలయాన్ని ధ్వంసం చేసాడనే ఆలోచననే హాస్యాస్పదంగా ఉంది' అని లేఖలో పేర్కొన్నారు.

'ఈ ప్రత్యేకమైన క్షేత్రంపై సైద్ధాంతిక దాడి అనేది మన నాగరికత వారసత్వంపై దాడిగా భావించాలి. మీరు కోరుకుంటున్న సమ్మిశ్రిత భారత దేశ పునర్జీవం యొక్క ఆలోచనను వక్రీకరిస్తుంది' అని మోడికి రాసిన లేఖలో తెలిపారు. ఇలాంటి అవరోధాలతో సమాజం పురోగమించదు లేదా అభివృద్ధి చెందిన భారత్ గురించి మీ కల ఫలించదని మోడీకి స్పష్టం చేశారు. గత 10 ఏళ్ల నుంచి దేశంలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, మైనార్టీలు 'తీవ్రమైన ఆందోళన, అభద్రతాభావం'లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత 10 ఏళ్లలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, వాటి అధికార యంత్రాంగం పక్షపాత పాత్రను పోషిస్తున్నాయని స్పష్టంగా కనిపిస్తోందని, గతంలో ఇల జరగలేదని లేఖలో పేర్కొన్నారు. గోమాసం తీసుకెళ్తున్నారనే ఆరోపణలతో ముస్లింలను బెదిరించిన ఘటనలు ఏకంగా వారి ఇళ్లలోనే దాడి చేసి చంపడం వరకూ పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ముస్లింల వ్యాపార సంస్థలను, తినుబండాలను బహిష్కరించాలని, ముస్లింలకు ఇళ్లను, స్థలాలను అద్దెకు ఇవ్వకూడదని పిలుపులు ఎక్కువయ్యాయని, ముస్లింల ఇళ్లపై బుల్డోజింగ్‌కు ముఖ్యమంత్రులే నేతృత్వం వహిస్తున్నారని లేఖలో విమర్శించారు. సమారు 1.54 లక్షల ఉపాధులు ధ్వంసమయ్యాయని, లక్షలాది మంది నిరాశ్రయులయ్యారని, లేదా వారి వ్యాపార స్థలాలను కోల్పోయారని, బాధితుల్లో ఎక్కువ మంది ముస్లింలే అని లేఖలో గుర్తు చేశారు. 'ఇలాంటి ఘటనలు గతంలో జరగలేదు. ఇలాంటి ఘటనలు ఇక్కడి మైనార్టీలనే కాకుండా విదేశాల్లో ఉంటున్న లౌకిక భారతీయుల విశ్వాసాన్ని కదలించింది' అని తెలిపారు.

ఇలాంటి ఘటనలకు తోడు మధ్యయుగపు మసీదులు, దర్గాల్లో హిందూ ఆలయాల ఉనికిని గుర్తించడం కోసం సర్వేలను డిమాండ్ చేయడం మైనార్టీలను మరింతగా రెచ్చగొట్టడమేనని అన్నారు. ముఖ్యమంత్రులు, వారి అధికారులు చట్టానికి, రాజ్యాంగానికి కట్టుబడి ఉండేలా చూడాలని ప్రధానమంత్రిని వారు కోరారు. 'ప్రధానమంత్రిగా మీ సమగ్ర భారత్ అందరికి చెందినదిగా ఉండాలని, ఇలాంటి సందేశం ఇవ్వడానికి మీ అధ్యక్షతన తక్షణమే సర్వమత సమావేశం నిర్వహించాలి' అని లేఖలో డిమాండ్ చేశారు. 'సమయం చాలా విలువైనది. మత సామరస్యం కొనసాగించాలనే సంకల్పం మీ ప్రభుత్వంలో బలంగా ఉందని భారతీయులందరికీ, ముఖ్యంగా మైనార్టీలకు భరోసా ఇవ్వాలని మేం మిమల్ని కోరుకుంటున్నాం' అని లేఖలో పేర్కొన్నారు.

ప్రజావ్యతిరేక శక్తులపై పోరాటమే

- ప్రజాహక్కులను కేంద్రం కాలరాస్తోంది
- స్నేహితుల కోసమే మోడీ తాపత్రాయం :

వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ



వాయనాడ్: కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వాయనాడ్‌లోని మనంతవాడిలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని, ప్రసంగించారు. ప్రజలకు ఉన్న హక్కులను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్న శక్తులపై తాము ఎంతో కాలంగా పోరాటం చేస్తుంటే..ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ప్రజల గురించి కాకుండా తమ స్నేహితుల అభివృద్ధికి మాత్రమే కృషి చేస్తున్నారని ఆరోపించారు.

వాయనాడ్‌లో వరదలు సృష్టించిన విలయంలో ప్రజలు తీవ్రంగా నష్టపోయినా కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సహాయాన్ని అందించట్లేదని మండిపడ్డారు. వాయనాడ్ ఎంపీగా అక్కడి ప్రజల అవసరాలు, హక్కుల కోసం పార్లమెంట్‌లో తన గొంతుకను వినిపిస్తానని..వారి కోసం శక్తివంచన లేకుండా పని చేస్తానని అన్నారు. మన దేశంలో ఉన్న వ్యవస్థలను బలహీనం చేయడానికి ప్రయత్నిస్తున్న వారికి వ్యతిరేకంగా ప్రజలు కలిసికట్టుగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ఏజెన్సీలను ఎన్డీఏ ప్రభుత్వం పావులుగా వాడుకుంటూ.. ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. రెండు రోజుల కేరళ పర్యటనలో లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని తిరువంబాడిలోని ముక్కం, నికంబూర్‌లోని కొలై, వండూరు, కొయ్‌కోడ్, మలప్పురం జిల్లాల్లో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఆదివారం మనంతవాడి ప్రాంత ప్రజలను కలిసి, వారి బాగోగులు తెలుసుకున్నారు.

నవతెలంగాణ
దర్వాజ 4
సోమవారం 2-12-2024 || హైదరాబాద్

గుండె కొట్టుకుంటుంటే ప్రశ్నలు బతికున్నట్టే

గుండె కొట్టు కుంటుందంటే
ప్రశ్నలు బతికున్నట్టే !
ఎటువంటి స్వప్నాల్లో కూడా,
ఎవడో సంకెళ్ళు పట్టుకొని వెనక వస్తుంటాడు
నేను ఎవరి ఆస్తులు అడగలేదు
నవ్వ డానికి స్వేచ్ఛ అడిగాను
దానికి ఎన్ని నేరాలు మోపుతున్నారు
కరువులో కడుపు నిండదు కానీ,
ఆయుష్షు పెరిగినట్టు ఆశ్చర్య మేస్తుంది
ఆశయాలు సతాయిస్తుంటాయి
నమ్మకాలు హింసిస్తుంటాయి
నిప్పంటించి కాల్చేయక పోతే
ఈ దారిలో చెత్త పెరిగి, కుప్పలవుతుంది
కోపమంటే అరవడం కాదు
కళ్ళు పెద్దగ జేసి పళ్ళు కొరకడం కాదు
నీడ నివ్వని గోడలను ధ్వంసం చేయడం
సాగనివ్వని మెట్లను సమూలంగా కూల్చడం
ఆగమైన మనిషిని ప్రేమించడం
మీరు నిరాయుధులనుకుంటున్నారు
భ్రమలు, భయాలు, బలహీనతలు
మనిషిని అద్దంలో కళ్ళను చూసుకో నివ్వవు
ఒకసారి లేచి నిల బడండి
ఆకాశం మీ తలకు తగులుతుంది

- ఆశారాజు, 9392302245

చేతులు

చేతులు ముడుచుకొని
కూర్చుంటే ఏమొస్తుంది
రెండు చేతులెత్తి గాలిలో ఊపండి
నీ అస్తిత్వపు జేండాయై
రెపరెపలాడుతుంది
బియ్యంలోని రాళ్ళను తీసివేయి
పొలంలోని కలుపు మొక్కల్ని
పీకి పారవేయి
ఎదుటి దిక్కైనా నీ దిక్కైనా వేలెత్తి చూపుకోవాలి
లేదా బాణం గుర్తును చేసి
పచ్చని అడవికి దారిచూపాలి
చేతులతో గతాన్ని తవ్వి
అస్థిపంజరాల లేత బుగ్గలను నిమరండి
వర్తమానం మీద నిలబడి
దూసుకు వచ్చే క్షిపణులకు
అరచేతులను అడ్డంపెట్టండి
లేదా అరచేతులను బోర్లించి
శాంతి కపోతాలను చేసి
భవిష్యత్తులోకి ఎగురవేయండి
చేతులు అచేతనంగా ఉంటే
మృతకళేబరం అనుకొని
రాబందులు వాలిపోతాయి

- పర్కపెల్లి యాదగిరి, 9299909516

కళల కాణాచి మన తెలంగాణ

తెలంగాణ సంస్కృతికి సుమారు 5,000 సంవత్సరాల సాంస్కృతిక చరిత్ర ఉంది. కాకతీయులు, కుతుబ్ షాహీలు, అసఫ్ జాహీ రాజవంశాల పాలనలో ఈ ప్రాంతం భారత ఉపఖండంలో అగ్రశ్రేణి సంస్కృతికి కేంద్రంగా ఉద్భవించింది. పాక, కళలు మరియు సంస్కృతి పట్ల పాలకుల ప్రోత్సాహం, ఆసక్తి తెలంగాణను బహుళ-సాంస్కృతిక ప్రాంతంగా మార్చింది. ఇక్కడ రెండు విభిన్న సంస్కృతులు కలిసి ఉన్నాయి. తద్వారా తెలంగాణను దక్కన్ పీఠభూమికి ప్రతినిధిగా, వరంగల్, హైదరాబాద్ కేంద్రంగా దాని వారసత్వాన్ని తయారు చేసింది. తెలంగాణకు చెందిన హైదరాబాదీ వంటకాలు, కాకతీయ ఆర్కిటెక్చర్ రెండూ యునెస్కో క్రియేటివ్ సిటీ ఆఫ్ గ్యాస్ట్రో నమీ, యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ జాబితాలో ఉన్నాయి. బోనాలు, బతుకమ్మ, దసరా, ఉగాది, సంక్రాంతి, మిలాద్ ఉన్ నబీ రంజాన్ వంటి మతపరమైన పండుగలతో పాటుగా 'కాకతీయ ఫెస్టివల్', దక్కన్ ఫెస్టివల్ జరుపుకునే ప్రధాన సాంస్కృతిక కార్యక్రమాలు.



తెలంగాణ రాష్ట్రం చాలాకాలంగా విభిన్న భాషలు, సంస్కృతుల కలయిక ప్రదేశం. దీనిని 'సౌత్ ఆఫ్ నార్త్, నార్త్ ఆఫ్ సౌత్" అని పిలుస్తారు. ఇది గంగా-జమున తెహజీబ్‌కు కూడా ప్రసిద్ధి చెందింది. రాజధాని హైదరాబాద్ ఓరియంటల్ సంస్కృతికి కేంద్రంగా ఉంది. ఇది భారతదేశంలో మొదటి వారసత్వ నగరంగా మారింది. దక్షిణ భారత రాష్ట్రమైన తెలంగాణ చరిత్ర, సంప్రదాయాలు లోతుగా పాతుకుపోయిన కళ, సంస్కృతి, వారసత్వ సంపద యొక్క నిధి. దాని శక్తివంతమైన సాంస్కృతిక ప్రకృతి దృశ్యం శతాబ్దాల రాజవంశ పాలన, పర్యావరణ కారకాలు, దాని ప్రజల స్థితిస్థాపక స్ఫూర్తితో రూపొందించబడింది. సున్నితమైన హస్తకళల నుంచి శాశ్వతమైన సంప్రదాయాల వరకు, తెలంగాణ సాంస్కృతిక వారసత్వం ప్రాచీన, సమకాలీన చైతన్యవంతమైన సమ్మేళనం. చెరియాల్ స్క్రోల్ పెయింటింగ్‌లు మహాభారతం, రామాయణం వంటి ఇతిహాసాల నుండి కథలను స్పష్టంగా వర్ణించే ఒక ప్రత్యేకమైన కథన కళారూపం. సహజ రంగులు, సాంప్రదాయ మూలాంశాలతో రూపొందించబడిన ఈ స్క్రోల్‌లు గ్రామీణ తెలంగాణలోని కథా సంప్రదాయాలలో అంతర్భాగంగా పనిచేస్తాయి. డోక్రా కళ సాంప్రదాయ మెటల్-కాస్టింగ్ క్రాఫ్ట్ పురాతన లాస్ట్-మైనపు సాంకేతికతను ఉపయోగిస్తుంది. క్లిష్టమైన బొమ్మలు, నగలు, అలంకరణ వస్తువులను ఉత్పత్తి చేస్తుంది. గిరిజన కళాకారులచే రూపొందించబడిన డోక్రా కళ ఈ ప్రాంతపు గొప్ప గిరిజన వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. బిద్రివేర్ బీదర్‌లో పుట్టినప్పటికీ, తెలంగాణ సమీపంలో అభివృద్ధి చెందింది. బిద్రివేర్‌లో కుండీలు ఆభరణాలు వంటి బ్లాక్ మెటల్ వస్తువులపై వెండి డిజైన్‌లను పొదిగించడం, ఈ ప్రాంతపు అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. తెలంగాణ సాంస్కృతిక పరిణామం వివిధ రాజవంశాల పాలనతో ముడిపడి ఉంది:

కాకతీయులు 11-14 వ శతాబ్దంలో వరంగల్‌ను రాజధానిగా చేసుకుని తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును సుసంపన్నం చేశారు. వారు ఆలయ కళను పెంపొందించారు. శివునికి అంకితమైన 'యోధుల నృత్యం' అయిన పేరిణి శివతాండవం వంటి నృత్య రూపాల సృష్టికి దారితీసింది. సామాన్యులు ఒగ్గు కథలు, గోత్రాలు వంటి సంప్రదాయాలను అభివృద్ధి చేశారు. సమస్య పరిష్కార చర్చలతో కథలను కలపడం, అలాగే కుతుబ్ షాహీలు, నిజాం పాలకులు పర్షియన్ ప్రభావాలను ఈ ప్రాంతానికి తీసుకువచ్చారు. హైదరాబాద్‌ను సాంస్కృతిక కార్యక్రమాల కేంద్రంగా మార్చారు.

కవ్వాలీలు, గజల్‌లు, ముషాయిరాలు వంటి కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక సారాంశానికి కేంద్రంగా మారాయి. కల్చరల్ రెసిస్టెన్స్, స్టోరీస్ ఆఫ్ స్ట్రగుల్ అండ్ రెసిలెన్స్ తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో ప్రతిఘటన స్ఫూర్తి చిరస్థాయిగా నిలిచిపోయింది. మేడారం జాతర గిరిజన పండుగ 13వ శతాబ్దపు కరువు సమయంలో కాకతీయ పాలకులను ఎదిరించిన తల్లీ కూతుళ్లైన సమ్మక్క, సారక్కల ధైర్యసాహసాలకు ప్రతిరూపం. ఆదివాసీల పురాణాలలో లోతుగా పాతుకుపోయిన ఈ పండుగ ఆసియాలోనే అతి పెద్దది. జానపద గాన శైలులు, ముఖ్యంగా భూస్వాములు, అణచివేత పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల సమయంలో, అణచివేతకు గురైన వారి మనోభావాలను ఉద్ధరించే మార్గంగా త్వరితగతిన జానపద పాటలు ఉద్భవించాయి. పేరిణి శివతాండవం యోధులు యుద్ధానికి వెళ్లే ముందు ప్రదర్శించారు. ఈ పురాతన నృత్య రూపం శివుని భక్తికి శక్తివంతమైన వ్యక్తీకరణ. అలాగే ఒగ్గు కథ సంప్రదాయ కథా కళ, బల్లడీర్లు ప్రదర్శించారు. శివుడు వంటి దేవతల కథలు, కొమురం భీం వంటి జానపద నాయకుల కథలను వివరిస్తుంది. సంచార బంజారా తెగ వారు ప్రదర్శించే లంబాడీ నృత్యం రంగురంగుల వేషధారణలు, లయబద్ధమైన కదలికల సజీవ ప్రదర్శన.

బతుకమ్మ పాటలు, జానపద గీతాలతో సహా తెలంగాణ జానపద సంగీతం, జీవితం, సమాజ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. శారద వీణ వంటి వాయిద్యాలు విలక్షణమైన స్థానిక రుచిని అందిస్తాయి. భద్రాచల రామదాసు వంటి ప్రముఖుల భక్తిరస స్వరకల్పనలతో రాష్ట్రం కర్ణాటక సంగీతానికి గణనీయంగా తోడ్పడింది.

బొమ్మెర పోతన, కాళోజీ నారాయణరావు, దాశరథి కృష్ణమాచార్యులు, సి. నారాయణ రెడ్డి, గద్దర్ వంటి సాహిత్య దిగ్గజాలను తెలంగాణ సృష్టించింది. పద్యం, రాగం వంటి మౌఖిక సంప్రదాయాల ద్వారా వర్గీకరించబడిన జానపద సాహిత్యం అభివృద్ధి చెందుతూనే ఉంది. ఈ ప్రాంతం గొప్ప సాంస్కృతిక నైతికతను కాపాడుతుంది. రామప్ప దేవాలయం, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం. కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి ఉదాహరణ. గోల్కొండ కోట, చార్మినార్ వంటి నిర్మాణాలు భారతీయ, పర్షియన్ శైలిని మిళితం చేస్తాయి. తెలంగాణ విభిన్న ప్రభావాలను ప్రదర్శిస్తాయి.

భూధాన్ పోచంపల్లి మెట్ల బావి వంటి పురాతన మెట్ల బావులు తెలివిగల నీటి నిర్వహణ పద్ధతులు, నిర్మాణ సొబగులను హైలైట్ చేస్తాయి.

సంక్లిష్టమైన రేఖాగణిత నమూనాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పోచంపల్లి ఇకత్ సంప్రదాయాన్ని చక్కదనంతో మిళితం చేసే ఒక నేత పద్ధతి.

గద్వాల్ చీరలు చేతితో నేసిన చీరలు రిచ్ సిల్క్ బార్డర్‌లతో తేలికపాటి కాటన్ బాడీలను కలిగి ఉంటాయి. అందం, సౌకర్యాన్ని సజావుగా మిళితం చేస్తాయి.

తెలంగాణ కళ, సంస్కృతి చరిత్ర, సంప్రదాయం, ఆధునిక ప్రభావాల యొక్క శక్తివంతమైన సమ్మేళనం. దాని కథా గ్రంథపు చుట్టల నుండి గంభీరమైన దేవాలయాల వరకు, మనోహరమైన సంగీతం నుంచి రంగురంగుల పండుగల వరకు, తెలంగాణ ఒక డైనమిక్ సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చెందుతూనే ఉంది. భవిష్యత్తును ఆలింగనం చేసుకుని దాని గతాన్ని జరుపుకుంటుంది.

బొమ్మెర పోతన, కాళోజీ నారాయణరావు, దాశరథి కృష్ణమాచార్యులు, సి. నారాయణ రెడ్డి, గద్దర్ వంటి సాహిత్య దిగ్గజాలను తెలంగాణ సృష్టించింది. పద్యం, రాగం వంటి మౌఖిక సంప్రదాయాల ద్వారా వర్గీకరించబడిన జానపద సాహిత్యం అభివృద్ధి చెందుతూనే ఉంది. ఈ ప్రాంతం గొప్ప సాంస్కృతిక నైతికతను కాపాడుతుంది. రామప్ప దేవాలయం, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం. కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి ఉదాహరణ. గోల్కొండ కోట, చార్మినార్ వంటి నిర్మాణాలు భారతీయ, పర్షియన్ శైలిని మిళితం చేస్తాయి. తెలంగాణ విభిన్న ప్రభావాలను ప్రదర్శిస్తాయి.



- డా॥జి. వెన్నెల గద్దర్,
చైర్మన్ -
తెలంగాణ సాంస్కృతిక సారధి

సాహితీ వార్తలు

'అసిపె' పరిచయ సభ

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో వనపట్ల సుబ్బయ్య 'అసిపె' దీర్ఘకావ్యం పరిచయ సభ డిసెంబర్ 3వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో జరుగుతుంది. ఈ సభలో పి.వహీద్ ఖాన్, గోరటి వెంకన్న, జూలూరు గౌరిశంకర్, గుంటూరు లక్ష్మీ నరసయ్య, ఎస్. రఘు, యాకూబ్, సంగిశెట్టి శ్రీనివాస్, సీతారాం, కోట్ల వెంకటేశ్వర రెడ్డి, ఉప్పల బాలరాజు, నాగవరం బాల్ రాం, కోడెపాక కుమారస్వామి, సూర్యపల్లి శ్రీనివాస్, నారు, కందికొండ మోహన్ తదితరులు పాల్గొంటారు.

-వనపట్ల సుబ్బయ్య, 9492765358

తెలంగాణ రచయితల సంఘం ఆహ్వానం

తెలంగాణ అస్తిత్వ సాహిత్యం - వర్తమాన సందర్భం, తెలంగాణ రచయితల సంఘం పదేండ్ల సాహిత్య సభలు ఈ నెల 8వ తేదీ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 7.30 వరకు రవీంద్రభారతి సమావేశ మందిరంలో జరుగుతుంది. ఈ సభకు డా. నాళేశ్వరం శంకరం, పరాంకుశం వేణుగోపాల స్వామి, డా.నందిని సిధారెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఆచార్య సూర్యా ధనుంజయ్, డా.ఏనుగు నరసింహారెడ్డి, డా.మామిడి హరికృష్ణ, కందుకూరి శ్రీరాములు, డా.వి. శంకర్, ఘనపురం దేవేందర్, కొత్త అనిల్ కుమార్, పొట్లపల్లి శ్రీనివాస రావు, ఆచార్య సి. కాశీం, కొల్లాపురం విమల, ఆచార్యబాణాల భుజంగరెడ్డి, బెల్లంకొండ సంపత్ కుమార్, డా.పొన్నాల బాలయ్య, తదితరులు హాజరవుతారు. ఇదే సభలో ఇల్లు (కవితా సంకలనం- సంపాదకత్వం: కీ. శే.జంగ వీరయ్య - వీర్రీజ), నిశిత (డా.వి.శంకర్ సాహిత్య వ్యాసాలు), పచ్చబొట్టు (కవితా సంపుటి) పుస్తకావిష్కరణలు వుంటాయి.

'పునాస' కు రచనలు ఆహ్వానం

తెలంగాణ సాహిత్య అకాడమి వెలువరించే 'పునాస' సాహిత్య త్రైమాసిక పత్రికకు యువ కళాకారుల నుండి సాహితీ వ్యాసాలు, కథలు (అనువాదాలు కూడా), కవితలు (అనువాదాలు కూడా) ఆహ్వానిస్తున్నది. చివరితేదీ 15. చిరునామా:ఎడిటర్, పునాస, సాహిత్య త్రైమాసిక పత్రిక, తెలంగాణ సాహిత్య అకాడమి, కళాభవన్, రవీంద్రభారతి, హైదరాబాద్. email: editor.punasa@gmail.com. 9989260336.

- డా.ఎన్.బాలాచారి,
కార్యదర్శి, తెలంగాణ సాహిత్య అకాడమి

బతుకుల్ని కాగడ చేసిన 'కొమ్ము' కథలు

చూపులకు అందని కడగండ్ల బతుకుల్ని కండ్లను కాగడా చేసి మనసుకు చూపిస్తూ, మానవీయ పరిమళాలు వెదజల్లుతూ మహోన్నతంగా ఆవిష్కరించేది దళిత కథ. అక్కడక్కడ ప్రచురించబడిన కథల్ని సాహిత్య నుదుటిపై భాసికముగా అలంకరించి భవిష్యత్తుకి అందించాలనీ జంబూ సాహితీచే దళిత కథావార్షిక 2020లో ప్రారంభించబడింది. ఆ పరంపరలో ఈ సంకలనం 'కొమ్ము' నాలుగవది.

కొమ్ము శబ్దం ద్వారా వేడుక (పెళ్లి, పండుగ) ప్రారంభం అయ్యిందనీ తెలిపే ఒక వాయిద్యం. ఇది డప్పు చప్పుల్ల మధ్య అనివార్యంగా ఉంటుంది. యుద్ధ సన్నద్ధతను తెలిపే బూర ధ్వని కొమ్ము ద్వారానే హెచ్చరిస్తారు.

ఊపిరితిత్తులు కొలిమి తిత్తులుగా మారితేనే కొమ్ము బలంగా పలుకుతుంది. కొమ్ము సామూహిక జీవనంలో భాగమైంది. 'సింగినాదం జీలకర్ర' అనే జాతీయం దీనివలన్నే పుట్టింది. సింగినాదమంటే శృంగనాదం. శృంగం అంటే కొమ్ము. కొమ్ము నాదం వినపడగానే జీలకర్ర ఓడరేవుకు వచ్చిందనీ ఆనాటి ప్రజలకు తెలిసేదన్నమాట. మిగ్గు కొమ్ము వృత్తి సంబంధమైంది.

ఈ సంకలనంలో కాలం వడపోసిన కన్నీళ్ల బతుకులు, విధ్వంసాలు, ఆత్మగౌరవమూ, ఆత్మ విమర్శ, ఆధునిక కుల వివక్ష పార్శ్వాలు, ముసుగులు చించేయడమూ, దళితేతరులకు మద్దతుగా నిలవడం వల్ల ఇవి దళిత కథా విస్తృతిని చూపుతున్నాయి.

ఇందులో లబ్ధప్రతిష్టులైన సతీష్ చందర్, జూపాక సుభద్ర మొదలగు కథకుల నుంచి ఇప్పుడిప్పుడే రాస్తున్న కథకుల కథలున్నాయి. పుట్ట పెంచల్దాస్, దుర్గాని రాజు కథలు ఆశావాదాన్ని కలుగజేస్తున్నాయి.

అందమైన రోజిలిన్‌లు నిత్యజీవితంలో జీవితాన్ని కోల్పోయి తారసపడి మా ఈ దుస్థితికి మీరు కారణం కాదా అని ప్రశ్నిస్తున్నపుడు మనలోనే మనం మదన పడుతుంటాం. తల్లి మనసెరిగిన డెలీలా ఆమె ఆకాంక్షను నెరవేర్చినందుకు పూల తీగలా ఉంటే ఎవరైనా నలిపేస్తారు ముళ్లులా ఎలా జీవించాలో బోధించే సతీష్ చందర్ కథ 'ముల్లు' ప్రతి ఒక్కరికీ నిజంగా ప్రబోధమే...

వద్దని వారించిన వచ్చే చుట్టంలాంటి నెల స్త్రీలను ఆచారాలు వ్యవహారాల మాటున కట్టుబాట్లు ఎలా హింసిస్తాయో తెలుపుతూ ప్రత్యామ్నాయ పరిష్కారం దిశగా ఆలోచింపజేసే జూపాక సుభద్ర కథ 'అంటు- ముట్టు' మహిళాలోకానికి ప్రత్యామ్నాయ దిశా నిర్దేశనమే!

మహా పిసినారిగా ముద్రపడ్డ బుచ్చయ్యలు మనకు చాలామంది కనిపించవచ్చు. అయినవాళ్ల శవాల మీదపడి నగలు దోచుకునే వాళ్ళ వ్యక్తిత్వం బట్టబయలు, మరోవైపు తన భార్యమీదున్న నగలు తీయొద్దని చెప్పడం అత్యుత్తమ వ్యక్తిత్వానికి మహోన్నత రూపుకట్టిన డా. పసునూరి రవీందర్ కథ 'బుచ్చయ్య బతుకు మర్మం' మనుషుల డొల్లతనాన్ని ఎండగడుతుంది.

వలస కార్మికుల చావులు కుక్కల కంటే హీనం. ఎంత వద్దనుకున్నా వలస పోతున్న కొడుకును చూసిన తండ్రి కలిగిన అనుభూతినీ ఆర్ద్రంగా చిత్రించిన ఇండ్ల చంద్రశేఖర్ కథ 'బేల్దారి'

బలహీనులపై బలవంతుల ఆరాచాకలు, దౌర్జన్యాలు, బాధితుల కన్నీళ్ళు చూడలేక ఆక్రందనలు వినలేక మౌనంగా ఉన్న చెట్టు కాలంబు రాగానే కాటేసి తీరాలన్న ఉపదేశమిస్తూ బలహీనుల బలమై నిలిచిన చెట్టు ప్రతీకారం ఎలా తీర్చుకుందో తెలిపే మన్నె ఏలియా కథ 'సాక్షి' ధిక్కార తత్వాన్ని నేర్పుతుంటది

కొన్ని అలవాట్లు మనసు మీద ఎంతటి తీవ్రతరం చూపుతాయో అవే ప్రాణానికి ఆధార భూతమై ఉంటాయో, సలహాల మీద బోధించే సైన్ బోర్డుల మీద తిరుగుబాటు ప్రకటించిన ఎండపల్లి భారతి కథ 'పానాదరువు'.

కథ చదివాక వాక్యం వెంటాడకపోతే అడగండి. హిజ్రాలు అనగానే ఒక రకమైన అసహ్యం, జుగుప్సాకరమైన అవహేళన కలిగి, పైకి పరిమళంగా కనిపించే దుర్గంధ సమాజంలో మనం ఉన్నామా అని మనల్ని ప్రశ్నిస్తూ బుద్ధి చెప్పి, గుణానికి తెచ్చే మానవత్వాన్ని మహోన్నత పతాకగా నిలిపిన సోలోమోన్ విజయ్ కుమార్ కథ 'సిలుమంతూరి గేటు దగ్గర కొజ్జా' హ్యూమనిజానికి ఒక నమ్మకమైన చిరునామాగా ఎలా మారిందో చదవాల్సిందే.



నిస్వార్థంగా జీవితాలను అర్పించిన తల్లిదండ్రులని పట్టించుకోలేని పిల్లల్ని మనం చూస్తూనే ఉన్నాం. ఒంటరిగా వదిలిపెట్టడం సర్వసాధారణమైన ఈ రోజుల్లో జీవితమంతా ఒంటరిగా జీవించిన రామలచ్చుం పై విశ్వాసం గల బ్రౌని కుక్క మరణంలోనూ ఒంటరిగా విడిచిపెట్టలేదనీ, చదువుతుంటే ఎద బరువెక్కించే రత్నాకర్ పెనుమాక కథ 'కాంగ్రేగుల రావలచ్చుం కొట్టు'.

కుట్రలు పసిగడితే కదా ప్రమాదం తప్పి ప్రమోదం మిగిలేది. కాలాలు మారినా మనుషులు మారకపోవడమే పెను ప్రమాదమని వివక్ష విపరీతమై విజృంభిస్తుంది. ఎన్నికల్లో ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి కోల్పోయిన జీవితాలను చక్కదిద్దిన సవాలే కె.పి లక్ష్మీనరసింహ కథ 'యువనాయకత్వం' నేటి తరానికి కర్తవ్య దీక్ష.

జీవితాలు అంకితం చేసిన ఉపాధ్యాయులు అనేక జీవితాలను నిలబెట్టారు. సరిగ్గా అలాంటి కథ కల్లోలమైన పాఠశాలలోనూ జీవితంలోనూ డ్రాప్ అవుట్ అయిన విద్యార్థిని లలిత గురించి తెలుసుకున్న సీత టీచర్ నిండు గర్భిణీగా నిర్గాంత పోయినా జీవితాన్ని నిలుపాలనీ దీక్షబూనుతది. తన బిడ్డకు జన్మనివ్వాలనే సమయం మరోవైపు కనబడని బిడ్డలాంటి లలిత కోసం లేబర్ రూములో ఆయాసపడుతున్న వేదనే డిజి హైమావతి రాసిన కథ 'మూసిన తలుపులు'.

తనవాళ్ల కోసం జీవితం ధారపోసింది గీత. చెల్లెలు పిల్లల్ని అనాధలు చేసి వెళ్లిపోయినప్పుడు ముప్పైఐదేళ్లు నిండిన గీత తన తల్లి మాట విని, తాను పెళ్లి చేసుకోవద్దని గీసుకున్న గీతదాటి ఆలోచిస్తూ, వాసుతో పిల్లల కోసం కొత్త జీవితాన్ని ప్రారంభించాలనుకోవడమే డా. మండల స్వామి కథ 'బతుకు గీత' భవిష్యత్తుకు పునాది.

వేద కాలం నుంచి నేటి వరకు కులం మారితే శిక్ష మారుతుంది. అగ్రవర్ణాలకు అన్నిచోట్ల మినహాయింపులు. చేయని తప్పులకు శిక్షలు, నిమ్న వర్గాలకు జరుగాల్సిన న్యాయంలో కూడా అన్యాయమే అని సరిగ్గా నిరూపణ చేసిన కెంగార మోహన్ కథ 'నీ కృప నాకు చాలు' కుల వివక్షల తారతమ్యాలను ప్రతిబింబించింది.

ఆత్మవిశ్వాసం నింపితే ఏదైనా సాధించగలరనీ, కష్టాన్ని నమ్ముకుని కాలంతో కనబడితే జీవితం మెరుగు అవుతుంది అని తెలియజేసే సమ్మోహిత నినాదం సిస్టర్ అనసూయ కథ 'విక్టరీ ఇస్ యువర్స్.' గెలుపు సత్తా నీవనీ తెలుపుతుంది.

ఆత్మవిశ్వాసం నింపాలి కానీ ఎవరైనా ఏద్కెనా అసాధ్యమైన దానిని కూడా సుసాధ్యం చేయగలరనీ దేశ గురువు చెప్పిన బోధను ఆచరించి అనేక అసాధ్యాలను సుసాధ్యం చేసిన సామాన్యుడే అసమాన్యుడై గీసిన జీవితాన్ని డా. గాదె వెంకటేష్ కథ 'దేశ గురువు' బోధించిన తీరు సమయోచితంగా ఉంది.

కుల పంకిలము ఎక్కడికెళ్లినా వెంటాడుతది. వేటాడుతది. ఆ పంకిలము ఇతర మతాల మధ్య దూరి స్వచ్ఛమైన ప్రేమను కాలరాస్తది. మాదిగ రాజయ్యను పెళ్లి చేసుకుంటా అన్నందుకు పరువు హత్యగావింపబడిన జరీనా లాంటి బలహీనులను సజీవంగా కాల్చివేస్తదని మన కళ్ళకు చితిమంటను, ముక్కుపుటాలకు కమురువాసనను చూపే రాజు దుర్గాని కథ 'మాదిగ రాజయ్య' మనుషుల మధ్య స్వచ్ఛమైన ప్రేమభావుటా రెపరెపలాడాలనీ కోరుకుంటదో కథ వివరిస్తది.

ఒక ప్రత్యేకమైన జీవితం ఉపకులాలది. చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని వివిధ రూపాల్లో వివరిస్తారు. అలాంటి జీవితాన్ని ఈ మధ్య కాలంలో గంధం విజయలక్ష్మి, గడ్డం మోహన్ రావు లాంటి వారు రాసింది అతికొంచెమే. ఇంకా రాయల్సిన కలలు, జీవితమూ మిగిలే ఉంది. ఆ లోటును పూడ్చుతూ సినీగేయ రచయిత పుట్ట పెంచల్దాస్ రాసిన 'యేటంబిడా ఎర్రబిల్ల ఏడుచ్చా పోయా' కథ మాలదాసరి జీవితాన్ని ఆవిష్కరించింది.

విద్యార్థులకు ఏదైనా అపాయం జరిగితే ఓర్చుకోలేని సామాజిక బాధ్యత కలిగిన ఉపాధ్యాయ లోకం ఉన్న ఈ సమాజంలో అనుకోకుండా చనిపోయిన విద్యార్థి గురించి విలపిస్తున్న ఉపాధ్యాయుడి అంతరంగ ఆవిష్కరణ తప్పెట ఓదయ్య కథ 'పుట్టెడు ఎత'.

ఎగువ గేరి ఆడ కుక్క దిగువ గేరి మగ కుక్కతో సాంగత్యం అత్యంత సహజమైంది. జంతువులలో ఆమోదయోగ్యమైనది కూడా. ఆ రెండు కుక్కలు మాట్లాడుకుంటూ ఛి.. ఛి.... వాళ్లు మనుషులు. వాళ్లకంటే హీనులు మరొకరు లేరని మాట్లాడుకుంటున్న తీరు మానవులకి బుద్ధి చెబుతున్నట్లుంది. కుక్కల జీవన విధానానికి పరాకాష్టగా చిత్రించిన వైనం, గేరిలో చారిత్రక రాజకీయ పరిణామ క్రమాలను కుక్కలు చర్చించడం నేటి సమాజాన్ని ప్రతిబింబిస్తున్న విధంగా అక్షరీకరించిన గుడిపల్లి నిరంజన్ 'రచ్చకట్ట' అంబేద్కర్ కలలు కన్న రేపటి రాజ్యాధికారానికి ఆలంబన నిలిచింది.

అనుబంధాలు అల్లుకున్న ఊరు ముంపు గ్రామమై మునిగిపోతున్నందుకు, ప్యాకేజీలు రాకపోవడం వల్ల చితి పేర్చుకొని చనిపోయిన స్థలాన్ని దర్శించి, అక్కడి ప్రజల దు:ఖంతో మమేకమవ్వడం మానవత్వం కలిగిన ఉపాధ్యాయ బృందం అక్కడి మట్టితో విలపించిన విషాదగీతం డా. సిద్దెంకి యాదగిరి కథ 'నిలువెత్తు దుఃఖం'.

ప్రతీకలు, ఉపమానాలు, సౌందర్యాత్మక వాక్యాలు మచ్చుకు కొన్ని.

'తెగులొచ్చిన చేలో మొలకల్లా వున్నాయి మూతి మీద వెంట్రుకలు! ఇలాగే ముల్లులా బతకవే.. నా బంగారమా?', 'అంటరాని తనం ఆకాశాన్ని మించిన దుక్కం', 'ఏడుపు రాకున్నా ఏడుస్తున్నట్టు నటిస్తున్నోళ్లే ఎక్కువున్నరు', 'బంగారు భవిష్యత్తుని పెట్టెలో పెట్టి సమాధులతోటకి మోసుకెళ్తున్న నలుగురు మనుషుల్లా కనిపించాయి ఆ బస్సు చక్రాలు దెవిడ్కి', 'శవాన్ని చూడడానికి వెళ్లుతున్న వాళ్లకి జాతరకువెళ్తున్నట్టే వుంది', 'అయ్యో నాయనా అదే మా పానాదరవ', 'గెడిసేపు మొదలైన వాక్యాలు ఆయా కథలకు బలం చేకూర్చాయి.

మీ సంపాదకులు: డా॥ సిద్దెంకి యాదగిరి, గుడిపల్లి నిరంజన్, తప్పెట ఓదయ్య.

రేవంత్ ఇచ్చిన ఏడో గ్యారంటీనీ అమలు చేయాలి

- ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ఎర్రజెండా చూస్తూ ఊరుకోదు : సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా మహాసభల ముగింపులో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-సూర్యాపేట

సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజలకు స్వేచ్ఛ ఇస్తానని చెప్పిన ఏడో గ్యారంటీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్ (మల్లు స్వరాజ్యంనగర్, ఉప్పలకాంతారెడ్డి ప్రాంగణంలో)లో జరుగుతున్న సూర్యాపేట జిల్లా మహాసభలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో స్వేచ్ఛ ఉంటుందని, సచివాలయానికి, ప్రజా భవన్‌కు ఉన్న గేట్లను తొలగించానని చెప్పినప్పటికీ ఆచరణలో అమలు కాలేదని, పైగా కేసీఆర్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే అవలంబిస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను అక్రమంగా అరెస్టు చేస్తూ వారిపై కేసులు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా ఆరు గ్యారంటీలు మాత్రం పూర్తిగా అమల్లోకి రాలేదని ఆరోపించారు. రైతాంగానికి రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12,000, మహిళలకు రూ.2500, పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం వంటి హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. హామీల అమలుకు బలమైన పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు.

అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతున్నదని విమర్శించారు. అంబానీ, అదానీలకు రాయితీలు ఇస్తూ పేదలపై అనేక భారాలు మోపుతున్నారని అన్నారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. బీజేపీ దేశంలో మతాలు, కులాల మధ్యన చిచ్చుపెడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదని విమర్శించారు. ప్రజలపై ధరల భారం పెరిగిందన్నారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, లైంగిక వేధింపులను నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సరైన తిండి లేక మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా విద్య, వైద్యం ఉచితంగా అందించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేంత వరకు ప్రజా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ మహాసభల్లో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లి సైదులు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బండ బాదుడు

(మొదటిపేజీ తరువాయి)

సిలిండర్ ధర అధికంగా రూ.2044గా ఉన్నది.

వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగటం ఇది ఐదోసారి కావటం గమనార్హం. గతనెల ప్రారంభంలో కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరను రూ.62 మేర పెంచారు. అక్టోబర్ 1న రూ.48.5, సెప్టెంబర్ 1 రూ.39, ఆగస్టు 1న రూ.6.5 మేర ధరలు పెరిగాయి. దీంతో ఐదు సార్లూ కలిపి రూ.172.5 మేర ధరలు పెరిగాయి. ఐదు కేజీల ఫ్రీ ట్రేడ్ ఎల్పీజీ సిలిండర్ ధర నాలుగు రూపాయల పెరుగుదలను చూసింది. గృహావసరాలకు వినియోగించే 14.2 కేజీల ఎల్పీజీ సిలిండర్ ధరలలో ఎలాంటి మార్పూ లేదు. ఆగస్టు నుంచి వీటి ధరలు స్థిరంగా ఉంటున్నాయి. పెట్రోల్, డీజిల్ రేట్లలో ఎలాంటి మార్పూ లేదు. ప్రతినెలా 1న ప్రభుత్వ ఆయిల్ కంపెనీలు అంతర్జాతీయ ఇంధన ధరలు, ఫారీన్ ఎక్స్ఛేంజ్ రేటును అనుసరించి ధరలను సవరిస్తుంటాయి. గ్యాస్ ధరల పెరుగుదలతో చిరువ్యాపారులు, హోటళ్లు, హాస్టళ్లు వంటి వాణిజ్య సంబంధ కార్యకలాపాలపై దీని ప్రభావం పడనున్నది. దీని ప్రభావం, తిరిగి వినియోగదారులైన సామాన్య జనాల పైనే పడి వారి జేబులకు చిల్లులు పడేలా చేస్తుందని విశ్లేషకులు అంటున్నారు. ప్రస్తుతం పెండ్లిండ్ల సీజన్ కూడా కావటంతో వినియోగదారులకు మరింత ఇబ్బందిగా మారనున్నదని చెప్తున్నారు.

1.45 శాతం పెరిగిన జెట్ ఇంధన ధరలు

జెట్ ఇంధన (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్-ఏటీఎఫ్) ధరలు కూడా ఆదివారం 1.45 శాతం పెరిగాయి. అంటే, కిలోలీటర్‌పై రూ.1318.12 మేర ఎగబాకింది. ప్రభుత్వ ఆయిల్ కంపెనీల ధరల ప్రకారం.. ప్రస్తుతం దేశ రాజధాని న్యూఢిల్లీలో ఏటీఎఫ్ ధర కిలోలీటర్‌కు రూ.91,856.84గా ఉన్నది. ముంబయిలో దీని ధర రూ.84,642 నుంచి రూ.85,861.02కి పెరిగింది. వరుసగా రెండో నెల కూడా ఏటీఎఫ్ ధరలు పెరగటం గమనార్హం. నవంబర్ 1న 3.3 శాతం, అంటే రూ.2,941.5 చొప్పున జెట్ ఇంధన ధరలు పెరుగుదలను చూశాయి.

బావిలో పడి హాస్టల్ విద్యార్థి మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్



(ఫైల్)

బావిలో పడి హాస్టల్ విద్యార్థి మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామ శివారులోనిసమీకృత బాలుర వసతి గృహంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సెలవు కావడంతో సమీకృత బాలుర వసతి గృహంలోని విద్యార్థులు హాస్టల్‌లోనే ఉండి ట్యూటర్ పర్యవేక్షణలో చదువుకుంటుంటారు. కాగా ట్యూటర్ వీరబాబు ఇద్దరు విద్యార్థులను తన పొలం వద్ద ఉన్న టేకుచెట్లు నరికించేందుకు తీసుకెళ్ళారు. చెట్లు నరికిన తర్వాత ట్యూటర్ ఈత కొట్టేందుకు బావిలో దూకాడు. అనంతరం విద్యార్థి తిరుమల్లేశ్ కూడా బావిలోకి దూకాడు. విద్యార్థికి ఈత రాకపోవడంతో బావిలో మునిగిపోయాడు. ట్యూటర్ విద్యార్థి కోసం గాలించినా దొరకకపోవడంతో అక్కడినుంచి పరారయ్యాడు. జరిగిన విషయాన్ని మిగతా విద్యార్థులు గ్రామస్తులకు తెలపడంతో వారు వ్యవసాయ బావి వద్దకు చేరుకొని విద్యార్థి మృతదేహం కోసం గాలింపు చేపట్టారు. కాగా, చింతలపాలెం మండలంలోని నక్కగూడెం గ్రామానికి చెందిన మృతుడు తిరుమలేశ్.. హాస్టల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. హాస్టల్ వార్డెన్, ట్యూటర్ నిర్లక్ష్యం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు విద్యార్థులను హాస్టల్ నుంచి బయటకు ఎందుకు తీసుకువెళ్లారని బంధువులు, గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విద్యార్థి ఎలా చనిపోయాడన్న విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

ఏడుగురు మావోయిస్టులు మృతి

చల్పాక అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్

- మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు
- లొంగిపోవాలని హెచ్చరించాం : ములుగు జిల్లా ఎస్పీ శబరీష్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని చల్పాక అటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం 4గంటల ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీస్ బలగాలు, యాంటీ మావోయిస్టు స్క్వాడ్ అడవుల్లో జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. డిసెంబర్ 2 నుంచి 8 వరకు మావోయిస్టు వారోత్సవాలను జరుపుకోవాలని మావోయిస్టులు కరపత్రాలను విడిచివెళ్లిన సంఘటన తెలిసిందే. కాగా మావోయిస్టు వారోత్సవాలను పోలీసులు భగ్నం చేసేందుకు గుత్తికోయ గుడాలు, అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో జల్లడ పడుతున్నారు.

ఈ క్రమంలో అడవుల్లో మోహరించిన గ్రేహౌండ్స్ దళాలకు పులకమ్మ వాగు సమీపంలోని అడవిలో మావోయిస్టులు ఎదురుపడటంతో హెూరాహూరీగా ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు హతమయ్యారు. మృతులు.. ఇల్లందు, నర్సంపేట ఏరియా దళ కమాండర్‌గా పనిచేస్తున్న ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా చేరమంగి గ్రామానికి చెందిన కురుసం మంగు అలియాస్ బద్రు అలియాస్ పాపన్న (35), ఏటూరునాగారం, మహాదేవపూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన గోలపు మల్లయ్య అలియాస్ మధు(43), ఏసీఎంగా పనిచేస్తున్న బీజాపూర్ జిల్లా ఉసురు గ్రామానికి చెందిన ముసాకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), బైరాంఘర్ గ్రామానికి చెందిన ఏసీఎం ముసాకి జమున(23)గా గుర్తించారు. అలాగే, పార్టీ సభ్యులుగా పనిచేస్తున్న ఇంద్రావతికి చెందిన జై సింగ్ (25), బీజాపూర్ జిల్లా గంగులూరు గ్రామానికి చెందిన కిషోర్ (22), ఉసూర్ గ్రామానికి చెందిన కామేష్ (23)గా పోలీసులు నిర్ధారించారు. రెండు ఏకే 47లతోపాటు మందు గుండు సామగ్రి, ఆయుధాలు భారీగా లభించినట్టు తెలిసింది. పదేండ్లకు ముందు ఏటూరునాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం అడవుల్లో ఎన్‌కౌంటర్లు భారీగా జరిగేవి. కాగా పది సంవత్సరాలపాటు నిశ్శబ్దంగా ఉన్న గిరిజన పల్లెల్లో ఒక్కసారిగా తుపాకుల మోత వినబడటంతో మళ్లీ అలజడి మొదలైంది.

లొంగిపోవాలని హెచ్చరించాం : ములుగు జిల్లా ఎస్పీ శబరీష్

మావోయిస్టులు మారుమూల పల్లెలో తలుదాచుకున్నారనే సమాచారం మేరకు పోలీస్ గ్రేహౌండ్స్ దళాలు పల్లెలు, అడవుల్లో సోదాలు చేపట్టినట్టు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. ఈ క్రమంలో చల్పాక ప్రాంతంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో సుమారు 15 మంది అనుమానాస్పదంగా కనిపించారు.వారిని లొంగి పోవాలని పోలీసులు హెచ్చరించినా వినకుండా కాల్పులు జరిపారని,దాంతో ఆత్మ రక్షణ కోసం పోలీసు బలగాలు ఎదురు కాల్పులు జరిపాయన్నారు. ఈ క్రమంలో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందగా, మిగిలినవారు పరారీలో ఉన్నారు. వారి కోసం గాలిస్తున్నట్టు తెలిపారు. వారు స్థానిక పోలీస్ స్టేషన్ల పరిధిలో లొంగిపోతే వారికి ప్రభుత్వం తరపున మంచి రివార్డు ఇప్పిస్తామని ఎస్పీ తెలిపారు. కాల్పులు జరిగిన ఘటనా స్థలాన్ని ములుగు జిల్లా డీఎస్పీ రవీందర్, బయ్యారం డీఎస్పీ రవీందర్ రెడ్డితో కలిసి ఎస్పీ పరిశీలించారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి



నవతెలంగాణ - కురవి

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని మహబూబ్ అలీ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) 5వ జిల్లా మహాసభల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసిన ఘనత యూటీఎఫ్‌దేనని అన్నారు. ఎమ్మెల్సీగా.. మండలిలో, మండలి బయట తాను చేసిన పోరాటాలను పుస్తక రూపంలో తీసుకొచ్చినట్టు చెప్పారు. తనను విమర్శించే వారికి ఈ పుస్తకమే సమాధానమని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలపైనే కాకుండా సామాజిక స్పృహతో కార్మిక, రైతాంగ, నిరుద్యోగ సమస్యలపై పలుమార్లు శాసనమండలిలో మాట్లాడినట్టు తెలిపారు. తాను ఏ పక్షం కాదని, ఎల్లప్పుడూ ప్రజాపక్షం, ఉపాధ్యాయ పక్షమేనని స్పష్టంచేశారు. నాడు అధికారంలో ఉండి ఏమి చేయనివారు ఇప్పుడు మాత్రం విమర్శించడం విచిత్రంగా ఉందన్నారు. ప్రభుత్వ విద్యారంగం కాపాడబడాలంటే ఉపాధ్యాయ గొంతుకగా ప్రాతినిధ్యం అవసరమని, అందుకు తనను మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో బిల్లులన్నీ విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంకా అమలుకాలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ఇప్పటివరకు రద్దు చేయలేదని ఆరోపించారు. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉండి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మద్దతు ఇచ్చిన వారే నేడు పట్టించుకోకుండా దాటివేత ధోరణిని అవలంబిస్తున్నారన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ కల్పిస్తూ సూపర్వైజరీ పోస్టుల నియామకం చేయాలని అన్నారు. డిప్యూటీ డీఈవో, ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ సభలో రాష్ట్ర కార్యదర్శులు మల్లారెడ్డి, సోమశేఖర్, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ అవారి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాకుబ్, కార్యదర్శులు నామ వెంకటేశ్వర్లు, నందిగామ జనార్ధన చారి, మంజుల, హరినాయక్, మంగయ్య ఆడిట్ కమిటీ కన్వీనర్ వివేక్ ఉపాధ్యక్షులు రమేష్, స్వప్న, సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

పాలమూరు సభ చారిత్రాత్మకం : పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఏక కాకంలో రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. గత సర్కార్ దొడ్డు బియ్యం పేరుతో దళారీలు, మిల్లర్లకు లబ్ధిచేకూర్చితే, తమ ప్రభుత్వం సన్నాలకు రూ. 500 బోనస్ ఇచ్చి రైతులకిచ్చిన మాట నిలబెట్టుకుందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల ఊబిల్లో కూరుకుపోయిందనీ, ప్రతి నెలా రూ.6 వేల కోట్ల వడ్డీ కడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ సర్కార్ చేసిన అప్పులను గాడీలో పెడుతూనే అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్నా మని గుర్తు చేశారు. వలసలకు నిలయమైన పాలమూరు ను ప్రగతి పథంలో నడిపించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నిబద్ధతతో పని చేస్తున్నారని కితాబునిచ్చారు. ఏటా రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు పాలమూరుకు వెచ్చిస్తామని సీఎం ప్రకటించడం పట్ల మంత్రి జూపల్లి హర్షం వ్యక్తం చేశారు. రైతు పండగ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ నాయకులకు నిద్రపట్టడం లేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు వెచ్చించిన గత ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న జూరాల, భీమా ప్రాజెక్ట్‌లకు నిధులు కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శిం చారు.కుర్చీ వేసుకుని ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తానన్న కేసీఆర్ పాలమూరుకు చుక్క నీరివ్వ లేదని ఆరోపించారు.కాంగ్రెస్ మొదలు పెట్టిన జిల్లా సాగునీటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం పదేండ్లలో పూర్తి చేయలేక పోయిందని విమర్శించారు.తిమ్మిన బమ్మిని చేద్దామనే బీఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదవ కార్తీక వనభోజన మహోత్సవాలు



హైదరాబాద్ : వనస్థలిపురంలోని జింకల పార్క్‌లో యాదవ కార్తీక వనభోజన మహోత్సవాలు జరిగాయి. నక్క వెంకటమ్మ యాదగిరి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సామాజికవర్గానికి చెందిన ప్రముఖులు, వ్యాపార వేత్తలు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్, ఈశ్వరమ్మ యాదవ్, మేకల రాములు యాదవ్, ఎం.వి కృష్ణ యాదవ్, గోవర్ధన్ యాదవ్, సుధాకర్ యాదవ్, రాజేష్ యాదవ్, రవి కుమార్ యాదవ్‌లు కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఉన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పుల దిశగా సర్కారు

రూ.2 వేల కోట్లు అదనంగా కేటాయించిన ప్రభుత్వం





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏడాది కాలంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పుల దిశగా సర్కారు పలు నిర్ణయాలు తీసుకున్నది. ఈ ఏడాది (2024-25) బడ్జెట్‌లో విద్యాశాఖకు రూ.21,292 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇది గతేడాది బడ్జెట్ కన్నా రూ.2,119 కోట్లు ఎక్కువ. ఒక్క ఏడాదిలోనే రూ.2 వేల కోట్లకుపైగా అదనపు కేటాయింపులు చేసింది. పాఠశాలల ప్రారంభానికి ముందే మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1,100 కోట్లు ఖర్చు చేసింది. మొక్కల సంరక్షణకు సింగరేణి కంపెనీ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద రూ.136 కోట్లు కేటాయించింది. పాఠశాలలు తెరిచిన రోజే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు యూనిఫాంలు (ఏకరూప దుస్తులు), పాఠ్యపుస్తకాలను అందజేసింది. రాష్ట్రవ్యాప్తంగా 21,419 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయి. 37,406 మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను, 2,757 మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీ చేసింది. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహించింది. వెంటనే ఫలితాలు ప్రకటించి అతి తక్కువ సమయంలోనే ఆ ఉపాధ్యాయుల నియామకాలను పూర్తి చేసింది. డీఎస్సీకి ముందు టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. టెట్ రాసిన వారు డీఎస్సీ రాశారు. ఇక నుంచి ఏటా రెండు సార్లు టెట్ నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు శ్రీకారం చుట్టారు. 2024, అక్టోబరు 11న కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్స్‌కు శంకుస్థాపన జరిగింది. నైపుణ్య విద్యను అందించేందుకు వీలుగా రాష్ట్రంలోని 65 ఐటీఐలను రూ.2,106 కోట్ల వ్యయంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఐటీసీ) మారుస్తున్నారు. అలాగే అకడమిక్ కోర్సులు, పరిశ్రమల అవసరాల మధ్య అంతరాన్ని పూడ్చడమే లక్ష్యంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించింది. పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు పాఠశాల స్థాయిలో ప్రహరి క్లబ్‌లను ఏర్పాటు చేశారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న డైట్ ఛార్జీలను పెంచింది. ఈ పెంపుతో రాష్ట్ర ప్రభుత్వంపై రూ.300 కోట్లకుపైగా అదనపు భారం పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాల్లోని 7,65,705 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతోంది. డైట్ ఛార్జీలతో పాటు విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. విశ్వవిద్యాలయాలకు వీసీలను నియమించిన సర్కారు బోధన, బోధనేతర సిబ్బంది శాశ్వత నియామకానికి ప్రభుత్వం యోచిస్తోంది. ట్రాఫిక్ నియంత్రణ, మహిళా భద్రత, రహస్య కెమెరాల పర్యవేక్షణ కోసం ఎన్ఎస్ఎస్ విద్యార్థుల కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రామ్ ప్రారంభించింది. సాంకేతిక విద్యా విభాగంలో 24 లైబ్రేరియన్ పోస్టులు భర్తీ చేశారు. 247 లెక్చరర్ పోస్టులకు సంబంధించి సాధారణ మెరిట్ లిస్టు విడుదల చేశారు. 37 ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి పరీక్ష నిర్వహణ పూర్తయింది.

మేడ్చల్ జిల్లాలో విద్యా కమిషన్ బృందం పర్యటన

- పలు ప్రభుత్వ హాస్టల్స్‌లోని భోజనాన్ని తనిఖీ చేసిన జ్యోత్స్న



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు జ్యోత్స్న పర్యటించారు. ఈ సందర్భంగా కీసరగుట్టలోని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ (టీఎస్ఈఐఎస్) స్కూల్‌ను పరిశీలించారు. హాస్టల్‌లోని అల్పాహారాన్ని పరిశీలించారు. విద్య నాణ్యత, పరిశుభ్రత, భోజన వసతి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కీసరలోని జ్యోతిరావుపూలే పాఠశాల, కుషాయిగూడలోని మైనార్టీ గురుకుల పాఠశాల, సూరారంలోని బీసీ, ఎస్సీ హాస్టల్స్‌ను పరిశీలించారు. వారి వెంట జిల్లా విద్యాధికారి ఐ.విజయకుమారి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ వినోద్ కుమార్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్, రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నేడు ఆరోగ్య ఉత్సవాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఉత్సవాలను నిర్వహించనున్నది. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్, హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించే ఉత్సవాల్లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో పాటు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా 213 కొత్త అంబులెన్సులకు జెండా ఊపి ప్రారంభించనున్నారు. వీటితో పాటు వర్చువల్ పద్ధతిలో 16 ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు, 28 ప్రభుత్వ అలైడ్ హెల్త్‌కేర్ కాలేజీలు, 32 ట్రాన్స్ జెండర్ క్లినిక్కులను కూడా ప్రారంభించనున్నారు. అనంతరం నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు, 24 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లకు నియామక పత్రాలను అందజేయనున్నారు.

మనం గర్జిస్తే.. ఢిల్లీ పీఠం కదలాలి

- పార్లమెంట్లో చర్చ జరగాలి
- వెనకడుగు వేస్తే ముప్పు తప్పదు
- వర్గీకరణ.. ఐక్యతను దెబ్బతీసే కుట్ర
- ఈ పోరాటం, జోష్ ఇక ఆగొద్దు
- ఇక దేశవ్యాప్త ఉద్యమం తప్పదు : మాలల 'సింహ గర్జన'లో ఎక్తా అంబేద్కర్ జాతీయ నేత చిరాగ్ పాశ్వాన్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మనం గర్జిస్తే ఢిల్లీ పీఠం కదలాలనీ, ప్రధాని సీటుకు వణుకు పుట్టాలని ఏక్తా అంబేద్కర్ జాతీయ నేత బాదానాథ్ పాశ్వాన్ అన్నారు. మాలల సంఖ్య ఎంత ఉందో ముందు తేల్చిందని అన్నారు. అవేవీ చూడకుండా ఎస్సీ వర్గీకరణ చేస్తారని ప్రశ్నించారు. ఈ సభ మాల సామాజిక వర్గంలో జోష్ నింపుతుందని అభిప్రాయపడ్డారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'మాలల సింహ గర్జన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిర్ణయంపై మాల అడ్డుకుంటారనే విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలిసిపోయిందన్నారు. ఇదే స్థాయిలో ఉద్యమాన్ని కొనసాగిస్తే. ఈ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. పార్లమెంట్‌లో మాలల గురించి చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా పోరాటాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని కోరారు. బహుజన దళితుల కోసం పోరాటం చేస్తున్నామని, తెలంగాణ, ఏపీలో కాదు. ఢిల్లీలో చర్చ జరగాలన్నారు. దిశగా కార్యాచరణ అమలు చేయాలని మాల సామాజికవర్గం నేతలకు పిలుపునిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీ వరకు మాలల పోరాటం చేరితే మోడీ కుర్చీ కదలాలని నినదించారు. మాలలు ఏకం కావడంతో మైదానం సరిపోలేదన్నారు. దేశంలోనే ఇంత మంది మాలలు ఒకే చోట చేరడం ఇక మొదటిసారి అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మైదానానికి తరలి వచ్చినట్టే ఢిల్లీకి రావాలని కోరారు. తాము అండగా ఉంటామని తెలిపారు. మాలల హక్కులను కాలరాసేలా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతిరేకంగానే అలాంటి మాలల పోరాటం అని స్పష్టం చేశారు. మాలల కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. దేశవ్యాప్త ఉద్యమం తప్పదనీ, అందుకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఐక్యతను దెబ్బ తీసే కుట్ర: ఎంపీ మల్లు రవి

ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341కి వ్యతిరేకంగా ఉందని ఎంపీ మల్లు రవి అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై మాలల పోరాటమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు లేకుండా చేయాలనే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. షెడ్యూల్ కులాలను ఆదుకునేందుకు అంబేద్కర్ రిజర్వేషన్లు తెచ్చారని గుర్తు చేశారు. రిజర్వేషన్ ఫలాల వల్లనే సమాజంలో ఎస్సీలు కొంత ముందుకువచ్చారని తెలిపారు. సమాజంలో కుల వ్యవస్థ మనల్నీ ఇంకా వెంటాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కూడా తప్పకుండా పాటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాలడ్ చేశారు.

వెనక్కి తగ్గేదేలేదు: ఎమ్మెల్యే వివేక్

మాలల సింహ గర్జన మీటింగు ఎంతో మంది అవహేళన చేశారని వివేక్ చెప్పారు. కానీ సొంత ఖర్చులతో వివిధ ప్రాంతాలు నుంచి పెద్దఎత్తున తరలివచ్చి సభను సక్సెస్ చేశారని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. మన గౌరవాన్ని మనమే కాపాడుకోవాలని కోరారు. కుల వివక్ష చూసే అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు రిజర్వేషన్లు కల్పించారని.తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గడ్డం వంశీ, ఎమ్మెల్యేలు నాగరాజు, వినోద్, నాయకులు జి చెన్నయ్య, మందాల భాస్కర్, గాయకులు రెంజర్ల రాజేష్, గోరటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకు కళా బృందాల ప్రదర్శలను ఆకట్టుకున్నాయి.

తైవాన్‌కు ఆయుధాలిస్తే ప్రతిఘటన తప్పదు

- చైనా హెచ్చరిక

బీజింగ్: తైవాన్ ప్రాంతానికి 38,5 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలను అమ్మాలన్న అమెరికా నిర్ణయంపై చైనా తీవ్రంగా స్పందించింది. తైవాన్‌కు ఆయుధాలిస్తే తాము గట్టి ప్రతిఘటన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి ఆదివారం స్పష్టం చేశారు. తైవాన్‌కు ఎఫ్-16 యుద్ధ విమానాలు, ఎలక్ట్రానికల్ స్కాన్డ్ ఎరే రాడార్లు, వాటి విడి భాగాలు, ఇతర ఆయుధాలను విక్రయించాలని నిర్ణయించినట్లు అమెరికా రక్షణ శాఖ గత శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం ఒకే చైనా అన్న సూత్రాన్ని, అలాగే అమెరికా- చైనా సంయుక్త ప్రకటనలను మరీ ముఖ్యంగా 1982 ఆగస్టు17 నాటి ప్రకటనను బాహాటంగా ఉల్లంఘించడమేనని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి విమర్శించారు. అంతేకాదు, అంతర్జాతీయ చట్టాన్ని కూడా అతిక్రమించడమేనని అన్నారు.

రైతుల ఆశలపై నీళ్లు

- పాలమూరు సభతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు : మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాలమూరు సభ ద్వారా వరాల వర్షం కురిపిస్తారని ఎదురు చూసిన రైతుల ఆశలపై కాంగ్రెస్ సర్కార్ నీళ్లు చల్లిందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతుబంధు, రూ.2లక్షల పైచిలుకు రుణ మాఫీ తదితర పథకాలపై ఎలాంటి హామీ ఇవ్వలేదని ఆరోపించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారమే ఈ ఏడాది దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం పండిందని అన్నారు. సగటున క్వింటాళుకు రూ.500 చొప్పున రూ.35 వేల కోట్లు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.30 కోట్లు మాత్రమే చెల్లించారని అన్నారు. బోనస్‌ను ఎగ్గొట్టేందుకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బంది పెడుతుండటంతో రైతులు విసిగి వేసారి వ్యాపారులకు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు రైతుబంధును ఎగ్గొట్టేందుకు వ్యవసాయ శాఖ మంత్రి ద్వారా సర్కారే లీకులు ఇస్తున్నదని ఆరోపించారు.

"ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే విపక్షాలు అడ్డుపడుతున్నాయని సీఎం మాట్లాడుతున్నారు. అడ్డుపడితే తొక్కుకుంటా పోతా అంటున్నాడు ... నిధులివ్వమంటే మంత్రులను తొక్కుకుంటూ పోతా? భూములివ్వని రైతులను తొక్కుకుంటూ పోతా? హామీలు అమలు చేయాలని అడిగితే ప్రజలను తొక్కుకుంటూ పోతా? ఈ బెదిరింపు భాష ఏంటి ? సీఎం వెంటనే తన భాష మార్చుకోవాలి" అని హితవు పలికారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి దాన్ని ముందు తన సొంత గ్రామంలో నెలకొల్పాలని సూచించారు. సీఎం కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక కొండారెడ్డి పల్లిలో ఆత్మహత్య చేసుకున్న మాజీ సర్పంచ్ సాయిరెడ్డిని పరామర్శించేందుకు వెళ్లే వారిని పోలీసులు అడ్డుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అప్రకటిత నిర్బంధం కొనసాగుతోందని ఆరోపించారు. అక్రమ అరెస్టులు, ఎన్‌కౌంటర్లు నిత్యకృత్యమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. పౌరహక్కుల గురించి మాట్లాడే నేతలు ఎక్కడి పోయారని ప్రశ్నించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి పంతాలకు పోకుండా ప్రజలకు సుపరిపాలన అందించాలని సూచించారు.

హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం : బీజేపీ

(మొదటిపేజీ తరువాయి)

కానరాకుండా పోయిందని విమర్శించారు. పాఠశాలల్లో పిల్లలకు కనీసం నాణ్యమైన భోజనాన్ని అందించలేని స్థితిలో రాష్ట్ర సర్కారు ఉందన్నారు. 18 ఏండ్లు దాటిన విద్యార్థినులకు స్కూటీలు ఏవని ప్రశ్నించారు. రూ.2 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచుతామన్న హామీ ఉత్తిమాటగానే మిగిలిందన్నారు. మహిళలకు, ఆటోడ్రైవర్లకు, యువతకు, దళితులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో పదేండ్లుగా ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం..రేషన్‌కార్డుపై సన్నబియ్యం ఇస్తాం హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని నిలదీశారు. మూసీ ప్రక్షాళన భూ దందా కోసమే చేస్తున్నారనీ, అందుకే పేదల ఇండ్లు కూల్చుతున్నారని ఆరోపించారు. వస్తున్న ఆదాయానికి మించి అప్పులు చేస్తూ దుబారా ఖర్చులు పెడుతున్నదని విమర్శించారు. కుల గణనకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. భూసేకరణ చేపట్టే సమయంలో పద్ధతి ప్రకారం నడుచుకోవాలనీ, రైతులతో మాట్లాడి పరిష్కారం చేసుకోకుండా రైతులపై దాడులా అని ప్రశ్నించారు.

నవంబర్ జీఎస్టీ వసూళ్లు 1.82 లక్షల కోట్లు

- గతేడాదితో పోలిస్తే 8.5శాతం పెరుగుదల
- అంకెల గారడీనే. ఆర్థిక నిపుణులు



న్యూఢిల్లీ: దేశంలో వస్తు,సేవల పన్ను వసూళ్లు (జీఎస్టీ) మరోసారి గణనీయ స్థాయిలో నమోదయ్యాయి. నవంబర్ మాసంలో రూ.1.82లక్షల కోట్లు వసూలయ్యాయి. ఇందులో సీజీఎస్టీ రూపంలో రూ.34,141 కోట్లు, ఎస్‌జీఎస్టీ రూపంలో రూ.42,047 కోట్లు, ఐజీఎస్టీ రూపంలో రూ.91,828 కోట్లు సమకూరాయి. సెస్సుల రూపంలో మరో రూ.13,253కోట్లు వచ్చాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తెలిపింది. దేశీయ లావాదేవీలతో అధిక మొత్తంలో రెవెన్యూ సమకూరిందని పేర్కొంది.

గతేడాది నవంబర్‌తో (రూ.1.68 లక్షల కోట్లు) పోలిస్తే జీఎస్టీ వసూళ్లలో 8.5శాతం పెరగడం గమనార్హం. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.60 లక్షల కోట్ల మార్కును దాటడం ఇది ఏడోసారి. ఈ ఏడాది అక్టోబర్‌లో రూ.1.87 లక్షల కోట్ల జీఎస్టీ వసూళు 9శాతం వార్షిక వ ృద్ధితో రెండో అత్యుత్తమ వసూళ్లు కాగా.. 2024 ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.2.10 లక్షల కోట్లు వసూళ్లు వచ్చాయి. అయితే కేంద్రం చూపుతున్న జీఎస్టీ వసూళ్లు అంకెల గారడీ అని ఆర్థిక నిపుణులు అంటున్నారు.

నాటి ప్రభుత్వంతో వికలాంగులకు తీవ్ర అన్యాయం : ముత్తినేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల వికలాంగులకు తీవ్ర అన్యాయం జరిగిందని వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య అన్నారు. డిఫరెంట్లీ ఎబుల్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేనికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ముత్తినేని మాట్లాడుతూ వికలాంగుల ఉద్యోగుల పట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసము వినతి పత్రం ఇవ్వడానికీ కూడా అవకాశము ఇవ్వలేదని తెలిపారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం వికలాంగ ఉద్యోగుల ప్రమోషన్లు, రిజర్వేషన్లు మూడు శాతం నుంచి నాలుగు శాతం వరకు పెంచేందుకు కృషి జరుగుతున్నదన్నారు. కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, డిఫరెంట్లీ ఎబుల్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు హబీబ్ మియా, జనరల్ సెక్రటరీ చిరబోయిన లక్ష్మయ్య , కోశాధికారి వెంకటనర్సయ్య, గౌరవాధ్యక్షుడు ముక్కు నర్సయ్య, బొల్లం మహేందర్, బిళ్ళ మహేందర్, మున్న నరసమ్మ, బండి నాగేశ్వర రావు తదితరులు హాజరయ్యారు.

సీరియల్ నటి శోభిత ఆత్మహత్య



(ఫైల్)

నవతెలంగాణ-మియాపూర్

కన్నడ బుల్లితెర సినీ నటి శోభిత (32) ఆత్మహత్య చేసుకున్న ఘటన రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శోభిత తన భర్తతో కలిసి శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలోని సీ బ్లాక్‌లో నివాసం ఉంటున్నారు. భర్త సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. హఠాత్తుగా ఏం జరిగిందో తెలియదు కానీ ఆదివారం తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. శోభిత ఆత్మహత్యకు ఎందుకు పాల్పడిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా ఉద్యమాల గొంతుక బాలమల్లేష్

ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



(ఫైల్)



సీపీఐ(ఎం)తో పాటు పలువురు వామపక్ష నేతల సంతాపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజా ఉద్యమాల గొంతుక బాల మల్లేష్ అనీ, బడుగు బలహీనవర్గాల సమస్యల పరిష్కారానికి ఎంతగానో పాటుపడిన నాయకుడనీ, నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు పోరాడిన నిరాడంబర జీవి, నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని పలువురు వామపక్ష, రాజకీయ , ప్రజా సంఘాల నాయకులు మేధావులు కొనియాడారు. బలహీనవర్గాల గొంతుకగా, వామపక్ష, ప్రజా స్వామ్య ఉద్యమాల్లో కీలక భూమికను పోషించారని వారు గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఐక్య ఉద్యమాలను విజయవంతం చేసేందుకు వామపక్ష, ఇతర రాజకీయ పార్టీలతో ఆయన మంచి సమన్వయకర్తగా వ్యవహరించారని ప్రశంసించారు. విద్యార్థి దశలో వామపక్ష భావజాలం పట్ల ఆకర్షితులై విద్యార్థి సంఘం నాయకుని స్థాయి నుంచి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి స్థాయి వరకు ఎదిగారని వారు తెలిపారు. వామపక్ష, ప్రజా, కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆయన లేని లోటు తీర్చనిదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం బాలమల్లేష్ భౌతికకాయాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్ సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూంభవన్ ఆవరణలో ఉంచారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు బాలమల్లేష్ అభిమానులు పూల మాలతో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనిసాంబశివరావు అధ్యక్షత వహించగా, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయినపల్లి వినోద్ వి.శ్రీనివాస్, డాక్టర్ చెరుకు సుధాకర్, పల్లె రవి కుమార్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డి.జి.నర్సింహ, టి.సాగర్, సీపీఐ ఎం.ఎల్ (న్యూడెమోక్రసి) నాయకులు భాస్కర్, మహేష్ కుమార్, సీపీఐ ఎం.ఎల్ -మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రమ, రాష్ట్ర నాయకులు ఎస్.ఎల్ పద్మ, ఎస్‌యుసీఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి నరహరి,ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, ఆర్ఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్‌రాజా, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంఎల్‌సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, ప్రొఫెసర్ ఖాసీం, ప్రొఫెసర్ ఎస్.వి.సత్యనారాయణ, సినీ దర్శకులు బాబ్జీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బాలమల్లేష్‌తో తమకు ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

బాల మల్లేష్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గం నివాళి

బాలమల్లేష్ భౌతిక కాయంపైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గం అరుణ పతాకాన్ని కప్పి నివాళ్లర్పించింది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, భాగం హేమంత్ కుమార్, ఇ.టి.నర్సింహ,ఎం. బాలనర్సింహ, కలవేణ శంకర్ నివాళ్లు అర్పించారు.

పార్టీకి నష్టం : కూనంనేని

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ బాలమల్లేష్ మరణం వ్యక్తిగతంగా తనకు, పార్టీకి నష్టమని అన్నారు. పార్టీ ఎటువంటి బాధ్యతలను అప్పగించినా పూర్తి చేసేవారనీ, వామపక్షాల సమన్వయ బాధ్యతలను ఆయనకే అప్పగించేవారిమని గుర్తు చేశారు. అతి చిన్న వయసులోనే బాలమల్లేష్ మరణించడం దురదృష్టకరమన్నారు. ఆయన కుటుంబానికి సీపీఐ పూర్తి అండగా ఉంటుందనీ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు.

బాలమల్లేశ్ మృతి వ్యకాసకు తీరని లోటు

ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీకేఎమ్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లేశ్ మృతి వ్యవసాయ కార్మికుల ఉద్యమాలకు తీరని లోటు అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వామపక్ష విద్యార్థి ఐక్య ఉద్యమాలతో పాటు గ్రామీణ ఉపాధి చట్టం పరిరక్షణ కోసం, దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో జరిగిన జాతీయ సెమినార్ ఆయన చురుకుగా వ్యవహరించేవారని గుర్తుచేశారు. అంకితభావంతో ఆయన పనిచేసేవారని తెలిపారు. కలివిడిగా పనిచేయడంతో పాటు అందరిని కలుపుకుపోయే మనస్తత్వం కలిగిన మనిషిని అని కొనియాడారు. ఆయన అకాల మరణం వారి కుటుంబానికి మాత్రమే కాకుండా వ్యవసాయ కార్మిక సంఘానికి తీరని లోటు అని పేర్కొన్నారు.

వామపక్ష ప్రజా, భూ పోరాటాలకు అన్యాయం: సాగర్

సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్ మాట్లాడుతూ బాలమల్లేష్ అకాల మరణం వామపక్ష ప్రజా, భూ పోరాటాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అభ్యుదయ, వామపక్ష ఉద్యమాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన అకాల మృతికి సీపీఐ(ఎం) సంతాపాన్ని ప్రకటిస్తున్నదన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, డీజీ నర్సింహారావు, రాష్ట్ర నాయకులు ఆర్ వెంకట్రాములు, జి రాములు తదితరులు ఆయన భౌతిక కాయంపై పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

సంక్రాంతి తర్వాత రైతు భరోసా



(మొదటిపేజీ తరువాయి)

సృష్టిస్తున్నామని అబద్దాలు చెప్పారని ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడూ ప్రజాసంక్షేమాన్ని విస్మరించలేదనీ, దాన్ని కొనసాగిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకెళు తున్నదని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ బకాయి పెట్టిన రూ.7,625 కోట్ల రైతుబంధు సొమ్మును తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించామని గుర్తుచేశారు. రుణమాఫీ, ఉచిత విద్యుత్, సబ్సిడీ ఎరువులు, మద్దతు ధర, ఉపాధి హామీ పథకం లాంటి వాటితో రైతులను ఆదుకుంటున్నామన్నారు. కేవలం 25 రోజుల్లో 22,22,067 మంది రైతులకు రూ.17,869 కోట్లు రుణమాఫీ చేశామనీ, మహబూబ్‌నగర్‌లో రూ.2,747 కోట్ల రుణమాఫీని నాలుగో విడతలో ఇచ్చామని చెప్పారు. మొత్తంగా 25,35,964 మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణమాఫీ పూర్తి చేశామని వివరించారు. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 29 రాష్ట్రాల్లో ఎక్కడా ఇంత తక్కువ సమయంలో రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసిన చరిత్ర లేదనీ, ఆ రికార్డు కేవలం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కేవలం రూ.3,331 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందనీ, నాలుగున్నరేండ్లు రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీ కింద రైతులు రూ.8,578.97 కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు. మారీచ, సుబాహులు (బీజేపీ, బీఆర్ఎస్) సన్న వడ్లకు రూ.500 బోనస్‌పై అపోహలు సృష్టించారని విమర్శించారు. సన్న వడ్లు పండిస్తే, బోనస్ ఇస్తామని తాము చెప్తుంటే, దాన్ని వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం 31 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిందని తెలిపారు. వచ్చే సీజన్‌లో కూడా రూ.500 బోనస్ కొనసాగుతుందని తేల్చిచెప్పారు. తెలంగాణ సోనా, బీపీటీ,హెచ్ఎమ్‌టీ వంటి వంగడాలు వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందనీ, తెలంగాణ ప్రజలు ఇదే బియ్యాన్ని ఎక్కువగా తింటారన్నారు. ఇక్కడి భూముల్లో పండే ధాన్యాన్నే పేదలకు రేషన్ దుకాణాల్లో ఇవ్వాలనుకుంటున్నామని చెప్పారు. సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు సన్న బియ్యంతోనే భోజనం పెడతామన్నారు. రైతు రుణమాఫీపై అనవసర అనుమానాలు వద్దనీ, రేషన్‌కార్డు లేని వారికి కూడా రుణమాఫీ అయ్యిందని వివరించారు.

గుజరాత్‌లో మద్యనిషేధం ఉందని బీజేపీ చెబుతున్నదనీ, అక్కడ ఏ బ్రాండ్‌లు దొరుకుతాయో తీసుకెళ్లి చూపిస్తామని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తెలంగాణతో ఏం సంబంధమని ప్రశ్నించారు. ఆయన గుజరాతీయుల గులాం అని ఇప్పటికే తాను చెప్పానని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2014 నుంచి ఇప్పటి వరకు కేంద్రంలో ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు, వారి ఎన్నికల మ్యానిఫెస్టోలపై చర్చించేందుకు తన ప్రభుత్వంలోని మంత్రులు సిద్ధంగా ఉన్నారంటూ మరో ప్రశ్నకు స్పందించారు

కెనడాలో లక్షలాది వీసాల గడువు ముగింపు

- వలసదారుల తాత్కాలిక పర్మిట్‌లపై వేటు : ట్రూడో సర్కార్ వెల్లడి

ఒట్టావా : కెనడాకు పెరుగుతున్న వలసలను కట్టడి చేసేందుకు జస్టిన్ ట్రూడో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నది. ఈ క్రమంలో వచ్చే ఏడాది చివరి నాటికి లక్షలాది మంది వలసదారుల తాత్కాలిక పర్మిట్‌ల గడువు ముగియనున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. వీరిలో అనేక మంది స్వచ్ఛందంగా దేశం వీడతారని అంచనా వేస్తున్నామని కెనడా ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ తెలిపారు.సెప్టెంబర్ 2024- డిసెంబర్ 2025 మధ్య కాలంలో దాదాపు 4.9 మిలియన్ల తాత్కాలిక వీసాదారుల గడువు ముగియనుందని కెనడా ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఇదే విషయాన్ని కామన్స్ ఇమిగ్రేషన్ కమిటీ ముందు కన్జర్వేటివ్ ఎంపీ టామ్ మియాక్ ప్రస్తావించారు. దేశం నుంచి వెళ్లిపోయే వారి విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని ఆయన ప్రశ్నించారు. ఇందులో 7.66 లక్షల స్టడీ పర్మిట్ల గడువు డిసెంబర్ 2025 నాటికి ముగిసిపోతుందని, వారందరినీ కెనడియన్ బార్డర్ సర్వీసెస్ ఏజెన్సీ (సీబీఎస్ఏ) ట్రాక్ చేస్తుందా? అని అడిగారు. దీనిపై మంత్రి మిల్లర్ బదులిస్తూ.. దేశాన్ని వీడేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, ఇందులో ఎక్కువ మంది స్వచ్ఛందంగానే వెళ్లిపోతారని అంచనా వేస్తున్నామని చెప్పారు.

పట్టుబడిన గంజాయి, డ్రగ్స్ ముఠా

వేర్వేరు ఘటనల్లో ఆరుగురు అరెస్టు, ఒకరు పరారీ

- వివరాలు వెల్లడించిన మాదాపూర్ డీసీపీ వినీత్

నవతెలంగాణ-మియాపూర్

గంజాయి తరలిస్తున్న ముఠాలోని ఇద్దరితో పాటు ఓ హొటల్‌లో డ్రగ్స్ వినియోగిస్తున్న మరో నలుగురిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఒకరు పరారీలో ఉన్నారు. ఈ కేసులకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ వినీత్ మీడియాకు వెల్లడించారు. ఒడిశాలోని మాల్కన్‌గిరి జిల్లాకు చెందిన బిక్రం హిరాతోపాటు మరికొందరు ఓ ముఠాగా ఏర్పడి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్నారు. వీరు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసుకుని గచ్చిబౌలిలోని నానక్‌రామ్‌గూడలో ఓ వ్యక్తి బైక్‌పై వెళ్తూ పోలీసు చెక్ పాయింట్స్ ఉన్నాయా? లేవా? ఇతర ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అని గుర్తించి గంజాయి తరలించే బ్యాచ్‌కు సమాచారం ఇస్తారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనంతరం కారులో గంజాయిని తరలిస్తారు. కాగా, గంజాయి తరలిస్తున్నట్టు పక్కా సమాచారం అందుకున్న రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని చందానగర్, బాలానగర్ పోలీసులు సంయుక్తంగా నిఘా పెట్టారు. నెంబర్ ప్లేట్ లేకుండా వెళ్తున్న కారును గుర్తించిన పోలీసులు దాన్ని అడ్డుకొని కారును తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్టు గుర్తించారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కారులో తరలిస్తున్న 20 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 13 డ్రై గంజాయి ప్యాకెట్లు విడిగా విడగొట్టి తరలిస్తున్నట్టు గుర్తించారు.



ఓయో రూమ్‌లో డ్రగ్స్ పార్టీ చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

ఓయో రూమ్‌లో డ్రగ్స్ పార్టీ నిర్వహిస్తున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను డీసీపీ వివరించారు. కొండాపూర్‌లోని ఒక హొటల్‌లో మాదకద్రవ్యాలతో కొంతమంది వ్యక్తులు పార్టీ నిర్వహిస్తున్నట్టు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దాంతో పోలీసులు హొటల్‌పై రైడ్ నిర్వహించారు. వివిధ రంగాలను చెందిన గంగాధర్, కాన మహంతి, ప్రియాంకరెడ్డి, ఒరిగాల షాకీని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.4లక్షల 80వేల విలువ చేసే ఎంఎన్‌డీఎంఎస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీరంతా బెంగళూరు నుంచి హైదరాబాద్‌కి డ్రగ్స్ తెచ్చి పార్టీ చేసుకుంటున్నట్టు గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతుందని డీసీపీ తెలిపారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిని టీజీపీఎస్‌సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు చైర్మెన్ బాధ్యతలు అప్పగించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షులుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ తన సన్నిహితుడు కాష్ పటేల్ (కశ్యప్ పటేల్)ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) డైరెక్టర్‌గా ఎంపిక చేశారు. ట్రంప్ తన యంత్రాంగంలో పలువురు భారత సంతతికి చెందిన వ్యక్తులకు కీలక పదవులను కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. ఎఫ్‌బీఐ తదుపరి డైరెక్టర్‌గా కాష్ (కశ్యప్) పటేల్‌ను ఎంపిక చేసినందుకు తాను గర్విస్తున్నానని ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్'లో పోస్టు చేశారు. కశ్యప్‌పై ఈ సందర్భంగా ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. కాష్ గొప్ప న్యాయవాది, పరిశోధకుడని, అమెరికా పక్షాన ముందు నిలిచే పోరాట యోధుడని కొనియాడారు. అమెరికా ప్రజల కోసం వృత్తిని సైతం కాష్ అంకితం చేశారని ట్రంప్ చెప్పుకొచ్చారు.

అదానీ స్కామ్‌పై జేపీసీ వేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపక్షాలు పట్టుపడితే మోడీ ప్రభుత్వం తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తుంది" అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల భూ సేకరణను రద్దు చేయడం రైతుల పోరాట తెగువ సాధించిన విజయంగా అభిప్రాయ పడ్డారు. లగచర్లలో ఫార్మా కంపెనీల కాలుష్య సమస్యతో రైతులు వ్యతిరేకించట్లేదని, జీవనాధారమైన భూమి కీలకంగా భావించి పోరాడుతున్నారన్నారు. ఇథనాల్ కంపెనీ ఉపసంహరణ కూడా రైతులు పోరాటం వల్లనే సాధ్యపడిందన్నారు.

సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 26న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశంలో దేశంలోని ప్రధాన సమస్యలపై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టు పట్టాయని, కానీ బీజేపీ కేంద్ర ప్రభుత్వం మాత్రం విపక్షాల మాటను దాటవేస్తూ చర్చకు సిద్ధపడలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెబీని అడ్డంపెట్టుకుని ఆయా రాష్ట్రాలతో ఎక్కువ ఖరీదుకు విద్యుత్ ఒప్పందాలు చేసుకుని వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీ కుంభకోణంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని విపక్షాలు డిమాండ్ చేసినా కేంద్రం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. కేంద్రంలోని పెద్దల జోక్యంతోనే ఈ ఒప్పందాలు జరిగాయని, ఐదు రాష్ట్రాల్లోని రాజకీయ నేతలకు రూ.2029 కోట్ల ముడుపులు ముట్టజెప్పినట్టు అదానీ బ్రదర్స్ రాసుకున్న పత్రాల్లో తేలిందని గుర్తు చేశారు. ఇంత పెద్ద కుంభకోణానికి పాల్పడిన అదానీని కాపాడటం కోసమే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో వాస్తవాలు చర్చకు రాకుండా చేస్తుందని విమర్శించారు. మణిపూర్ అల్లర్లను ప్రేరేపిస్తున్న ఆ రాష్ట్ర సీఎంను రక్షించడం తప్ప అల్లర్లను ఆపేందుకు కేంద్రం ఎలాంటి జోక్యం చేసుకోలేదన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్ల పరిణామాలకు కారణమైన బీజేపీ తీరు ఉగ్రవాదులకు ఊతమిచ్చేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది దేశ ఉనికికే ప్రమాదకరమన్నారు. మణిపూర్ ఘటనలపై మోడీ స్పందించకపోవడం, సందర్శించకపోవడం బాధ్యతారాహిత్యం అవుతుందన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో మసీదుల కింద దేవాలయాలున్నాయనే నెపంతో అల్లర్లు సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. షాహి జామా మసీదు సర్వే సందర్భంగా జరిగిన హింసలో ఐదురుగు మరణించారన్నారు. బాబ్రీ మసీదు-రామాయం తీర్పు సందర్భంగా సుప్రీం కోర్టు పేర్కొన్న కీలకాంశాలను ఉల్లంఘిస్తున్న పరిస్థితి ఉందన్నారు. 1947 నాటి ప్రార్థనా మందిరాలేవైనా వాటిని యథాతద స్థితిలోనే కొనసాగించాలని, ఎలాంటి కూల్చివేతలు చేపట్టకూడదని సుప్రీం కోర్టు తేల్చి చెప్పినా దేశంలో మళ్లీ మసీదుల కింద దేవాలయాలున్నాయంటూ గొడవలు సృష్టించడం ప్రజల మధ్య విభేదాలకు కారణమవుతోందని అన్నారు. అదే విధంగా మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో చట్ట ఉల్లంఘనలు చోటు చేసుకున్నాయనే వాదనలున్నాయన్నారు. సాయంత్రం 5 గంటల తర్వాత 55 లక్షలకు పైగా ఓట్లు నమోదు కావడమనేది అసాధారణమైన పరిణామమని, ఇందులో ఏమైనా చట్ట ఉల్లంఘనలు జరిగాయా అనేది ఎన్నికల కమిషన్ నిగ్గు తేల్చాలన్నారు.

రాహుల్ విమర్శల వల్లనే అదానీ ఆఫర్ వాపస్

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అదానీపై తీవ్ర విమర్శలు చేస్తున్నందునే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అదానీ కంపెనీ స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన రూ.100 కోట్ల ఆఫర్‌ను వాపస్ చేసి ఉంటారని రాఘవులు తెలిపారు. ఇది కాక అదానీతో చేసుకున్న పలు ఒప్పందాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అదానీ తెలంగాణలో డ్రోన్‌లను తయారు చేసి ఇజ్రాయిల్‌కు పంపుతున్నారని, ఆ డ్రోన్లతోనే ఆ దేశంలో మారణహోమం సృష్టిస్తున్న పరిస్థితులున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పండగ పేరిట సభలు జరపడం మంచిదే అయినప్పటికీ సంపదను సృష్టిస్తున్న కోట్లాది మంది కార్మికుల గురించి కూడా ఆలోచించాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, సంక్షేమ పథకాలు, చట్టాల రక్షణ వంటి అంశాలపై దృష్టి సారించాలని సీపీఐ(ఎం) కోరిందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, అతిమేల మాణిక్ ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-హయత్‌నగర్

అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన హయత్‌నగర్ డివిజన్ రంగనాయకుల గుట్టకు చెందిన కుసనపల్లీ రవీందర్‌కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 25,500 రూపాయల చెక్కు మంజూరైంది. ఈ మేరకు ఆదివారం హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ డ్యాగల రాకేష్ కుమార్ ఆ చెక్కును బాధితుడికి అందజేశారు.

కల్వర్టుపై కమాన్ నిర్మాణం

నవతెలంగాణ-హయత్‌నగర్

నగరంలో చెరువులు, కాల్వలను కబ్జా చేసి నిర్మాణం చేస్తే వెంటనే వాటిని కూల్చివేస్తున్నారు. అందులో భాగంగా అదే కోవలో మన్సూరాబాద్‌లోని సౌత్ ఎండ్ పార్క్‌లో ఓ నిర్మాణ దారుడు కల్వర్టుపై కమాన్ నిర్మిస్తున్నాడు. సంబంధిత అధికారులు ఆ నిర్మాణ దారుడిపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు



జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-హయత్‌నగర్

ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డిస్ట్రిక్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ ఐవి/ఎయిడ్స్ (దిశ) రంగారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్ (బాలికలు), మన్సూరాబాద్‌లో ప్రపంచ ఎయిడ్స్ దినం ర్యాలీ, సమావేశం నిర్వహించారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హెచ్ఐవి పూర్తిగా నిర్మూలించడానికి మందులు లేవు, వ్యాధి ఎక్కువ కాకుండా మందులు అందుబాటులో ఉన్నాయని.. నివారణ ఒక్కటే మార్గమని వివరించారు. అలాగే అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచిత హెచ్ఐవి పరీక్షలు రోజు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హెచ్ఐవి ఉన్నవారికి కేంద్రాల్లో ART (Anti Retro Viral Therapy/Treatment%) కేంద్రాల్లో ఉచితంగా మందులు ఇస్తున్నామని తెలిపారు.

హెచ్ఐవీ వచ్చిన వారిపట్ల వివక్షత చూపకుండా ఉండాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు హెచ్ఐవి /ఎయిడ్స్ పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాపారావు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబరు 1న ఈ కార్యక్రమం నిర్వహిస్తూ అందరికీ హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. అలాగే 7ప్రత్యేక హెచ్ఐవి పరీక్ష కేంద్రాలు (ICTC), 7 లింక్ ART సెంటర్లు (ఉచిత మందులు), అలాగే 2 సుఖ వ్యాధుల చికిత్స కేంద్రాలు, 2 PPTCT (HIV ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు రాకుండా) సెంటర్ లో చికిత్స అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి (ఎల్బీనగర్) డాక్టర్ చంద్రశేఖర్, అదనపు జిల్లా వైద్య, బీసీ హాస్టల్ ప్రిన్సిపాల్ కవిత, దిశా మేనేజర్ , దిశ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం



అందెల శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని రైతులకు అండగా ఉంటామని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలోని కార్యాలయంలో అందెల శ్రీరాములు యాదవ్‌ను మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని ఫ్యూచర్ సిటీ కోసం వేయబోతున్న 300 ఫీట్ల రోడ్డు కోసం భూములు కోల్పోతున్న రైతులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ కోసం భూములు కోల్పోతున్న రైతులు తమ భూములు ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఇవ్వబోమని చెప్పారని చెప్పారు. దాదాపుగా 1900 కుటుంబాలు తమ భూమిని కోల్పోతున్నార,ని అందులో అందరూ కూడా చిన్న, సన్న కారు రైతులని, పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడిన వారు ఉన్నారని పేర్కొన్నారు. రైతుల పక్షాన బీజేపీ పార్టీ అండగా ఉంటుందన్నారు.

రైతులు ఎవరు కూడా అధైర్య పడొద్దని, త్వరలోనే రంగారెడ్డి జిల్లా ముద్దుబిడ్డ కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జీ. కిషన్ రెడ్డిని, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిలతో ఈ విషయంపై చర్చించి.. తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని భరోసా ఇచ్చారు. జాతీయ బీసీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు మీ సమస్యను తెలియజేస్తామని, ఈ విషయం పైన తాను ఎంతవరకైనా రైతుల పక్షాన పోరాడుతానని రైతులకు హామీ ఇచ్చారు. వినతి అందజేసిన వారిలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

మార్నింగ్ వాక్‌లో
తాగునీటి సమస్య పరిశీలన



నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి మార్నింగ్ వాక్‌లో భాగంగా పద్మావతి కాలనీలో నెలకొన్న తాగునీటి సరఫరా సమస్యను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిచి.. సమస్యను వివరించారు. డివిజన్‌లో తాగు నీటి సమస్య రోజు రోజుకూ పెరిగిపోతుందని, దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో జలమండలి సూపర్‌వైజర్ రమేష్, లైన్ మెన్ యాదగిరి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని తోట ఎల్లా రెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్



యువత
సమాజసేవలో ముందు ఉండాలి

మలక్‌పేట్ ఏసీపీ శ్యాంసుందర్

నవతెలంగాణ - చంపాపేట్

సమాజ సేవలో యువత ముందుండాలని మలక్‌పేట్ ఏసీపీ శ్యాంసుందర్ అన్నారు. యాకుత్ పురా నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఐ నాను నాయక్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ ఫర్ కమిటీ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ కమిటీ సభ్యుల పరిచయాల సమావేశంలో అడ్వకేట్ కిషన్ శర్మ, ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ ఖాజా ఘుజవుద్దీన్, సౌత్ జోన్ అధ్యక్షుల పీస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో ముందు ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పీస్ కమిటీ సభ్యుల సహకారం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు, సైదాబాద్ మలక్ పేట్ సంతోష్ నగర్, మాదన్నపేట్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ సభ్యులు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యాప్ తెరిచాడు..
నగదు పోగొట్టుకున్నాడు

నవతెలంగాణ-హయత్‌నగర్

ఎస్‌బీఐలో అంతర్జాతీయ లావాదేవీల సేవలు ఉన్నాయని ఓ గుర్తు తెలియని వ్యక్తి తెలపగ బాధితుడు యాప్ తెరిచి అందులో ఉన్న నగదును పోగొట్టుకున్నాడు. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..ఎల్బీనగర్‌లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో నివాసం ఉంటున్న వేణు గోప్లల సాయి. గత నెల 30న అతనికి 8618145547 నెంబర్ నుండి ఫోన్ చేసి.. ఎస్‌బీ క్రెడిట్ కార్డ్ లో అంతర్జాతీయ లావాదేవీల సేవలు ఉన్నాయని కాలర్ తెలిపాడు. అదనపు చార్జీలను నివారించడానికి ఈ ఫీచర్‌ను నిలిపివేయమని అతనికి సూచించాడు. అది నిజమని నమ్మి ఫిర్యాదు దారుడు ఆ యాప్‌ను తెరిచాడు. కానీ ఆ ఫీచర్ కనిపించలేదు. కాల్ చేసిన వ్యక్తి ఆ యాప్‌ను షేర్ చేశారు. దానిని ఫిర్యాదు దారుడు తెరిచి ఇన్స్టాల్ చేయగా వెంటనే రెండు క్రెడిట్ కార్డ్‌లో ఉన్న 1,33,650 రూపాయల నగదు పోగొట్టుకున్నాడు. బాధితుడు ఫిర్యాదు చేసిన మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం

నవతెలంగాణ-హయత్‌నగర్



విద్యార్థి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్ పేటకు చెందిన కాంపాటి విష్ణు.. హయత్‌నగర్‌లో ఉన్న వార్డ్ అండ్ డీడ్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. గత నెల 30న కాలేజీకి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు. దీంతో అతని తల్లీదండ్రులకు అనుమానం వచ్చి కాలేజీకి వెళ్లి ఆరతీయగా నిన్న విష్ణు అసలు కాలేజీకే వెళ్లలేదని తెలిసింది. వెంటనే తన కొడుకు విష్ణు గురించి తన స్నేహితుల దగ్గర, బంధువుల దగ్గర, చుట్టుపక్కల ప్రాంతాలలో విచారించగా ఎటువంటి ఆచూకీ లభించలేదు. విష్ణు తండ్రి కాంపాటి భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ -నాగోల్



ఓ యువతి అదృశ్యమైన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివ నాగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం..నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తట్టి అన్నారం ఆర్యేనగర్‌కు చెందిన దేవులపల్లి వెన్నెల అనే యువతి గత రెండు మాసాల నుండి బట్టల షాపులో పనిచేస్తుందది. రోజువారి మాదిరిగానే ఈ నెల 29 న ఉదయం ఏడు గంటల ప్రాంతంలో పనికి వెళ్లి తిరిగి రాలేదని పోలీసులు తెలిపారు. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడం ఇంట్లో వెతకగా బట్టలు కూడా సర్దుకు పోయినట్లు తెలిపారు. వెంటనే పరిసర ప్రాంతాలలో, బంధు మిత్రుల వద్ద ఆమె ఆచూకీ కోసం విచారించినా ఫలితం లేకపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 30న తమ కూతురు ఒక మొబైల్ నుండి ఫోన్ చేసి తాను ఒక అబ్బాయిని ప్రేమిస్తున్నానని, అతని వద్దనే ఉన్నానని చెప్పి వెంటనే ఫోన్ కట్ చేసినట్లు తల్లి దేవులపల్లి రజిత ఫిర్యాదులో పేర్కొనట్లు ఎస్ఐ శివ నాగ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

చెత్తకు నిప్పు...
పర్యావరణానికి ముప్పు

నవతెలంగాణ-హయత్‌నగర్

నగరంలో రాను రాను వాతావరణంలో వాయు కాలుష్యం పెరిగిపోయింది. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో కూడా వాతావరణంలో కాలుష్యం పెరిగిపోవడంతో విద్యార్థులకు పాఠశాలలు బంద్ చేసి ఆన్లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా హైదరాబాద్‌లో ప్రతి చోట చెత్తకు నిప్పు పెట్టడంతో వాటిని అరికట్టే నాథుడే కరువయ్యారు. ఇకనైనా పర్యావరణ పరిరక్షణ అధికారులు నడుం బిగించక పోతే తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటామని వైద్యులు చెబుతున్నారు.



పరిసరాల పరిశుభ్రత అందరీ బాధ్యత

కమిషనర్ సరస్వతి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

పరిసరాల పరిశుభ్రత అందరీ బాధ్యత అని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంలో బడంగ్‌పేట్ నగర పాలక సంస్థ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ వద్ద మున్సిపల్ కార్మికులు పరిసరాలను శుభ్రం చేసి రంగులతో ముగ్గులు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయానికి లైటింగ్స్, ప్రధాన కూడళ్ల వద్ద లైటింగ్స్ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనాథలు కాదు ఆత్మబంధువులు





గట్టు గిరి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజక వర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలోని మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వారు అనాథలు కాదని.. ఆత్మబంధువులు అని ఆ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ మానసిక వికలాంగుడు మూగవ్యక్తి(65) గత రెండు నెలల కిందట నాగోల్ పరిధిలో మాసిన బట్టలతో, కాలు ఉబ్బిపోయి రోడ్డుపక్కన నిస్సహాయస్థితిలో ఉన్న విషయాన్ని స్థానికులు తనకు సమాచారం అందజేశారని తెలిపారు. వెంటనే తన బృందంతో అక్కడికి చేరుకొని ఆ వికలాంగుడిని ఆశ్రమానికి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఆశ్రమానికి వచ్చినప్పటి నుండి ఆహారం తీసుకోలేదని, ఆరోగ్యం మరింతగా క్షీణించి ఆదివారం ఉదయం చనిపోవడం జరిగిందని వెల్లడించారు. వెంటనే ఆదిబట్ల పోలీసులకు సమాచారం అందించినట్టు పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి స్థానిక కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి ఆర్థిక సహాయంతో తన కొడుకు అభిరాంతో కలిసి తలకొరివి పెట్టి, దహన సంస్కారాలు నిర్వహించడం జరిగిందన్నారు.



రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మలక్‌పేట్

తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఓల్డ్ మలక్‌పేట్ వహేద్ నగర్‌లో ఉప్పాల వెంకటయ్య మెమోరీలు ట్రస్ట్ సహకారంతో అఫ్జల్ నగర్ నయీమ్, ఆజాద్ రిపోర్టర్ అబ్బు ఎంఎల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే బలాల సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణా పాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం ఇవ్వడం ఎంతో మంచిదని తెలిపారు. ముఖ్యంగా యువకులు రక్తదానం ఇవ్వటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వుప్పాల వెంకటయ్య మెమోరియల్ ట్రస్ట్ వారు రక్తదానాన్ని సేకరించడం అభినందనీయం అని తెలిపారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ అబ్దుల్లాపూర్ మెట్

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలం స్థాయిలోని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతగా నిలిచిన విద్యార్థులను తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. విద్యార్థులు తమ తల్లీదండ్రుల కళలను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, మండల విద్యాశాఖ అధికారి జగదీశ్వర్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
8
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
సోమవారం | డిసెంబర్ 02, 2024 | www.navatelangana.com

గంజాయి విక్రయదారుల అరెస్టు

నవతెలంగాణ ఉప్పల్



గుట్టుచప్పుడు కాకుండా ఒరిస్సా బోర్డర్ నుండి గంజాయిని తెచ్చి ఉప్పల్, మల్లాపూర్ ప్రాంతంలో విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారం తెలుసుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు గంజా విక్రయదారులను అరెస్టు చేశారు. ఉప్పల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఓంకారం తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా నుండి తక్కువ ధరకు గంజాయి తీసుకువచ్చి ఉప్పల్, మల్లాపూర్‌లో విక్రయిస్తున్న ఇద్దరిని అదుపులో తీసుకున్నారు. చర్లపల్లికి చెందిన ఏ-1 ఆనంద్ నహక్ వద్ద 1.280 కిలోల గంజాయి, బజాజ్ బైక్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. మరో నిందితుడిని విచారించగా అతను ఒరిస్సా బార్డర్ నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్టు అంగీకరించాడు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, పి. నరేష్ రెడ్డి ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఉప్పల్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-ఉప్పల్



గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా పస్తాల గ్రామానికి చెందిన శనిగల అంజయ్య, జీవనోపాధి కోసం హైదరాబాదులోని రామంతాపూర్ వివేక్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. వ్యక్తిగత పని పైన కుటుంబ సభ్యుల స్వగ్రామానికి వెళ్ళగా అతడి కుమారుడు శనగల మనోజ్ (20) అతని స్నేహితుడు, వినయ్ పల్సర్ బైక్ టీజీ 08డి 5798 నుండి గోల్నాక నుండి ఉప్పల్ వైపు వెళుతుండగా డీఎస్ఎల్ మార్ట్ వద్ద, సుమారు 1:30 సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మనోజ్ అక్కడికక్కడే మృతిచెందాడు. అతడి స్నేహితుడు వినయ్‌కి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కుటుంబ సభ్యుల సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

సాయిబాబా మందిరంలో అమావాస్య అన్నదానం

నవతెలంగాణ-కాప్రా



వాసవీ మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ కూడలిలో అమావాస్య అన్న ప్రసాద వితరణ ఆదివారం సాయిబాబా మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి కౌడ మధుసూదన్ గుప్తా హాజరయ్యారు. అనంతరం కుషాయిగూడకు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మకు ఈనెల ఫించన్ రూ.1,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రామిణి తిరుమలేశ్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు వై వీయూ నాగేశ్వర్ రావు గుప్తా, కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్తా, అమర కృష్ణ గుప్తా, బల్లి శ్రీధర్ గుప్తా, కార్యవర్గ సభ్యులు మిర్యాల అరుణ్ గుప్తా, ఉప్పల ఆంజనేయులు గుప్తా, రాయికంటి వేణుగుప్తా, సభ్యులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రాయికంటి ముత్యాలు, ఉట్కూరి రమేష్ గుప్తా, బస్వా శ్రీనివాస్ గుప్తా, పెద్ది శ్రీనివాస్ గుప్తా, పెద్ది నవీన్ గుప్తా, గజ్జల రమేష్ గుప్తా, కూరపాటి పవన్ గుప్త, అర్థం శ్రీనివాస్ గుప్తా, నంబూరి నాగేంద్ర గుప్త, మడిపడిగా నాగరాజ్ గుప్తా, నాళ్ల సతీష్ గుప్తా, ఎనిశెట్టి మురళి గుప్తా, రాజూరి జగదీష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

పూలే, అంబేద్కర్, జగ్జీవన్‌రాంకు జ్ఞానమాల సమర్పణ



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంత బీజేఆర్ కాలనీలో ప్రతి ఆదివారం చేపట్టే జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో చేపట్టే జ్ఞానమాల కార్యక్రమం 131వ వారానికి చేరింది. ఈ ఆదివారం మహాత్మ జ్యోతిరావు పూలే, డా బీ.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు బీజేవైఎం రాష్ట్ర ఆదనపు కార్యదర్శి పెదర్ల శరత్ చంద్ర, జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, సభ్యులు. రహీమ్, వెంకటయ్య, మెకానిక్ కొండల్, నగేష్, బాబు స్థానిక నాయకులు కొమ్ము ఉపేందర్, గడ్డం శ్రీనివాస్, నరసింహ పూలమాల వేసి జ్ఞానమాల సమర్పించారు.

కాప్రా డివిజన్‌లో కార్పొరేటర్ స్వర్ణరాజ్ పర్యటన

నవతెలంగాణ-కాప్రా



కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఆదివారం పర్యటించారు. శ్రీసాయి ఎన్‌క్లేవ్ కాలనీలో భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ పైప్ లైన్ పనులను పరిశీలించారు. అనంతరం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు, భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ పనుల ఏర్పాటుకు కాలనీవాసులతో పాటు అధికారులకు వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి తోడ్పాటుతో శ్రీసాయి ఎన్‌క్లేవ్ కాలనీలో సీఎం ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేయించి యూజీడీ పైప్‌లైన్ పనులు చేపట్టామని, నాణ్యమైన ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, శ్రీసాయి ఎన్‌క్లేవ్ కాలనీల ప్రతినిధులు, జీహెచ్ఎంసీ సూరజ్, హెచ్ఎండబ్ల్యూసీసీ రోహిత్ పాటు, కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి. మల్లారెడ్డి, బాబూరావ్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై ఆటంకాలు ప్రత్యామ్నాయ అంశంపై సదస్సు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ సిటిజన్ రైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'రహదారులపై ఆటంకాలు ప్రత్యామ్నాయలు' అనే అంశంపై కమలానగర్ రౌండ్ బిల్డింగ్ దగ్గర లైయన్స్‌క్లబ్ హాలులో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సహకారంతో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణ సిటిజన్ రైట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిరీష్ అధ్యక్షత వహించారు. ముఖ్యతిథులుగా గంజి ఈశ్వర లింగం, వ్యవస్థాపకులు అమ్మ నేత్ర, అవయవ దానం శరీర దానాల ట్రస్ట్ అధ్యక్షులు, స్కైలాబ్ బాబు కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి, టి రమేష్ విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు, జ్యోతి ప్రముఖ రచయిత, కర్రె మల్లేశం సైంటిస్టు, వై సౌమ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గిరీష్ మా ట్లాడుతూ.. తెలంగాణ సిటిజన్ రైట్స్ అసోసియేషన్ ఆశయాలు లక్ష్యాలు, ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరంగా చెప్పారు. గంజి ఈశ్వర్ లింగం మాట్లాడుతూ.. రహదారులపై వివిధ మత చిహ్నాలు రోడ్డుకు అడ్డంగా ఉండటం వల్ల అనేక యాక్సిడెంట్లు జరుగుతున్నాయని వాటిని సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం అక్కడి నుంచి తరలించాలని దాని కొరకు మతాలతో సంబంధం లేకుండా నిర్వాహకులను పాలకులు ఒప్పించి తొలగించాలని కోరారు. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నేటి సమాజంలో మానవత్వం కన్నా మతాలే మిన్నగా కొంత మంది పరిగణిస్తూ వీరంగం చేస్తున్నారని అన్నారు. మతం వ్యక్తిగతం ఉన్నంతవరకు ఎటువంటి సమస్యలు రాలేదని, దేవుడిని రోడ్డుమీదికి తీసుకొచ్చిన తర్వాతనే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చినట్లయితే మానవత్వం పెంపొందింపజేసి రహదారులకు అడ్డంగా ఉన్న చిహ్నాలన్నింటిని తొలగించవచ్చునని చెప్పారు. కర్రె మల్లేష్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం ప్రజల చైతన్యం ద్వారానే పరిష్కరించగలమని అన్నారు. విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్ మాట్లాడుతూ రహదారులకు అడ్డంగా కొన్నింటిని ఉద్దేశ పూర్వకంగా కొందరు పెడుతున్నారని, చాలావరకు రహదారులు వెడల్పు చేసే సందర్భంగా అవి ఉంటున్నాయని మిగిలిన కట్టడాలను తీసివేస్తున్నారు గాని, ఇటువంటి కట్టడాలు తీయడం లేదని అది సరికాదని అన్నారు. పాలకులు ప్రజలను చైతన్య పరిచి నిర్వాహకులతో మాట్లాడి, ప్రజావసరాల కోసం అటువంటి ఆటంకాలను తొలగించాలని కోరారు. ప్రముఖ రచయిత జ్యోతి మాట్లాడుతూ ఈ విషయం మతపరమైనది కాదని, అలాగే నాస్తిక, ఆస్తిక వాదానికి సంబంధం కాదని అన్నారు. ప్రజల్లో చైతన్య పరచడానికి అందరం ముందుకు రావాలని చెప్పారు. అభ్యుదయ ఆర్ట్స్ బాధ్యులు జగ్గరాజు మాట్లాడుతూ మేము దేశవ్యాప్తంగా మహనీయుల జీవితాలపై అనేక ప్రదర్శనలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ విషయాన్ని కూడా చైతన్య పరచడం కోసం మేము విస్తృతంగా తీసుకెళ్తామని చెప్పారు. వై సౌమ్య, శ్రీమన్నారాయణ, కోమటి రవి, మన్నే ప్రశాంత్, ఏఆర్‌వి ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. చివరగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు భవిష్యత్తు ప్రణాళికను వివరించారు. డిసెంబర్ చివరి వారంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వివిధ ప్రజా సంఘాలతో సదస్సును నిర్వహించాలని, జనవరి మాసంలో ఇందిరాపార్క్ దగ్గర ధర్నా నిర్వహించాలని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, తెలుగు నాడు ప్రసాద్, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, వెంకటేశ్వరరావు, శివన్నారాయణ కంటె సాయన్న, ఎ.ఆర్.వి. ప్రసాద్, జర్నలిస్ట్ బాలకృష్ణ, మన్నె ప్రశాంత్, చంద్ర శేఖర్,నాగరాజు, గడ్డం అనిల్, సందీప్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారులు శుభ్రంగా ఉండాలి

నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర



ప్రధాన రహదారులు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాగారం పురపాలక సంఘ పరిధిలోని శివాలయం టెంపుల్ నుండి ఎస్వీ నగర్ రోడ్డు వరకు గల రోడ్డును మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి క్లీనింగ్ చేసి ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా 20 వార్డులలో గల మెయిన్ రోడ్ స్లీపింగ్ చేయడం,రోడ్డు యందు గల రాళ్లు మట్టి కుప్పలను తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ .ఎస్.భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, అన్నంరాజు సుమిత్ర సురేష్, కౌన్సిలర్ బీజ్జా శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనకు నిలువెత్తు నిదర్శనం రేవంత్ పాలన

- బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ అజయ్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్



ప్రజా పాలనకు నిలువెత్తు నిదర్శనం సీఎం రేవంత్‌రెడ్డి పాలన అని బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గడిల పాలనను గ్రామాల్లోకి తెచ్చి ప్రజాపాలన అందిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఆదివారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సాలలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని 24,24,26 డివిజన్లలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలను బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల హామీల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసేందుకు ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,స్థానిక కార్పొరేటర్లు గురాల రమా వెంకటేష్, జక్కా పద్మ రాములు, శోభ వెంకటేష్ గుప్త, కంటెస్టెడ్ కార్పొరేటర్ లింగంపల్లి వెంకటేష్, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,బింగి జంగయ్య యాదవ్, కుంభం కిరణ్ రెడ్డి,భూక్యా సుమన్ నాయక్, సీసా వెంకటేష్ గౌడ్, కాలనీల వాసులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ములుగు ఎన్‌కౌంటర్ బూటకం

- హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ జరిపించాలి
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నైతిక బాధ్యత వహించాలి
- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



నవతెలంగాణ-జవహర్ నగర్

ములుగు ఎన్ కౌంటర్ భూటకమని, తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ జరిపించాలని ఇఫ్టూ (శ్రామిక స్పందన) జాతీయ, రాష్ట్ర కార్యదర్శులు షేక్ షావలి, కర్నాటి మల్లేష్, ఐపిఒడబ్ల్యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివారం రోజు ఎన్ కౌంటర్ పేరుతో ఏడుగురిని పొట్టన పెట్టుకున్నారని, ఇది బూటకపు ఎన్‌కౌంటర్ అని, గిరిజనుల మీద ఏమాత్రం ప్రేమ ఉన్నా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన పోరాడుతున్న ఉద్యమకారులపై అణిచివేత కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా, ఎన్‌కౌంటర్ పేరుతో దుర్మార్గమైన హత్యలకు పాల్పడడం అప్రజాస్వామిక చర్య అని ఎండగట్టారు. కేంద్రంలో నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో తమ అడవిని, నేలను పరిరక్షిస్తున్న ఆదివాసి గిరిజన ప్రజలపై మావోయిస్టులు అనే ముద్ర వేసి, మారణహోమానికి పాల్పడుతున్న క్రమంలో, కేంద్ర ప్రభుత్వానికి దీటుగా తాముకూడ బడా కార్పొరేట్ సంస్థల దోపిడీకి, వారి ప్రయోజనాలకు నమ్మకమైన ఏజేంట్లమని రుజువు చేసుకోవడానికి చేసిన రాజకీయ హత్యలని అరోపించారు. అధికారంలోకి ఎవరు వచ్చినా బడా భూర్జువ, భూస్వామ్య, సామ్రాజ్యవాద దళారి దోపిడీ పాలకవర్గ ప్రయోజనాలే తప్ప, ప్రజల ప్రయోజనాలను, పౌర ప్రజాస్వామిక హక్కులను కాలరాసే పాలకులు ఉన్నంత కాలం హత్యలు, అత్యాచారాలు కొనసాగుతూనే ఉంటాయని దానికి ములుగు ఎన్ కౌంటర్ ఒక ఉదాహరణ అని స్పష్టం చేశారు. ఎక్కడో ముందుగా పట్టుకుని, తీవ్ర చిత్రహింసలకు గురిచేసి, ఆతర్వాత కాల్చిచంపి, పకడ్బందీగా ఎన్ కౌంటర్ కట్టుకథలు అల్లడంలో ఆరితేరిన పోలీసులకు ఇదో కట్టుకథ అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు.

ఎన్.బాలమల్లేష్ హఠాన్మరణం బాధాకరం

టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణ యాదవ్

నవతెలంగాణ - చర్లపల్లి



సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్. బాల మల్లేష్ యాదవ్ హఠాన్మరణం బాధాకరం అని, ఆయన చేసిన సేవలను బడుగు బలహీన వర్గాలు, బస్తీ వాసులు ఎప్పటికీ మర్చిపోరని, పేదల గుండెల్లో ఎప్పటికీ ఉంటారన్ని టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం బాల మల్లేష్ యాదవ్ భౌతికకాయానికి పూలదండ వేసి నివాళులర్పించారు. వారి వెంట నరపత్ సింగ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ మాజీ కార్పొరేటర్, గంధం జోత్స్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అనంతరం అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అంగరంగ వైభవంగా జరిగిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్ గారు, బన్నాల ప్రవీణ్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళ నాయకురాలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మేడిపల్లి వీరాంజనేయ ఆలయ అభివృద్ధికి కృషి



పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్

నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని మేయర్ అమర్ సింగ్ అన్నారు. ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా నగర మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ... మున్సిపల్ కార్పొరేషన్‌లో మేడిపల్లి శ్రీ వీరాంజనేయ అలయ పున:నిర్మాణం, అభివృద్ధిలో దాతలు ముందుకువచ్చి భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మున్సిపల్ పరంగా అవసరమైన చర్యలను దేవస్థానం కోసం కేటాయింపులు చేస్తామని ప్రకటించారు. ఆలయ ఈవో భాగ్యలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పోరేటర్లు ఎంపల్ల అనంతరెడ్డి,మద్ది యుగేందర్ రెడ్డి, నాయకులు పప్పుల అంజిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళ నాయకురాల్లు, పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ - చర్లపల్లి



మల్లాపూర్‌లో టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ఆదివారం సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బక్కాని నరసింహులు, కందికంటి అశోక్ కుమార్ గౌడ్, టీజీ కె మూర్తి హాజరయ్యారు. టీడీపీ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో పాత సభ్యత్వాల రెన్యువల్‌తో పాటు, కొత్త సభ్యత్వాల నమోదు కూడా ఊపందుకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికీ తెలుగుదేశం పార్టీని చేరువచేస్తున్నారు. సుర్ణం రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో ఎండీ ఇస్మాయిల్, నరేందర్, శివరాం ప్రసాద్, శ్రీనివాస్, యాదగిరి, భరత్ కుమార్, రాజేశ్వరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్

నవతెలంగాణ - చర్లపల్లి



మల్లాపూర్ డివిజన్ జనప్రియ టౌన్షిప్‌లో గుడిమల్ల జగదీప్ స్వామి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

డా.బండి రాజు ప్రిన్సిపాల్‌గా రావడం ఆనందంగా ఉంది

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



బండి రాజు గతంలో మల్కాజిగిరి డిగ్రీ కాలేజీలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులుగా సేవలందించి పదోన్నతిపై మల్కాజిగిరి డిగ్రీ కాలేజీకి ప్రిన్సిపాల్‌గా రావడం ఆనందంగా ఉందని కాంగ్రెస్ దళిత డివిజన్ నాయకులు చెకొండ నరేష్ బాబు ఆధ్వర్యంలో బండి రాజును ఆదివారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజు మాట్లాడుతూ.. తన పనిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపాల్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సకల సౌకర్యాలతో ఉన్నత చదువులు ఇచ్చేవిధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో సుధీర్ యాదవ్, సంతోష్ యాదవ్, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థించే పెదవుల కన్నా..సాయం చేసే చేతులు మిన్న

శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బిర్రు బాల మల్లయ్య



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రార్థించే పెదవుల కన్నా, సాయం చేసే చేతుల మిన్న అన్న నినాదాన్ని పాటిస్తూ, తాను సంపాదించిన దాంట్లో, ఎంతో కొంత పేద ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలనే సంకల్పంతో ప్రతి ఆదివారం తన సొంత నిధులతో శ్రీగంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బిర్రు బాల మల్లయ్య ప్రతి ఆదివారం నేరేడ్‌మెట్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదన్నారు. శ్రీగంగా చారిటబుల్ ట్రస్ట్‌కు ఎవరైనా ఆర్థిక సహాయం చేసే వాళ్ళు ఉంటే, ఇంకా మరింత విస్తృతంగా పలు సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఆల్ ఇండియా తెలంగాణ స్టేట్ చైర్మెన్ కేఎల్ నారాయణ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ, మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు విజయ,రాజేశ్వరి మల్కాజిగిరి లెగల్ సెల్ అధ్యక్షురాలు దుర్గా, భవన్, తదితరులు పాల్గొన్నారు.



వాంబే గృహాల నీటి బిల్లులు మాఫీ చేయాలని వినతి

నవతెలంగాణ-ఉప్పల్



దేవేందర్ నగర్ వాంబే గృహాల నీటి బిల్లులు మాఫీ చేయాలని కోరుతూ దేవేందర్ నగర్ కాలనీ అసోసియేషన్ నాయకులు కన్నయ్య, పద్మరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ నివసిస్తున్న వారందరూ పేదలమే అని తెలిపారు. నీటి బిల్లులను చెల్లించే ఆర్థిక పరిస్థితి లేదని చెప్పారు. ఎలాగైనా నీటి బిల్లులు మాఫీ చేయించాలని కోరారు. ఉప్పల్ డివిజన్‌లోని దేవేందర్‌నగర్ కాలనీ (వాంబే గృహాలు)లో నీటి బిల్లులు సుమారు రూ.2 కోట్లకుపైగా పెండింగ్‌లో ఉందన్నారు. ఏళ్ల తరబడి చెల్లించకపోవడంతో బిల్లు లక్షల నుంచి కోట్లకు చేరిందన్నారు. ఎలాగైనా బిల్లును మాఫీ చేయించాలని కాలనీవాసులు తెలిపారు. సానుకూలంగా స్పందించిన పరమేశ్వర్ రెడ్డి సమస్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయ ,బాషా,రఘు ,రాజు ,సత్యనారాయణ ,శ్రీనివాస్ ,లక్ష్మన్ ,నర్సింహా ,ఆదిత్య ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

తూంకుంటలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం



నవతెలంగాణ-శామిర్‌పేట

తూంకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆదివారం ప్రజా పాలన-ప్రజా విజయోత్సవం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు, కమిషనర్ వెంకట గోపాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో, దేవరయాంజల్ వార్డు కార్యాలయంలో బిట్స్ ఫిలాని పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన నిర్మాన్ స్వచ్ఛంద సంస్థ, ఫాస్ట్ సోర్స్ స్వచ్ఛంద సంస్థ వారు సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ రాజేశ్వర్ రావు, కమిషనర్ వెంకట గోపాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిసెంబర్1 నుంచి 9 వరకు 9 రోజుల పాటు ప్రజా పాలన - ప్రజా విజయోత్సవం కార్యక్రమాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా రోజు వారి కార్యాచరణ రూపొందించామని చెప్పారు. మొదటి రోజు పురపాలక సంఘ కార్యాలయం, శామీర్ పేట్ వార్డు ఆఫీసు, ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. రైజింగ్ తెలంగాణ పేరుతో బ్యానర్లను మున్సిపల్ ఆఫీసుతో పాటు అన్ని వార్డు కార్యాలయాల్లో, ఔటర్ రింగ్ రోడ్డు ప్రధాన కూడళ్లలో బ్యానర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రవణ్, కౌన్సిలర్లు కోమటిపల్లి సురేష్ ,కోనేరు నర్సింగ్ రావు ,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేణుక, నాయకులు కోడిమేల అంజనేయులు, మన్నె భిక్షపతి, గట్టు ప్రదీప్ కుమార్, వజ్జల శేశాంత్(బన్నీ) ,ఎలకూర్తి భాను చందర్ , మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను మెరుగుపరచాలి

అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



నవతెలంగాణ-బోడుప్పల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అంబేద్కర్ విగ్రహానికి 302వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి నేటి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించినప్పుడే భవిష్యత్తులో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువ కేటాయింపులు చేయడంతో పాఠశాలల్లో సరైన వసతులు లేక ఉపాధ్యాయులు లేక, పేద మధ్య తరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, రోజురోజుకు కార్పొరేట్ విద్యాసంస్థలు గొడుగుల్లా పెరుగుతూ లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ ప్రజల నడ్డి విడుస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు, విద్యా విధానం ఉన్నట్లయితే సామాన్య ప్రజలు వారి పిల్లలకు పెట్టె ఖర్చుల భారం తగ్గుతుందని, చదువుకునే స్థాయి నుంచి చదువును కొనే స్థాయికి నేడు చేరుకోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ విద్యా వ్యవస్థను నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య, లక్ష్మీనారాయణ, యేసు రాజు, ఏ రాజేష్, సవరపు బయన్న,వాసు, స్వామి, గణేష్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
సోమవారం | డిసెంబర్ 02, 2024 | www.navatelangana.com

సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ దయార్ గూడలో ఆదివారం డాక్టర్ బీఆర్అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి.. అనంతరం శ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయములో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణలు బొట్టు విష్ణు ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమంలో సంతోష్, ప్రభాకర్ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కళ్లెం శంకర్ ,బచ్చలి మధుసూదన్, బాపనపల్లి మహేందర్, మేకల నర్సింగ్ రావు, పోతురాజు యాదగిరి బచ్చలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ని కలిశారు. పలు ఆహ్వాన పత్రికలు, వినతి పత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

బాల మల్లేశ్ మరణం.. వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బాల మల్లేష్ అకాల మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సీపీఐ(ఎం) మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం అన్నారు. యాప్రాల్‌లో బాల మల్లేశ్‌కు పి.సత్యంతోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్, జి.శ్రీనివాసులు, నాయకులు అంజయ్య, బి.సత్యం దేవదానం, శ్రీనివాసులు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో వామపక్ష ఐక్యతకు, ఐక్య ఉద్యమాలకు బాల మల్లేష్ కృషి మరువలేనిదని పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై ప్రజల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తూ అంచెలంచెలుగా రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగారని గుర్తు చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో భూ పోరాటాలతో ప్రజల మన్ననను పొందారని కొనియాడారు. బాల మల్లేష్ మరణం జిల్లా వాసులకు, వామపక్ష ఉద్యమానికి తీరమైన నష్టమని పేర్కొన్నారు. బాల మల్లేష్‌కు పార్టీ జిల్లా కమిటీ తరపు నుంచి ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నట్టు ప్రకటించారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ ఆకస్మిక మరణం రాష్ట్ర వామపక్ష ఉద్యమానికి తీరని లోటని, సీపీఐ సీపీఐ(ఎం) మండల కార్యదర్శిలు ఉమా మహేష్ కీలుకాని లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఉదయం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతాలు హమాలీ యూనియన్ అడ్డా దగ్గ ర బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ..బాల మల్లేష్ విద్యార్థి ఉద్యమం నుంచి యువజ న కార్మిక రాష్ట్ర జాతీయ సంఘాలకు నాయకత్వం వహించారన్నారు. అనతి కాలంలోనే పార్టీ రాష్ట్ర సహాయ కార్య దర్శిగా జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా ఎదిగారన్నారు. వి ద్యార్థి యువజన కార్మిక పేదల పక్షాన పోరాడి నటువంటి వ్యక్తి బాల మల్లేష్ అని కొనియాడారు. రాష్ట్రంలో పేదల కు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు గుర్తించి..పేదలకు నివాస స్థలం కోసం పోరా డేనటువంటి వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ ఐ(ఎం) మండల నాయకులు, ఈ దేవదానం,





ఎండీ జాకీ ర్ హుస్సేన్ కరుణాకర్ భాష, దుర్గానాయక్, వీరేష్ సీపీఐ జిల్లా నాయకులు కే.స్వామి హరినాధరావు నరసింహారెడ్డి చంద్రకాంత్, సుంకిరెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్‌కు నివాళులు..

బాలానగర్ : తెలంగాణ రాష్ట్ర సీపీఐ సహాయ కార్య దర్శి బాలమల్లేష్ శనివారం ఆకస్మికంగా మరణించడం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని..సీపీఐ నాయ కులు అన్నారు. ఆయన పార్టీ చేసిన సేవలను కొనియా డారు. వారి స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరుతూ వారికి కూకట్‌పల్లి మండలంలోని శ్రీశ్రీ నగర్ లోని సీపీఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ, మనో చారి, రాజు గౌడ్, రాములు పాల్గొన్నారు.

కామ్రేడ్ బాల మల్లేష్ అకాల మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు.

దుండిగల్: సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్. బాల మల్లేష్ గుండెపోటుతో యాప్రాల్లో మృతి చెందారు. వార్తా చాలా దిగ్భ్రాంతికి గురిచేసిందని వారి అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) బాచుపల్లి మం డల కమిటీ తరపునుంచి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని సీపీఐ(ఎం) బాచుపల్లి మండల కమిటీ తెలియచేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) బాచుపల్లి మండల కార్యదర్శి బి.వెంకటరా మయ్య మాట్లాడుతూ వారి మరణం రాష్ట్ర వామపక్ష ఉద్యమానికి ముఖ్యంగా మేడ్చల్ జిల్లా వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు. విద్యార్థి దశ నుండే వారు ఏఐఎస్ఎఫ్‌గా మేము ఎస్ఎఫ్ఐగా కలిసి వామపక్ష విద్యార్థి సంఘాలుగా ఐక్య కార్యాచరణలు అనేకం కలిసి చేశామని తెలిపారు. బాల మల్లేష్ నేతృత్వంలో అనేక భూ పోరాటాలు జరిగి పేదలు వేలాదిమంది నివాసాలు ఏర్పాటు చేసుకున్నారాన్నారు. బాల మల్లేష్ ప్రజల మనిషి అని అలాంటి వారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకర మనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) బాచుపల్లి మండల కమిటీ నాయకులు ఎం.చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, బాలాపీరు, అక్బర్, శివ, జిల్లా నాయకులు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి..

- సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

సీపీఐ(ఎం) ఎల్లమ్మబండ శాఖ ఆధ్వర్యంలో.. ఆదివారం ఎల్లమ్మబండ ఆటో స్టాండ్, ఇంద్ర గాంధీ బొమ్మ వద్ద సీపీఐ(ఎం) పార్టీ మేడ్చల్ మల్కాజిగిర జిల్లా మూడవ మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్, ఎల్లమ్మ బండ శాఖ కార్యదర్శి పి.శ్రీకాంత్, యం.రాములు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబర్ 7, 8వ తేదీన సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడోమాసభలు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, ప్రగతినగర్‌లో లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో.. గత మూడు సంవత్సరాల కాలంలో చేసినటువంటి ఉద్యమాలు, పోరాటాలను సమీక్షించుకొని.. రాబోవు మూడు సంవత్సరాలకు ప్రజా సమస్యలపై మరిన్ని ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించడానికి, ఈ మహాసభలో ప్రణాళిక చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రజలపై మరిన్ని భారాలు మోపుతోందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని పేర్కొన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు, విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. కార్పొరేట్ శక్తులకు, ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున రాబోవు కాలంలో బీజేపీ మతతత్వ విధానాలపై మరిన్ని ఉద్యమాలు పోరాటాలు చేయడానికి.. ఈ మహాసభలు దోహదపడతాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, వారు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇంకా పూర్తిగా అమలు చేయడం లేదు.. కావున వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్లమ్మ బండలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి మంచినీళ్లు, రోడ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, వీధిలైట్లు అండర్ గ్రౌండ్ డ్రయినేజీ తదితర సమస్యలను పరిష్కరించడానికి, సీపీఐ(ఎం) ముందుండి పోరాడుతుందన్నారు. కావున ఈ మహాసభల జయప్రదానికై, ప్రజలు ఆర్థిక, హార్దిక సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి నాగరాజు రమేష్ వెంకటేష్ మధు తదితరులు పాల్గొన్నారు.

నేడు ట్రస్మా ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల కాన్ఫరెన్స్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/కూకట్‌పల్లి

తెలంగాణ గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం(ట్రస్మా)మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రధానోపాధ్యాయుల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. "ఎనర్జీ టు సినర్జీ న్యూ డైరెక్షన్స్ 2025"అనే అంశంపై పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యు డైస్ ప్లస్ తోపాటు ఇతరత్రా ఆన్లైన్, అపార్, ఎన్.ఈ.పి సమస్యలపై సంబంధిత అధికారులతో అనుమానాల నివృత్తి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. సూరారంలోని విబిపీ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి విజయ కుమారి ప్రారంభిస్తారని తెలిపారు. స్టేట్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ మురళి కృష్ణ,మేడ్చల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రవీందర్ రాజు, ఏచ్ పి ఎస్ రీజినల్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి, విస్బిల్టీ అఫ్ లెర్నింగ్ మెంటార్ అండ్ ట్రైనర్ రఘురామ్ ,ప్రముఖ సైకోలాజిస్ట్ సుదీర్ సంద్రలు వివిధ అంశాలపై శిక్షణ అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్‌లు హాజరువుతారని తెలిపారు. ఈ శిక్షణకు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఎంఎల్ఆర్ఐటీఎం కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రుకైయా బేగంకి డాక్టరేట్ ప్రదానం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అఫ్ ఇంగ్లీష్ అధ్యపకురాలు రుకైయా బేగంకు కేఎల్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (ఈఎల్‌టి)లో చేసిన ప్రత్యేకమైన పరిశోధనకు ఈ యొక్క డాక్టరేటు డిగ్రీ ప్రధానం చేయడం జరిగింది. రూకైయా బేగం రాసిన ఐదు పరిశోధనా వ్యాసాలు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌చే గుర్తించబడిన అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయని యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా రుకైయా బేగం మాట్లడుతూ తనను ప్రోత్సహించి, సహకరించిన కళాశాల యాజమాన్యం వారికి కుటుంబ సభ్యులకు ముఖ్యంగా తన యొక్క తల్లి తండ్రులైన మహమ్మద్ అబ్దుల్, వజీర్‌భీలకు ధన్యవాదాలు తెలిపారు. ఒక మధ్య తరగతి మహిళగా ఎన్నో ఒడ్డిదుకులను ఎదుర్కొని, చిన్న వయసులోనే వివాహం చేసుకు న్నన్నారు. ఎంతో ఓర్పు సహనంతో, రాజీ పడకుండా చదువులో రాణించి, తన తల్లి తండ్రుల య్యొక్క కళలను కష్టపడి నెరవేర్చానని తెలిపారు. అలాగే భవిష్యత్తులో మరెన్నో పరిశోధనలు చేసి టీచింగ్‌లో ఎన్నో ఆధునిక బోధన విధానాలను తీసుకు రావాలని తన ఆశయంగా పేర్కొన్నారు. ఈ యొక్క డాక్టరేటు డిగ్రీ దక్కినందుకు తనకు ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు.

పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఈ నెల 9వ తేదీన బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి, కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త హాజరు కావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు అన్నారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్, పలువురు మాజీ మంత్రులు, జిల్లా పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు,నాయకులు హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. డివిజన్‌లోని కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు కృషి చేయాలని సూచించారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని నాయకులందరూ ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పందాల సతీష్ గౌడ్, సబీహా గౌసిద్దీన్, రోజా దేవి రంగారావు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ బాబు రావు, శ్రీహరి, ఎర్రబెల్లి సతీష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు వైద్య శిబిరాలు వరం



- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజల నివాసిత ప్రాంతాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు, స్వచ్ఛందసంస్థలు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు, జగద్గిరిగుట్ట ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి ఆర్యవైశ్య సంఘం భవనంలో బండారు హాస్పిటల్ కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బండారు ఆస్పత్రి వైద్య బృందం, సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గుండెకి (కార్డియాలజీ)సంబంధిత శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆస్పత్రి నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ బండారు సుశ్రుత్ కుమార్ నేతృత్వంలో వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో సుమారు 75 మందికి బిపి, షుగర్, ఈసీజీ, రక్త పరీక్షలు చేశారు. సంఘ సేవకులు బండారు చిట్ ఫండ్ అధినేత, ఆస్పత్రి డైరెక్టర్‌లు బండారు శ్రీనివాస్ గుప్తా, బండారు రవీనా, సంఘం ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా, సభ్యులు గోలి రాజయ్య గుప్తా, చంద్రశేఖర్ గుప్తా, పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ది ఏసేన్షియల్స్ ఫ్రంట్ వెబ్ డెవలప్‌మెంట్‌పై వర్క్ షాప్



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం కంప్యూటర్ సైన్స్ విభాగం వారు కంప్యూటర్ సైన్స్ ఇండియా ఆధ్వర్యంలో "ది ఏసేన్షియల్స్ అఫ్ ఫ్రంట్ ఎండ్ వెబ్ డెవలప్మెంట్"అనే అంశం పై వర్కుషాప్‌ని నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి యూఐ, యూఎక్స్ డెవలపర్ వంగ శ్రీకాంత్ రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెబ్ డెవలప్‌మెంట్ నిర్మాణాత్మక వెబ్ పేజీలను రూపొందించడం, ఇంటరాక్టివ్ వెబ్‌సైట్‌లను సృష్టించడం,మొబైల్‌లో స్నేహపూర్వక లేఅవుట్‌లను రూపొందించడం, ఫ్రంట్ ఎండ్ ఫ్రేమ్ వర్క్‌ను అన్వేషించడం, వంటి ఎన్నో అంశాలను విద్యార్థులకు అర్థమయే రీతిలో వివరించారు. అనంతరం కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లా డుతూ ఇలాంటి వర్కుషాప్స్ వల్ల విద్యార్థుల్లో దాగివున్నఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. తద్వారా ప్రాం గణ నియామకాల్లో సులభంగా రాణించగలరని పేర్కొన్నారు.కళాశాల డైరెక్టర్ డా.ఎ.మోహన్ మాట్లాడుతూ వర్కుషాప్స్ వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, వీటివల్ల విద్యార్థుల్లో కోడింగ్ పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. దాని ద్వారా వెబ్ పేజీలను సొంతంగా డిజైన్ చేయవచ్చని పేర్కొన్నారు. తద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపర్చు కోవచ్చని తెలిపారు. ఈ వర్కుషాప్స్ కేవలం కంప్యూటర్ సైన్స్ విభాగం వారికె కాక ఇతర విభాగాల వారికి కూడా ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుత వర్కుషాపు వారు కాక ఇతర విభాగాల వారు ఆసక్తితో పాల్గొన్నారని తెలిపారు. ఆరు రోజుల కాలంలో నిర్వహించే ఇలాంటి వర్కుషాప్స్‌కు అధిక సంఖ్యలో ఇతర విభాగాల విద్యార్థులు కూడా పాల్గొని ఇలాంటి సదవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటారని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్ లోకనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా తమ సొంత వెబ్ పేజీలను తయారు చేసారు. ఇలాంటి వర్కుషాప్స్ ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ఇటువంటివే మరిన్ని వర్కుషాప్స్ నిర్వహించాలని విద్యార్థులు కళాశాల యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె. నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా. ఏ మోహన్, ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకనాథం, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. రాము, కార్యక్రమ సమన్వయకర్త శ్రీమతి రేవతి, సునీల్ కళాశాల విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం పదిమంది పేదల కడుపు నింపుతుంది..



- డాక్టర్.వినయ్ కుమార్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అన్నదానం పదిమంది పేదల కడుపు నింపుతుందని డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. ఆదివారం అమావాస్య పురస్కరించుకుని శ్రీ సాయిగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో.. రంగారెడ్డినగర్ డివిజన్,పంచశీల కాలనీలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని చేపడుతున్న ఉత్సవ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఉత్సవ కమిటీ చైర్మెన్ మోతే రాజేశ్వర్, రవితేజ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కమిటీ కార్యనిర్వాహకులు జింకల వెంకటేష్ ముదిరాజ్ లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అత్యధికంగా పేద ప్రజలు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు అత్యధికంగా ఉంటారని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానాలు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా కమిటీ సభ్యులతో కలిసి పలు సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు బివి. సూర్యనారాయణ గురుస్వామి, బాషయ్య, శంకర్ నాయక్, అనిల్ కుమార్, సంజీవ్ పాల్గొన్నారు.

మానవసేవే - మాధవ సేవ



- సేవ్ ఎ లైఫ్ సంస్థ అధ్యక్షుడు రాణా ప్రతాప్ సూరగన

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మానవసేవే - మాధవ సేవ అని సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యుమానిటీ) సంస్థ అధ్యక్షుడు రాణా ప్రతాప్ సూరగన అన్నారు. కార్తీకమాసం సందర్భంగా సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యుమానిటీ) సంస్థ ఆధ్వర్యంలో పేదలకు, అనాథలకు, వికలాంగులకు, వృద్ధులకు బ్లాంకెట్స్ ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో పేదలకు సాయం చేయడం మాధవసేవ చేసినంత తృప్తిగానూ, మనస్సుకు శాంతిగానూ ఉంటుందన్నారు. సహృదయులు ఎవరైనా ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాల్లో భాగం పంచుకొని తోటి వారికి సాయం చేస్తే మాధవుడికి సేవ చేసినట్టే అని కూడా రాణా ప్రతాప్ అన్నారు. ప్రతి సంవత్సరం చలికాలంలో ఇస్తున్నట్టే ఈ సంవత్సరం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణ చంద్రరావు కుకునూరి, శంకరరావు పెదసింగు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప కన్సల్టెన్సీ నాలుగో వార్షికోత్సవ వేడుకలు..



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఉప్పల్ ప్రాంతంలో గల అబిత ఫౌండేషన్ అనాధా శ్రమంలో అయ్యప్ప కన్సల్టెన్సీ (టాక్స్ కన్సల్టెంట్) నాలుగో వార్షికోత్సవ వేడుకలు వ్యవస్థాపకులు మణికంఠ ఆధ్వర్యంలో అనాధ చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం అనా ధ చిన్నారులకు ఆయన అన్నదానం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | డిసెంబర్ 02, 2024 | www.navatelangana.com

విశ్వవిద్యాలయం పేరు మార్పుపై సీఎం పునరాలోచించాలి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



నగరంలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో మాట్లాడారని ఈ విషయంపై సీఎం పునరాలోచించాలని ప్రజాఏక్త పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గౌలిగూడలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 4వ తేదీన మాజీ సీఎం రోశయ్య వర్ధంతి సభకు రానున్నారని వైశ్య ప్రముఖులు సీఎం రేవంత్ రెడ్డికి పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై ఆయన పునరాలోచించేలా విజ్ఞప్తి చేయాలని పలువురిని కోరారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును యాదవిధిగా కొనసాగించే విధంగా ఒప్పించాలనీ కోరారు.

ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి

నవతెలంగాణ-ధూల్‌పేట్



నిత్యం రద్దీగా ఉండే పురాణ పూల్ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణను గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మీ పర్యవేక్షించారు. ప్రధానంగా వీక్ ఎండ్ అయిన శని, అదివారాల్లో ఎక్కువగా రద్దీ ఉంటుంద., దీంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారిస్తున్నారు. పురాణ పూల్ బ్రిడ్జిపై, జియాగుడా మూసి బైపాస్ రోడ్, కార్వాన్, వెళ్ళే వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. అన్ని మార్గాల నుంచి వచ్చే వాహనాలకు ఈ చౌరస్తా యే కేంద్ర బిందువు అన్నారు. దీంతో ప్రతి రోజు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సిబ్బందితో నియంత్రిస్తున్నమని తెలిపారు.

ప్రపంచ పర్యావరణ సంస్థకు ఉత్తమ ఎన్జీవో సేవా పురస్కారం



పురస్కారాన్ని అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బిక్కీ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని టీ-హబ్‌లో జాతీయ స్థాయి అవార్డుల ప్రధాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గత 12 ఏండ్లుగా పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తున్న ప్రపంచ పర్యావరణ సంస్థను జాతీయ స్థాయి ఉత్తమ ఎన్జీవో సంస్థ గుర్తించి టీ-హబ్‌లో బిక్కీ సంస్థ వారు జాతీయ స్థాయి ఉత్తమ ఎన్జీవో అవార్డును ప్రపంచ పర్యావరణ సంస్థకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్. భద్రతో పాటు సంస్థ కార్యవర్గ సభ్యులు, సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్, చెల్లూరి శ్రీనివాస్, శివదాసు, గోపాల్ నాయుడు, ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ బృందం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యంపై ప్రజలు, విద్యార్థులను చైతన్యవంతులను చేస్తూ కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు.

నాణ్యమైన విద్యుత్ అందించడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉంది



- టీజీఎస్పీడీసీఎల్ మెట్రో సెంట్రల్ జోన్ సీజీఎం చక్రపాణి

నవతెలంగాణ-ముషీరాబాద్

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాత్ర ఎంతో ఉందని టీజీఎస్పీడీసీఎల్ మెట్రో సెంట్రల్ జోన్ సీజీఎం చక్రపాణి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ముషీరాబాద్ ఏఈ బి.శాంతారావు పదవీ విరమణ ఆత్మీక వీడుకోల సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీజీఎం చక్రపాణి మాట్లాడుతూ.. అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు సంస్థలో, ప్రజల్లో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. సంస్థలో 36 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని పదవీ విరమణ చేసిన శాంతా రావును భవిష్యత్తు జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సంస్థ సెంట్రల్ సర్కిల్ ఎస్ఈ వెంకన్న మాట్లాడుతూ.. పూరి గుడిసె నుంచి భవనాల వరకు ఇందరి ఇండ్లలో వెలుగును నింపె సంస్థ విద్యుత్ సంస్థని అన్నారు. ఈ సందర్భంగా బి.శాంతారావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అజామాబాద్ డీఈ కమాల్కుమర్, ఏడీలు వినోద్ కుమార్, శ్రీనివాస్, శీనయ్య, 1104 విద్యుత్ ఉద్యోగుల యూనియన్ పీ.ప్రవీణ్ కుమార్, కార్యదర్శి డీ.ఎం ప్రభాకర్, రీజినల్ ప్రెసిడెంట్ జంజి రెడ్డి, కృష్ణ మూర్తి తదితరలు పాల్గొన్నారు. ఉద్యోగులు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

నాంపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో 2కే రన్



- విద్యార్థులకు వ్యాసరచన పోటీలు
- నాంపల్లి మండల విద్యాశాఖ అధికారులు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ ప్రభుత్వం-విద్యాశాఖ

ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలులో భాగంగా ఆదివారం గన్ ఫౌండ్రిలోని ఆలియా ప్రభుత్వ మోడల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆవరణలో నాంపల్లి మండల వనరుల కేంద్రంలో ఎడ్యుకేషన్ డే సందర్భంగా డిప్యూటీ ఈఓ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి డాక్టర్ జీవి గుప్తాల ఆధ్వర్యంలో విద్యార్థులకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పునరుత్పాదక-శక్తి వనరులు అంశంపై మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ పాఠశాల నుంచి 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కార్మికులందరికీ కనీస వేతనాలు పెంచాలి

- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ)
- రాష్ట్ర కార్యదర్శి కే.సూర్యం



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల అందరికీ కనీస వేతనాలు పెంచాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) రాష్ట్ర కార్యదర్శి కే.సూర్యం డిమాండ్ చేశారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు వీ.కృష్ణ అధ్యక్షతన విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కే.సూర్యం మాట్లాడుతూ.. రాష్ట్రంలోనీ వివిధ రంగాలలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపైన సుదీర్ఘంగా చర్చించింది. అనేక ఆశలతో, ఆకాంక్షలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మిక వర్గం ఓటు వేశారని, అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పెడచెవిన పెట్టిందని విమర్శించారు. ఇంతవరకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిని నియమించకపోవడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మికుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని పేర్కొన్నారు. రాబోయే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ కేంద్రంలో తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలని, రాష్ట్రంలో లేబర్ కోడ్ల అమలును తిరస్కరించాలని కోరారు. కార్మిక శాఖలో వివిధ జిల్లాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ లేబర్ కమిషనర్ పోస్టులను తక్షణమే భర్త చేయాలని, కేజీబీవీ, గ్రామపంచాయతీ, కాంట్రాక్ట్ అవుట్ సోర్స్ ఉద్యోగులకు, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలను పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల జీవన భృతిని అందరికీ అమలు చేయాలని, కటాఫ్ తేదీని ఎత్తివేయాలని కోరారు. ఆటో అండ్ మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మీటర్ చార్జీలను పెంచాలని, ఆటో కార్మికుల సమ్మెకు టియూసీఐ రాష్ట్ర కమిటీ మద్దతు తెలుపుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాలలో కార్మిక వర్గానికి సంబంధించిన ఉద్యోగ భద్రత రక్షణకు సంబంధించిన నిర్ణయాలను ప్రకటించాలని పీయూసీ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎల్ పద్మ ఎం.హన్మేశ్, నరేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కె.రాజన్న, జి.రామయ్య, సి.వెంకటేష్‌లతో పాటు కార్యవర్గ సభ్యులు వీ.ప్రవీణ్, అరుణ్ కుమార్, యాకుబ్ షా వలి, ముత్తన్న, సత్యక్క కిరణ్, రాజేశ్వర్, వెంకటి, సుధాకర్, రవి, సూర్యం హనుమంతు, దేవదానం పాల్గొన్నారు.

పేట్లబుర్జు ప్రసూతి ఆస్పత్రిలో ఇన్‌ఫెర్టిలిటీ

- నేడు ప్రారంభించనున్న మంత్రి దామోదర రాజనరసింహ

నవతెలంగాణ-ధూల్‌పేట్



ఎన్నో ఏండ్లుగా సంతానం కాలేదని బాధపడుతున్నారా.. సంతానం కోసం ఎదురు చూస్తూ ప్రయివేట్ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు.. లక్షల్లో డబ్బులు ఖర్చు చేస్తున్నా వారు కొందరైతే.. డబ్బులు అప్పులు చేసి మరీ కొందరు.. డబ్బులు ఖర్చు పెట్టుకోక ఇబ్బందులకు గురవుతు సాధారణంగా వైద్యుల సలహాలను పొందుతున్నా వారు కొందరు. ఇలాంటి అందరికీ ఎలాంటి ఖర్చు లేకుండా నిష్ణాతులైన వైద్యులచే ఇన్‌ఫెర్టిలిటీ (సంతాన సాఫల్య) వైద్య సేవలు రాష్ట్ర ప్రభుత్వం పెట్లబుర్జ్ ఆధునిక ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆ సేవలను అధికారికంగా ఈ నెల 2వ తేదీ సోమవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పాల్గొని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజినీ మాట్లాడుతూ.. సంతానం లేని దంపతులకు ఆస్పత్రిలో ఇన్ విట్రో ఫెర్టిలైజే షన్(ఐవీఎఫ్) చికిత్సలు అందిస్తామన్నారు. అందుకు కావాలసిన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సంతానం కానీ వారు, ఆలస్యమైనా చింతించక, డబ్బులు వెచ్చించక వైద్యుల, సలహా సూచనలతో చికిత్సలు పొందవచ్చన్నారు. ఇన్‌ఫెర్టిలిటీ సేవల కోసం ప్రత్యేక ఆధునిక ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సంతానం లేని దంపతులకు ముందుగా పరీక్షలు చేస్తారని, ముందుగా మందులు ఇచ్చి సంతానం కోసం ప్రయత్నాలు చేస్తారని చెప్పారు. భార్య భర్తలో ఎవరిలో లోపం ఉంటే వారికి మందులతో నయం చేసే ప్రయత్నాలు చేస్తామన్నారు. అండాలను అభివృద్ధి చేయడం, వీర్యకణాలను పరిపుష్టి చేయడం వంటి చికిత్స పద్ధతులు అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. పైసా ఖర్చు లేకుండానే ఈ సేవలు పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందని వివరించారు. మహిళలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అక్రమంగా తిరుగుతున్న ఆటోలను నిషేధించాలి



- రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

హైదరాబాద్ నగరంలో అక్రమంగా తిరుగుతున్న ఇతర జిల్లాల ఆటోలను నిషేదించాలని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోద మల్లేష్ గౌడ్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం ఆదివారం రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ గ్రేటర్ అధ్యక్షులు శబంకర్ దయానంద్, కోశాధికారి ఈ.నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆటో డ్రైవర్ల అభివృద్ధి కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని, అర్హత కలిగిన ఆటో డ్రైవర్లందరికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, ఓలా, రాపిడో, ఊబర్ టూ వీలర్‌లను రద్దు చేయాలని, ఆటో రిక్షా ఇన్సురెన్స్ తగ్గించాలని కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన కమీషనర్ త్వరలోనే అన్ని ఆటో సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఘనంగా ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్‌డ్ డెంటిస్ట్ 13వ వార్షికోత్సవం

- సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ సునీల్ కుమార్




నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్‌డ్ డెంటిస్ట్రీ (ఎఐఎడి) సొసైటీ వారి 13వ వార్షిక సన్మానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 700కు పైగా ప్రతినిధులు హాజరై ఎఐఎడి అనుబంధ ప్రాంతీయ డెంటల్ చారిటబుల్ హాస్పిటల్స్‌లో సేవలందించిన డెంటిస్టుల కృషిని గుర్తిస్తూ వారిని సన్మానించారు. ప్రాంతీయ డెంటల్ హాస్పిటల్స్‌లో పేదలు, అవసరమైన వారికోసం సేవలు అందించిన



ప్రత్యేకత కలిగిన డెంటిస్టులకు ఫెలోషిప్ అవార్డులు అందజేయడం ఈ కార్యక్రమం ముఖ్యాంశంగా నిలిచింది. సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ సునీల్ కుమార్ కోతావార్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది దేశం నలుమూలల నుంచి అర్హత గల డెంటిస్టులు మా ప్రాంతీయ హాస్పిటల్స్‌లో చేరి పేషెంట్లకు సేవలు అందించడమే కాకుండా, ఆధునిక డెంటల్ పరికరాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ డెంటల్ సౌకర్యాలను అనుభవిస్తారని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ డి.ఎన్. స్వామి, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు, ప్రతి డెంటిస్టు కూడా తాజా సాంకేతికతలు ఆధునిక క్లినికల్ నైపుణ్యాల్లో నిపుణత కలిగి ఉండటం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రత్యేక అతిథులు డాక్టర్ ఎం. ప్రతాప్ కుమార్ మిడ్స్ ప్రిన్సిపల్, నిజామాబాద్, డాక్టర్ చలపతి రావు, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యక్రమాన్ని అలంకరించారు. డాక్టర్ రాకేష్ మొహదే, డాక్టర్ అవినాష్ క్షర్, డాక్టర్ అనిల్ కుమార్, కె.డాక్టర్ బాల సునీల్ కుమార్, డాక్టర్ సత్యనారాయణ నాయుడు వంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమానికి ముగింపుగా, ఓరల్, మ్యాక్సిలోఫేషియల్ సర్జన్ డాక్టర్ నవీన్ కొక్కుల ధన్యవాదాలు తెలిపారు. ఎఐఎడి సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం డెంటల్ ఫీల్డ్ అభివృద్ధి చేయడమే కాకుండా, అండర్‌సర్వ్డ్ కమ్యూనిటీలను శ్రేయోభివృద్ధి చేయడం పట్ల కట్టుబాటును ప్రదర్శించింది.

విద్యార్థులకు ఫీజులు బకాయిలు చెల్లించాలి



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

16 లక్షల 75 వేలమంది విద్యార్థులకు ఫీజులు బకాయిలు చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో విద్యార్థి సంఘం కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. గత నాలుగు నెలలుగా విద్యార్థులు రోడ్లమీదకి వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది. కానీ విద్యార్థులు అంటే పట్టించుకోవడం లేదు. తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరించారు. గతంలో స్కాలర్‌షిప్‌లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి పునఃప్రారంభం చేసాము. కానీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు. ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవధికంగా బంద్ చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11నెలలు నడుస్తున్న ఇంతవరకు బకాయిలు చెల్లించడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు. ఈ 11 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులు 80వేల కోట్లతే ఆదాయం ఏంటంటే ఒక లక్ష కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు. ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్య చదువుకు రాకూడదనే అసూయతో కొందరు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి లేనిపోని సాకులు చెబుతూ ఈ స్కీమును నీరుగార్చి వెయ్యాలని కుట్ర చేస్తున్నారు. ఈ స్కీము జోలికొస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజుల బకాయిలు 4వేల కోట్లు తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో వేముల రామకృష్ణ, సి.రాజేందర్, రామకోటి, నందా గోపాల్, రవికుమార్ యాదవ్, ఉదయ్ నేత, ఆశిష్ గౌడ్, నిరంజన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిగ్ ఇంపాక్ట్ అవార్డ్స్ ప్రధానోత్సవం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



ప్రముఖ రేడియో నెట్‌వర్క్‌లలో ఒకటైన బిగ్‌ఎఫ్ఎం తొలి ఎడిషన్ బిగ్ ఇంపాక్ట్ అవార్డ్స్ హైదరాబాద్-24 వేడుకను నగరంలో ఘనంగా నిర్వహించినట్లు బిగ్ ఎఫ్ఎం సీఓఓ సునీల్ కుమారన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీఎంజే జ్యువెల్స్ డైమండ్స్ అండ్ గోల్డ్, ఏ2ఏ హోమ్‌ల్యాండ్ (గ్లోబల్ హోమ్స్, హైట్స్ ఎల్ఎల్‌పి) స్పాన్సర్ చేసిన ఈ కార్యక్రమంలో బాలీవుడ్ నటి అమీషా పటేల్, నటుడు సుధీర్ బాబు పాల్గొని, విజేతలకు ప్రతిష్టాత్మకమైన బిగ్ ఇంపాక్ట్ ట్రోఫీలను అందజేసినట్లు తెలిపారు. ఘనమైన చరిత్ర, సంస్కృతికి పేరుగాంచిన హైదరాబాద్ నగరం కొత్త ఆలోచనలకు, వ్యాపారాలకు కేంద్రంగా మారుతోందన్నారు. ఆహారం, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ, ఆరోగ్యం, విద్య, జీవనశైలి (లైఫ్ స్టయిల్) వంటి రంగాలలో వైవిధ్యం చూపుతున్న వ్యక్తులను బిగ్ ఇంపాక్ట్ అవార్డులతో సత్కరించినట్లు తెలిపారు.

కార్పొరేట్ దోపిడీదారుల కోసమే బ్యాంకుల ప్రయివేటీకరణ

- ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా బ్యాంకు మహిళా ఉద్యోగులు ప్రతిఘటించాలి
- అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దోపిడీదారుల కోసమే మోదీ ప్రభుత్వం బ్యాంకుల ప్రయివేటీకరణ చేస్తుందని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం (ఏఐబీఈఏ) జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు ఆరోపించారు. దేశం అభివృద్ధి, పురోగతికి ఊతమివ్వడానికి కీలకమైన పాత్ర పోషించేది ప్రభుత్వ రంగ బ్యాంకులేనని గుర్తు చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్‌ను మరింత బలోపేతం చేయడానికి బదులుగా ప్రయివేటీకరిస్తే సామాన్య ప్రజల పొదుపు దోపిడీకి గురవడంతోపాటు బ్యాంకు ఉద్యోగుల భద్రతకు పెను ముప్పుగా మారుతుందన్నారు. ఆదివారం నారాయణగూడలోని తాజ్ మహల్ హోటల్‌లో ఇండియన్ బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీ అండ్ టీఎస్) ఆధ్వర్యంలో బ్యాంకు మహిళా ఉద్యోగుల సదస్సు అసోసియేషన్ మహిళా విభాగం కన్వీనర్ జి.పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో బి.ఎస్.రాంబాబుతో పాటు ఇండియన్ బ్యాంకు ఫీల్డ్ జనరల్ మేనేజర్ జి.రాజేశ్వర రెడ్డి, ప్రముఖ కాన్సర్ వైద్య నిపుణురాలు డా.మౌనిక బోపన్న, ప్రముఖ పాత్రికేయురాలు అజిత కాట్రగడ్డ, ఇండియన్ బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీ, టీఎస్) చైర్మెన్ కె.రాధాకృష్ణ, అధ్యక్షులు ఎం.ఎస్.కుమార్, ప్రధాన కార్యదర్శి పి.వి.కృష్ణరావు తదితరులు వేదికపై ఆసీనులైనారు. బి.ఎస్.రాంబాబు ఈ సదస్సును ప్రారంభించి మాట్లాడారు. దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటానికి బ్యాంకుల జాతీయకరణ చేపట్టాలని దేశ వ్యాప్తంగా ఏఐబీఈఏ చేసిన అనేక పోరాటాల ఫలితంగానే ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయకరణ చేపట్టిందని, నాటి నుండి నేటి వరకు బ్యాంకింగ్ రంగం దేశ అభివృద్ధికి ఆర్థిక వెన్నెముకగా మరి ఆర్థిక వ్యవస్థలో, అభివృద్ధికి వనరులను పెంపొందించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తూ బ్యాంకులో జమ చేసిన సామాన్య ప్రజల పొదుపును కాపాడుతున్నాయన్నారు. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయకరణ చేపట్టినప్పుడు జనసంఘ్, ఆర్ఎస్ఎస్‌లు తీవ్రంగా వ్యతిరేకించాయని, ఇప్పుడు వాటి విధానాలనే బీజేపీ అనుసరిస్తూ బ్యాంకుల ప్రయివేటీకరణ చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రయివేటీకరణ వల్ల ప్రజా సొమ్ము లూటీ జరిగే ప్రమాదంతో పాటు బ్యాంకు ఉద్యోగుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని, భవిష్యత్తులో పెన్షన్ విధానం కనుమరుగవుతుందని తెలిపారు. నష్టాల్లో కూరుకున్న ప్రభుత్వ రంగ బ్యాంకులను లాభాల్లో తెచ్చిన ఘనత బ్యాంకు ఉద్యోగులదేనన్నారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ బ్యాంకులను కేంద్ర ప్రభుత్వంప్రయివేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు. ప్రజా సొమ్ము భద్రత, ఉద్యోగ భద్రత కోసం మోదీ ప్రభుత్వ ప్రయివేటీకరణ ప్రయత్నాలను ఓడించడానికి, ప్రభుత్వ రంగ బ్యాంకులను రక్షించడానికి బ్యాంకు ఉద్యోగులు బలమైన పోరాటానికి సిద్ధం కావాలని ఆయన కోరారు. అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 48 శాతం మహిళా ఉద్యోగులున్నారని, బ్యాంకు ఉద్యోగులలో సగభాగమైన మహిళా ఉద్యోగులు బ్యాంకుల ప్రయివేటీకరణను తీవ్రంగా ప్రతిఘటించాలని, అలాగే విస్తృతమైన పోరాటాలు నిర్వహించాలని బి.ఎస్.రాంబాబు పిలుపునిచ్చారు. అనంతరం జి.రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులందరి సమ్మతితో అత్యున్నత నైతికతకు అనుగుణంగా ఇండియన్ బ్యాంకు తన వ్యాపారాన్ని నిర్వహిస్తూ లాభాల్లో నడుస్తుందని తెలిపారు. పని ప్రదేశంలో వివక్ష, లైంగిక వేధింపులకు గురైన కొన్ని సంఘటనలు తన దృష్టికి ఇండియన్ బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ తీసుకొచ్చిందని, ఇలాంటి సంఘటనలు జరగకుండా ఇండియన్ బ్యాంకు యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందని జి.రాజేశ్వరరెడ్డి తెలిపారు.

డ్రయినేజీ సమస్య పరిష్కరించాలి

- టీడీపీ రాష్ట్ర వాణిజ్య శాఖ సెక్రటరీ కేడి దినేష్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



గోషామహల్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌లోని ప్రతి గల్లీలో డ్రయినేజీలు పైప్ లైన్లు నూతనవి ఏర్పాటు చేయాలని టీడీపీ రాష్ట్ర వాణిజ్య శాఖ సెక్రటరీ కేడి దినేష్ అన్నారు. ఆదివారం జాంబాగ్‌లోని పూల మార్కెట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు డ్రయినేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో డ్రయినేజీలు పొంగిపోతున్నాయని తెలిపారు. ఎన్నో సంవత్సరాలు నుంచి ప్రతి గల్లీలో మెయిన్ రోడ్‌లలో డ్రయినేజీ పొంగిపోయి తాగే నీళ్ల కలుషితం అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్య వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. చిన్న వర్షం వచ్చిన డ్రయినేజీలు నిండి పోతూనే ఉంటుందని తెలిపారు. ఈ సమస్యపై జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. డ్రయినేజీల సమస్య పరిష్కరించకుంటే గోషామాల్ సర్కిల్-14 జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున టీడీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

‘రెన్యువబుల్ ఎనర్జీ రిసోర్సెస్’పై వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో ఉన్న విద్యార్థులకు ఆదివారం ‘రెన్యువబుల్ ఎనర్జీ రిసోర్సెస్’ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతి మండలంలోనూ ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను అందజేశారు. మండలాల వారీగా బహుమతులు పొందిన విద్యార్థులు నేడు నిర్వహించనున్న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. ఈ పోటీలు మల్కాజిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించనున్నారు. ఆయా విద్యార్థులు మధ్యాహ్నం 1:30 గంటల వరకు రిపోర్ట్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయకుమారి తెలిపారు.

కొనసాగుతున్న ‘ప్రజాపాలన-కళాయాత్ర’

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024”లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ‘తెలంగాణ సాంస్కతిక సారథి కళాకారుల 2 బందాలు “ప్రజా పాలన కళాయాత్ర” ఆదివారం నిర్వహించినారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ మండలం పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, సూరారం జీహెచ్ఎంసీ పరిసర ప్రాంతాలు, కీసర మండలం నాగారం మున్సిపాల్టీ బోగారం, రాంపల్లి దాయార, గోధుమ కుంట పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు బాలాచారి, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో సీనియర్ అసిస్టెంట్‌లుగా అయిదుగురికి ఉద్యోగోన్నతి

- ఆర్జేడీ, డీఈవోలకు కృతజ్ఞతలు తెలిపిన టీఎన్జీవోస్ నాయకులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ జిల్లా విద్యాశాఖలో అయిదుగురు జూనియర్ అసిస్టెంట్‌లకు సీనియర్ అసిస్టెంట్‌లుగా ఉద్యోగోన్నతి లభించింది. ఇందులో జూనియర్ అసిస్టెంట్‌లు స్వాతి(డీపీవో ఎస్ఎస్ హైదరాబాద్), కుమారి లావణ్య (డీఈవో కార్యాలయం హైదరాబాద్) రఫీక్, ఇసాక్ ఖాన్, రామేశ్వర్‌లను వికారాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్‌లుగా నియమించారు. సీనియర్ అసిస్టెంట్ సురేష్‌ను జీజీహెచ్ఎస్ మహబూబియాకు బదిలీ చేశారు. ఈ పదోన్నతి ఫైల్‌ను ఆర్జేడీ ఆఫీస్ ఏడీ లక్ష్మిపతి రెడ్డి, సూపరిటెండెంట్ మల్లిఖార్జున్, సీనియర్ అసిస్టెంట్ అశ్విని డీఈవో ఆర్.రోహిణి, ఏడీ శ్రీనివాస్ రెడ్డి, సూపరిటెండెంట్ రాజ్‌కుమార్, సీ.అసిస్టెంట్ ఖాజా సోహెల్ అహ్మద్ ద్వారా ఆర్జేడీ విజయలక్ష్మికి పంపగా ఆమె ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో ఆర్జేడీ విజయలక్ష్మి, డీఈవో ఆర్ రోహిణీలకు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కారించారు. తమకు ఉద్యోగోన్నతులు లభించడంలో కృషి చేసిన జిల్లా అధికారులతో పాటు టీఎన్జీవోస్ నాయకులు, ఉద్యోగులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేటెడ్ ప్రెసిడెంట్ డేవిడ్, వైస్ ప్రెసిడెంట్ రుగేష్, జేసీ ముక్తాధర్, పబ్లిక్ సెక్రటరీ ఫెర్రోస్ అహ్మద్, ఈసీ ప్రియాదేవ్, ముజాహిద్, కార్యవర్గంతో పాటు అసిస్టెంట్ మల్లిఖార్జున్ జి.రాజ్‌కుమార్, సుగుణ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శ్రీకాంత్, యోగి, రాణి, శ్రీధర్, శ్రీనివాస్, సంతోష్, వెంకటేష్, లక్ష్మిపతి, లావణ్య, మీర్జా, సురేష్, శివకుమార్, పరమేష్, మధు, దామోదర్, ఐజాజ్ పాల్గొన్నారు.

టీచర్ల నియామక ప్రక్రియలో పొరపాట్లు ఉద్దేశపూర్వకంగా జరగలేదు



- శాఖపరమైన చర్యలకు ముందు వారి సేవలు గుర్తించాలి : టీపీసీసీ అధికార ప్రతినిధి, పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నాయకుల కేశవరావులకు విజ్ఞప్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

డీఎస్సీ-2024 హైదరాబాద్‌లో చేపట్టిన నియామక ప్రక్రియలో ఖాళీలకు సంబంధించి సరైన సమాచారం ఇవ్వలేదనీ, కౌన్సెలింగ్‌లో అవకతవకలు జరిగాయని ఆరుగురు డిప్యూటీ ఐవోఎస్‌లు, ఒక డిప్యూటీ ఈవోపై శాఖపరమైన చర్యల నేపథ్యంలో.. నియామక ప్రక్రియలో జరిగిన పొరపాట్లు ఉద్దేశ్యపూర్వకంగా లేదా ప్రత్యేక ఆసక్తితో జరగలేదనీ ఆదివారం టీపీసీసీ అధికార ప్రతినిధి, పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేశవ రావుని కలిసి పరిస్థితిని వివరించారు. వాస్తవానికి మండలాల నుంచి డీఈవో కార్యాలయానికి పంపిన జాబితాలు తిరిగి పున:పరిశీలించే సమయం లేకపోవడం వల్లే ఈ పొరపాటు జరిగిందని ఆయన వారి దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులపై చర్యలు చేపట్టే విషయంలో.. ఇప్పటి వరకు సంబంధిత అధికారులు చేసిన సేవలను గుర్తించి.. అందుకు అనుగుణంగా స్పందించాలని హర్షవర్ధన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో మంత్రితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేశవరావు పూర్తిగా అర్థం చేసుకొని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్‌తో మాట్లాడతానని మంత్రి వారికి హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. అదేసమయంలో విధుల్లో నిర్లక్ష్యంగా చేయకూడదని సంబంధిత అధికారులను మంత్రి వారించినట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్‌లు శ్రవణ్, మైనంపాటి, కొణతం చక్రా రెడ్డి, హెచ్ఎంల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లిహిల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చిలకలగూడ దూదిబావి పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో ఆదివారం పుష్పగిరి కంటి ఆస్పత్రి, మా ఈఎన్‌టీ ఆస్పత్రి డాక్టర్లు బస్తీ ప్రజలకు కంటి, చెవ్వు, గొంతు, ముక్కు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి కంటి పరీక్షలు చేయగా.. ఇతర పరీక్షలతో కలిపి మొత్తం 350 మందికి పరీక్షలు చేశారు. ఈ ఉచిత శిబిరాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ప్రెసిడెంట్ బాలకోటి రెడ్డి, ప్రాజెక్ట్ ఇంచార్జ్ రాజా కృష్ణ, మెంబర్ ఎన్ఎవీ సాగర్, క్యాంప్ ఇంచార్జి పుష్పగిరి ఆస్పత్రి అరుణ్, మా ఆస్పత్రి ఈఎన్‌టీ ఇంచార్జి మధుకర్, డాక్టర్ అక్షిత్, బస్తీ కమిటీ నాయకులు మల్లేష్, నర్సింహా, కుమార్ మాదిగ, మల్లేష్ సోమయ్య పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకోటి రెడ్డి మాట్లాడుతూ బస్తీ ప్రజల కంటి, ఇతర పరీక్షలు నిర్వహించి.. కండ్లద్దాలు అందించడతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్స్ చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బస్తీ నాయకులకు ధన్యవాదములు తెలిపారు. రాజా కృష్ణ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని బస్తీ వాసులు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. సాగర్ మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమైన చూపు, వినికిడి సమస్యలను దూరం చేయడయే క్యాంప్ ఉదేశ్యమన్నారు. చాలా మందికి కంటి అద్దాలతో పాటు ఆపరేషన్లు సిఫారసు చేశారని ఆయన తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారికి కంటి మందులు ఇచ్చారని చెప్పారు. అనంతరం పాఠశాల తరుపున రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, పుష్పగిరి, మా కంటి ఆస్పత్రి, బస్తీ నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు.

విద్యార్థులు సమాజసేవలో భాగం కావాలి : డాక్టర్ చల్లా మాధురి



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులు సమాజసేవలో భాగం కావాలని డాక్టర్ చల్లా మాధురి సూచించారు. హైదరాబాద్ గన్ ఫౌండ్రిలోని ఆల్ సెయింట్స్ ఉన్నత పాఠశాల 169వ వార్షికోత్సవ వేడుకల్లో చల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో ప్రతిభను, నిబద్ధతను చాటాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు కుటుంబ విలువలు, పర్యావరణ పరిరక్షణ గురించి నాటకాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ చల్లా మాధురితో పాటు లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జాన్ కలరికల్, ఏఎస్ఓబీఏ ప్రతినిధి, ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విన్సెంట్ మెక్ డోన్నా, పాఠశాల యాజమాన్యం, కో-ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీఓ 317ను సవరణ చేసి

బాధితులందరికీ న్యాయం చేయాలి : టీయూటీఎఫ్



రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) రాష్ట్ర అధ్యక్షులు



లచ్చుమల్ల వెంకన్న (యల్. వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీవో 317ను సవరణ చేసి బాధితులందరికీ న్యాయం చేయాలని టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న డిమాండ్ చేశారు. జీఓ 317లోని నిబంధనలకు అనుగుణంగా ఉన్న భార్యాభర్తలు, ప్రాధాన్యత కేటగిరీలు, పరస్పర బదిలీలు మాత్రమే చేయాలని నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీఓ 243, 244, 245 జారీ చేసి స్థానికతను పక్కన పెట్టడం పట్ల తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) అసంతప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జీఓ 317లోని అసంబద్ధమైన నిబంధనల కారణంగా దాదాపు 16 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం వాటిల్లిందనీ, వాటిని సవరించి వారికి న్యాయం చేయాలని మూడేండ్లుగా పోరాడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంలో బాధితులందరికీ న్యాయం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక 317 జీఓను రద్దు చేస్తామనే మాటను మరిచి క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి కాలయాపన చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పాక్షికంగా అమలు చేసిన వాటినే కొత్తగా చేస్తున్నట్టు చూపుతూ 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులను మరోసారి మోసం చేయడాన్ని టీయూటీఎఫ్ రాష్ట్ర శాఖ ఖండిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తూ బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.

సూచనలు ఇలా..

1.జీఓ 317ను సవరించి స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వారి సొంత జిల్లాలు, జోనల్‌కు సూపర్ న్యూమరీ పోస్టులు సష్టించి వెంటనే బదిలీ చేయాలి.

2.భార్య భర్తల బదిలీల్లో జిల్లా, జోనల్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగంతో సంబంధం లేకుండా వారు కోరుకున్న జిల్లా జోనల్‌లో ఖాళీలతో సంబంధం లేకుండా సూపర్ న్యూమరీ పోస్టులు సష్టించి అందరికీ ఒకేసారి బదిలీలకు అవకాశం కల్పించాలి.

3.జీఓ 317 భాధితుల్లో పరస్పర జిల్లా, జోనల్ బదిలీ కోరుకున్న వారికి సర్వీస్ రక్షణ కల్పిస్తూ అవకాశం కల్పించాలి.

4.317 జీఓతో సంబంధం లేకుండా ఎవరైనా ఉద్యోగ, ఉపాధ్యాయులు పరస్పర జిల్లా, జోనల్ బదిలీ అయ్యే విధంగా అందరికీ అవకాశం కల్పించాలి.

తొలిసారి పాదాలకు ప్రత్యేక ఆస్పత్రి

- పాదాల సంరక్షణలో విప్లవాత్మకం.. ద ఫుట్ డాక్టర్

నవతెలంగాణ-సిటీబ్యూరో



దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ నగరంలో పాదాల సంరక్షణ కోసం ప్రత్యేకించిన ఒక ఆస్పత్రి.. ద ఫుట్ డాక్టర్ పాదాల సంరక్షణ స్వరూపాన్నే మార్చేసేందుకు సిద్ధమైంది. కిమ్స్ హాస్పిటల్స్, డాక్టర్ నరేంద్రనాథ్ మేడా సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ఆస్పత్రి.. మధుమేహం వల్ల తలెత్తే పాదాల సమస్యలతోపాటు, పాదాలకు సంబంధించి తలెత్తే అన్ని రకాల సమస్యలకి సమగ్ర పరిష్కారాలను చూపుతుంది. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ దేశంలో మధుమేహ పాదాల వ్యాధి (డీఎఫ్‌డీ) తీవ్ర ఆరోగ్య సమస్యగా ఉందన్నారు. ప్రతి ఏడాదీ మధుమేహం కారణంగా దాదాపు లక్ష మందికి పైగా పాదాలను తొలగించాల్సి వస్తోందన్నారు. మధుమేహం కారణంగా పాదాల్లో ఏర్పడే పుండ్లకు చికిత్స చేస్తే.. వీటిలో 85శాతం అసలు తొలగించాల్సిన అవసరమే ఉండదన్నారు. డాక్టర్ నరేంద్రనాథ్ మేడా మాట్లాడుతూ “దేశంలో పాదాల చికిత్సకు ప్రత్యేక వైద్యం అవసరం చాలా ఉంది. అవగాహన లేకపోవడం, చికిత్సల్లో ఆలస్యం కావడంతో అవయవాల తొలగింపు లాంటి దారుణాలు జరుగుతున్నాయి. ముందస్తుగా వ్యాధి నిర్ధారణ, అత్యాధునిక చికిత్సలు, నివారణ పద్ధతులు తెలియజేయడం ద్వారా ద ఫుట్ డాక్టర్ ఈ పరిస్థితి మొత్తాన్ని మారుస్తుంది” అని చెప్పారు.

బాల మల్లేష్ సేవలు మరువలేనివి : కృష్ణ యాదవ్



నవతెలంగాణ-అంబర్‌పేట

సీపీఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బాల మల్లేష్ అకాల మతికి టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కష్ణ యాదవ్ శ్రద్ధాంజలి తెలియజేస్తూ, ఆయన చేసిన సేవల్ని బడుగు బలహీన వర్గాలు, బస్తీ వాసులు ఎప్పటికీ మర్చిపోరని తెలిపారు. బాల మల్లేశ్ పేదల గుండెల్లో ఉంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరపత్‌సింగ్, శ్రీనివాస్ యాదవ్, ఈ.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిలో ఘనంగా విద్యా దినోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా నాంపల్లి మండల కేంద్రం వనరుల కేంద్రం నందు ఆదివారం విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల డిప్యూటీ ఈవో వెంకటేశ్వర్లు, డిప్యూటీఐవోఎస్‌లు డాక్టర్ జి.వి.విశ్వనాథ గుప్తా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలు, పునరుత్పాదక ఇంధన వనరుల అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాల నుంచి వచ్చిన 50 మంది విద్యార్థులకు ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించి.. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతర మండల విద్యాధికారులు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండో రోజు హైదరాబాద్ టైమ్స్ ఫ్యాషన్ వీక్



నవతెలంగాణ-సిటీబ్యూరో

బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో రెండో రోజు ‘హైదరాబాద్ టైమ్స్ ఫ్యాషన్ వీక్’ ఆకట్టుకుంది. శ్రీ ఆదిత్య లగ్జరీ వింటేజ్ సమర్పణలో రెండు రోజుల ప్రదర్శనలో భాగంగా ఆదివారం థీమ్‌లతో డిజైనర్ తీర్చిదిద్దిన దుస్తులను మోడల్స్ ర్యాంపుపై ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో భాగంగా డిజైనర్లు ఎన్ఐఎఫ్ గ్లోబల్ స్టూడెంట్స్, అధ్వారియా సిల్క్స్, స్టార్ లైఫ్ షఫీక్ రెహ్మాన్, మనసా స్టూడియో, రాజ్యలక్ష్మి గుబ్బ పల్లవి జైపూర్, సాహిల్ కచ్చర్ ప్రముఖ డిజైనర్స్‌లకు చెందిన డిజైన్ కలెక్షన్స్ ప్రముఖ సినీతారలు రెజినా, ఈషా రెబ్బ, బాలీవుడ్ నటి దియా మీర్జా షో స్టాపర్స్‌గా మెరిచారు. ర్యాంప్ వాక్‌తో మోడల్స్ అదరగొట్టారు. దాదాపు 16 మంది డిజైనర్లు రూపొందించిన సరి కొత్త డిజైన్లను ఈ రెండు రోజుల ప్రదర్శనలో చూపనున్నారు. నగరంతో పాటు ముంబై, ఢిల్లీ ప్రాంతాలకు చెందిన మోడల్స్ పలువురు ఇక్కడ ర్యాంపుపై సందడి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
సోమవారం | డిసెంబర్ 02, 2024 | www.navatelangana.com

అపార్ట్మెంట్ వాసులతో కార్పొరేటర్



నవతెలంగాణ - కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని శివ కాలనీలో ఉన్న అఖిల అపార్ట్మెంట్ కాలనీ వాసులతో ఆదివారం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని అడిగి సమస్యలు తెలుసుకున్నారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

కార్తీక అమావాస్య అన్నదానం



నవతెలంగాణ-ఓయూ

కార్తీకమాసం అమావాస్యను పురస్కరించుకొని సికింద్రాబాద్ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం బౌద్ధనగర్ గాంధీ విగ్రహం ఎదుట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బేలిదే రవి కుమార్, పబ్బ చంద్రశేఖర్, ప్రభాకర్, వెంకటేశ్వర్ రావు, మిట్టపల్లి బాబు రావు, చందా భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌ను సందర్శించిన
అమెరికన్ కాలేజ్ ఆఫ్ నర్స్- మిడ్ వైవ్స్ ప్రతినిధులు



అధునాతన ఆరోగ్య సంరక్షణ విధానాలు, చికిత్సలపై అవగాహన

నవతెలంగాణ- బేగంపేట్

అమెరికన్ కాలేజ్ ఆఫ్ నర్స్ - మిడ్ వైవ్స్ ప్రతినిధుల బృందం బేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌ను ఆదివారం సందర్శించారు. వైద్యరంగంలో అవలంబిస్తున్న చికిత్స పద్ధతులు, ఆధునిక టెక్నాలజీతో కూడిన ఆపరేషన్ థియేటర్లను పరిశీలించారు. హాస్పిటల్ లో శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ఉపయోగిస్తున్న ఆధునిక టెక్నాలజీ, వైద్య సదుపాయాలతో అందిస్తున్న చికిత్స విధానాలను అడిగి తెలుసుకున్నారు. అమెరికన్ కాలేజ్ ఆఫ్ నర్స్ మిడ్వైవ్స్ డెలిగేషన్ ప్రతినిధి డా. కేథరీన్ కాలిన్స్-ఫులియాతో పాటు ప్రతినిధి బృందానికి కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధాకర్ జాదవ్, హాస్పిటల్ నర్సింగ్ సూపరింటెండెంట్ షైనీ చేరియన్‌తో కలిసి చర్చించారు. ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందజేస్తున్న కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌ను సందర్శించి ఆధునిక వైద్య సేవల చికిత్స విధానాలను తెలుసుకోవడం తమకెంతో ఉపయోగపడుతుందని అమెరికన్ కాలేజ్ ఆఫ్ నర్స్ - మిడ్ వైవ్స్ ప్రతినిధుల బృందం డా. కేథరీన్ కాలిన్స్-ఫులియా తెలిపారు. ఈ సందర్భంగా ప్రతినిధుల బృందాన్ని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ ఇంటర్నేషనల్ బిజినెస్ రిలేషన్స్ హెడ్ గోకుల్ ప్రేమ్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు.

మలి దశ తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆదివారం తెలంగాణ తొలి అమర వీరుడు పోలీసు కృష్ణయ్య 15వ వర్ధంతిని JVS రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శ్రీను ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ తొలి అమరుడుగా పోలీస్ కిష్టయ్యను ప్రభుత్వం గుర్తించాలని, ట్యాంక్ బ్యాండ్‌పై కిష్టయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని, కామారెడ్డి జిల్లాకు పోలీస్ కిష్టయ్య జిల్లా గా నామకరణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు డా. గుండ్లపల్లి శ్రీను, అల్లుడు జగన్, డా. నిజ్జన రమేష్, డా. నాగేశ్వర్, డా. లక్ష్మి ఆంజనేయులు, గొడుగు శ్రీను, వెంకట్, PDSU రాష్ట్ర అధ్యక్షులు SNR, సుమంత్, బోనాల నగేష్ వలిగొండ నర్సింహా, నాయకులు అజయ్, దుర్గం వెంకన్న, బీసీ సంఘం నాయకులు శివ కుమార్, ప్రదీప్ ముదిరాజ్, ప్రకాష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం
అభిప్రాయ సేకరణ చేసిన ఎమ్మెల్యే గణేష్



నవతెలంగాణ -కంటోన్మెంట్

సిఖ్ విలేజ్ ధోబిఘాట్ గ్రౌండ్లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించబోయే స్పోర్ట్స్ కాంప్లెక్స్ గురించి ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్థానిక క్రీడాకారులను కలిసి అభిప్రాయ సేకరణ చేశారు. అనంతరం క్రీడాకారులతో చర్చించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో కంటోన్మెంట్‌లోని సిఖ్ విలేజ్ ధోబిఘాట్ గ్రౌండ్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించడానికి రంగం సిద్ధం చేసిందన్నారు. ఇటీవలే జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ వచ్చి కంటోన్మెంట్ సీఈవోతో కలిసి ఈ గ్రౌండ్‌ను పరిశీలించాలని క్రీడాకారులకు చెప్పారు. ఈ నేపథ్యంలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం యువత, క్రీడాకారుల అభిప్రాయం సేకరించినట్టు తెలిపారు. క్రికెట్ ప్రాక్టీస్‌కు పిచ్‌లు, బాట్మింటన్ కోర్టులు, స్విమ్మింగ్ పూల్, వాకర్స్ సీనియర్ సిటిజన్స్ కోసం వాకింగ్ ట్రాక్, వ్యూవర్స్ గ్యాలరీ, వాటర్ ఫెసిలిటీ, టాయిలెట్లు ఇలా అన్ని సదుపాయాలతో అన్ని రకాల క్రీడలకు ప్రోత్సాహం అందించేలా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఇస్తుందని, హైదరాబాద్ నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయాలని పట్టుదలగా ఉందని పేర్కొన్నారు. ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఆధునిక సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిద్దుతామని చెప్పారు.

'ఉపాధ్యాయుల బదిలీలపై పునరాలోచించాలి'



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలపై పునరాలోచన చేయాలని థిస్ లోకేటెడ్ ఎంప్లాయ్మెంట్ అండ్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పనగంటి అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి రత్నమాల, ఉపాధ్యక్షురాలు రమాదేవిలు మాట్లాడారు. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 317 జీవోతో వందల కిలోమీటర్లు ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్న తమ పోరాటానికి మద్దతు ఇచ్చిన అప్పటి ప్రతిపక్ష ఇప్పటి అధికార పార్టీ కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని, ఈ చీకటి జీవోను వెంటనే రద్దుచేసి తమకు న్యాయం చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన న్యాయం చేయకపోవడంతో ఇప్పటివరకు కొంత మంది మృతి చెందారని, గతంలో ఉపాధ్యాయులు ఏ ప్రాంతంలో విధులు నిర్వహించారో వారికి కనీసం అదే జోన్లో లేదా జిల్లాలో కేటాయించాలని ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, నవనిర్మాణ సంస్థ ఫౌండర్ యువ కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలోని వల్లాల గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మూడు గంటల వరకు మెడి స్టార్ హాస్పిటల్ వైద్యుల బృందంతో కలిసి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 500 మందికి పైగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు బస్తీల నుండి వచ్చిన వృద్ధులు, మహిళలు, యువకులు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరానికి వచ్చిన వారికి అన్ని ఏర్పాట్లు చేశామని, ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తగా వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా మంచిదన్నారు.

ఫోటో. యూసుఫ్ గూడా లో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నవీన్ యాదవ్.

లష్కర్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు



నవతెలంగాణ- ఓయూ

సికింద్రాబాద్ ఏరియాలో వివిధ పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు త్వరలో హెల్త్ కార్డులను హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(HUJ-TWJF) ఆధ్వర్యంలో అందజేయనున్నట్లు నాయకులు ప్రకటించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని నామాల గుండు బీఎస్ఆర్ గార్డెన్ లో ఆదివారం జరిగిన జర్నలిస్టుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. సరైన వైద్య సదుపాయం లేక అనేకమంది జర్నలిస్టులు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జర్నలిస్టులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను హెల్త్ కార్డులను ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.

జర్నలిస్టులు తమ హక్కుల సాధన, మనుగడ, అభివృద్ధికి సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. సమాజ హితం కోసం తమ కళాన్ని, గళాన్ని వినియోగిస్తూ ఎన్నో సమస్యలకు గురవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తి పరమైన నైపుణ్యాలను పెంచుకుంటూ వ్యవస్థ పరిరక్షణ కోసం జర్నలిస్టులు కంకణబద్ధులు కావాలని ఆకాంక్షించారు. అన్ని ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో చెల్లుబాటు అయ్యేలా జర్నలిస్టులకు హెల్త్ కార్డులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

టిడబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఈ చంద్రశేఖర్, నాయకులు బ్రహ్మానందం, రమేష్ వాల్మీకి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య బి. బసవ పున్నయ్య, హెచ్‌యుజే అధ్యక్ష కార్యదర్శులు బి అరుణ్ కుమార్, బి జగదీశ్వర్, కోశాధికారి బి రాజశేఖర్, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, బీజేపీ నాయకులు మేకల సారంగపాణి, సికింద్రాబాద్, సనత్ నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

బోర్వెల్‌కు మరమ్మతులు చేయించిన టీఎన్



నవతెలంగాణ - కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ రెండో వార్డ్‌లోని మైసమ్మ దేవాలయం వద్ద ఉన్న బోర్వెల్ మోటార్ చెడిపోవడంతో దానికి మాజీ మార్కెట్ చైర్మెన్ టీఎన్. శ్రీనివాస్ ఆదివారం మరమ్మతులు చేయించారు. బోర్వెల్ చెడిపోవడంతో స్థానికులు మార్కెట్ మాజీ చైర్మెన్ దృష్టి తీసుకురావడంతో ఆయన బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్‌తో మాట్లాడి దానికి మరమ్మతులు చేయించారు. దీంతో నీరు సమృద్ధిగా రావడంతో స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, మాజీ చైర్మెన్ టీఎన్ శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు చెప్పారు. వారి వెంట దేవులపల్లి శ్రీనివాస్ కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


హెల్త్ క్యాంపునకు అనూహ్య స్పందన



నవతెలంగాణ- ఓయూ

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చిలకలగూడ దూదిబావి పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆస్పత్రి డాక్టర్స్ మరియు మా ENT ఆస్పత్రి డాక్టర్స్ ఆదివారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. 280 మంది బస్తీల ప్రజలకు కంటి పరీక్షలు, చెవు, గొంతు, ముక్కు పరీక్షలు జరిపారు. ఈ ఉచిత శిబిరాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ప్రెసిడెంట్ బాలకోటి రెడ్డి, ప్రాజెక్ట్ ఇంచార్జ్ రాజా కృష్ణ, మెంబర్ NAV సాగర్ క్యాంపు ఇంచార్జి పుష్పగిరి హాస్పిటల్ అరుణ్ మా ఈ ఎన్టీ ఇంచార్జి మధుకర్ డాక్టర్ అక్షిత్, బస్తీ కమిటీ నాయకులు మల్లేష్, నర్సింహా, కుమార్ మాదిగ, మల్లేష్ సోమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకోటి రెడ్డి మాట్లాడతూ బస్తీ ప్రజల కంటి సమస్యలను గుర్తించి వారికి కంటి అద్దాలు మరియు అవసరం అయిన వారికి ఆపరేషన్లు చేయిస్తామన్నారు. రాజా కృష్ణ మాట్లాడుతూ... బస్తీ వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల తరఫున రోటరీ క్లబ్ అఫ్ జూబ్లీహిల్స్ వారికి, పుష్ గిరి కంటి ఆస్పత్రి వారికి బస్తీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

తెలంగాణ,ఆంధ్ర
సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్‌గా అజయ్ మిశ్రా



నవతెలంగాణ- కంటోన్మెంట్

తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్‌గా కమాండింగ్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. బొల్లారంలో ఉన్న తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. జనరల్ ఆఫీసర్ 1992లో 'రెజిమెంట్ ఆఫ్ ఆర్టిలరీ'లో నియమితుడయ్యాడు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఖడక్వాస్లా మరియు ఇండియన్ మిలిటరీ అకాడమీ, డెహ్రాడూన్ పూర్వ విద్యార్థి. డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్, వెల్లింగ్టన్ హయ్యర్ కమాండ్ కోర్స్, ఆర్మీ వార్ కాలేజ్, మోవ్‌లో గ్రాడ్యుయేట్. జనరల్ ఆఫీసర్ న్యూ ఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజీలో ప్రతిష్టాత్మకమ ఎన్ డి సి కోర్సుకు కూడా చేశారు. మేజర్ జనరల్ అజయ్ మిశ్రాకు నార్తర్న్ బోర్డర్స్‌పై మంచి దృష్టి ఉన్న సిబ్బంది కార్యాచరణ అనుభవం గల వ్యక్తి అని అధికారులు పేర్కొన్నారు. లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ ఎల్ ఎ సి రెజిమెంట్ బ్రిగేడ్‌కు నాయకత్వం వహించాడు. అతను ట్రై-సర్వీసెస్ ఎన్విరాన్‌మెంట్‌లో బహుళ బోధనా పదవీకాలాన్ని పొందాడు గొప్ప ఉమ్మడి సేవల అనుభవాన్ని ఉన్న వ్యక్తి మిశ్రా రెండుసార్లు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ కమెండేషన్ కార్డ్‌ను అందుకున్నాడు.

ఆలయాల్లో అన్నదానం

నవతెలంగాణ - కంటోన్మెంట్

కార్తీక మాసం అమావాస్యను పురష్కరించుకొని ఆదివారం న్యూ బోయినపల్లిలోని బాపూజీనగర్, జయనగర్ చౌరస్తలోని శ్రీ దేవి నల్ల పోచమ్మ, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాలల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయాల్లో కొలువైన్న అమ్మవార్లకి పూజలు చేసి అన్నదానం ప్రారంభించారు. కాగా బాపునగర్ నల్లపోచమ్మ ఆలయం వద్ద నిర్వహించే అన్నదానం కార్యక్రమానికి దాతలు భావన కాలానికి చెందిన హన్మంతరావు రావు, పాల అన్నగెకుటుంబ సభ్యులు సహకారం అందజేసినట్టు ఆలయ కమిటీ వారు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో దుర్గయ్య, ప్రేమ్ కుమార్, శ్రీకానీ, దశరథ్, నరేందర్, అజిత్ కళ్యాణ్, పుట్ట నర్సింహ, రామారావు, జయనగర్ ఆలయ కమిటీ సభ్యులు, టీఎన్ శ్రీనివాస్. టీంకు గౌడ్, జాజుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పుష్ప-2 ఈవెంట్ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

యూసఫ్గూడ పోలీస్ గ్రౌండ్ (కోట్ల విజయ భాస్కర రెడ్డి స్టేడియం) నందు జరగబోయే పుష్ప-2 ప్రీ రిలీజ్ ఈవెంట్ దృష్ట్యా, ట్రాఫిక్ మళ్లింపు చేశారు. అమీర్‌పేట నుండి జూబ్లీ చెక్ పోస్ట్ / మాదాపూర్ వైపు వెళ్లే వారు - యూసఫ్గూడ బస్తీ వద్ద శ్రీనగర్ కాలనీ గుండా వెళ్లాలని, జూబ్లీ చెక్ పోస్ట్ నుండి యూసుఫ్గూడ వచ్చే వారు కృష్ణానగర్ - శ్రీనగర్ కాలనీ, పంజాగుట్ట వైపు నుండి వెళ్లాలని, యూసఫ్గుడ నుండి బోరబండ వైపు వెళ్ళేవారు కృష్ణకాంత్ పార్క్ - GTS టెంపుల్ మీదుగా బస్సులు, వాహనదారులు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఈవెంట్‌కు వచ్చేవారు సవేర మరియు మహమూద్ ఫంక్షన్ హాల్ నందు ఉచిత పార్కింగ్ ఏర్పాటు చేశామని, మరియు జానకమ్మ తోట నందు బైక్లు మరియు కార్లు పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ మళ్లింపు సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుండి కార్యక్రమం ముగిసే వరకు ఉంటుందని తెలిపారు. పై మార్గాలలో ప్రయాణించేవారు ట్రాఫిక్ మళ్లించిన ప్రాంతాల గుండా వెళ్లాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులు కోరారు.

పుష్ప- 2 ప్రీ లాంచ్ ఈవెంట్ ఏర్పాట్ల పరిశీలన



వతెలంగాణ- జూబ్లీహిల్స్

యూసుఫ్‌గూడలోని పోలీస్ స్పెషల్ బెటాలియన్‌లో గల కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుండి 10 గంటల వరకు జరిగే పుష్ప-2 ప్రీ లాంచ్ ఈవెంట్ ఏర్పాట్లను వెస్ట్ జోన్ డీసీపీ విజయకుమార్, వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్ట హరి ప్రసాద్ తో కలిసి ఆదివారం పరిశీలించారు. ప్రీ లాంచ్ ఈవెంట్ కు వేలాది మంది తరలి వస్తారని, వచ్చేవారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాహనాలు పార్కు చేసుకొనుటకు, అదేవిధంగా అక్కడికి చేరుకొనుటకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, స్టేడియం ముందు నుంచి వెళ్లకుండా వచ్చే బస్సులను, ఆటోలను వేరే మార్గాల గుండా వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు.

ఆధునిక జీవనశైలి విద్యాబోధన జరగాలి



సరితా జాదవ్

నవతెలంగాణ - బంజారాహిల్స్

మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక విద్యావిధానాలతో పాఠశాలలను ఎలా సిద్ధం చేయాలనే అంశంపై నిర్వాహకులు దృష్టి సారించాలని యునెస్కోకు చెందిన నేషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సరితా జాదవ్ సూచించారు. 'హైదరాబాద్ సహొాదయ స్కూల్స్ కాంప్లెక్స్ (హెచ్‌ఎస్ఎస్సీ) ఆధ్వర్యంలో 'సమన్వయ-2024' పేరుతో జాతీయ సదస్సును బంజారాహిల్స్‌లో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని 281 సీబీఎస్ఈ స్కూళ్లకు చెందిన ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సులో సరికొత్త విద్యావిధానాలు, మారుతున్న పరిస్థితులు తదితర అంశాలపై కూలంకశంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యునెస్కోకు చెందిన నేషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సరితా జాదవ్ మాట్లాడుతూ..గ్లోబల్ ఎడ్యుకేషన్ విధానానికి అనుగుణంగా విద్యాబోధనను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం స్కూళ్లలో ఏర్పాటు చేసుకోవాల్సిన మౌలిక సదుపాయాలు, పరిశోధనలపై దృష్టి పెట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. భవిష్యత్‌లో విద్యావ్యవస్థలో రానున్న మార్పులకు సన్నద్ధం చేయడంలో ఇలాంటి సదస్సులు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ముంబయి ఐఐటీ ప్రొఫెసర్ అజంతా సేన్, ఐఐఎమ్ అహ్మదాబాద్ ప్రొఫెసర్ కాథన్ దుష్యంత్ శుక్లా, హెచ్ఎస్ఎస్ సీ చైర్మన్ అమీర్ ఖాన్, వైస్ చైర్పర్సన్ డా. ఎబెనీజర్, సెక్రెటరీ రోజా పాల్,డా. సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు దొందు దొందే



శ్యాంసుందర్ గౌడ్

నవతెలంగాణ- ఓయూ

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందేనని అని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సికింద్రాబాద్‌లో 6 గ్యారెంటీలు, 66 మోసాలపై చార్జీ షీట్ పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన శ్యామ్ సుందర్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పాలనలో తేడా ఏమీ లేదన్నారు. మొదటి గ్యారెంటీ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించినట్లు ప్రభుత్వం చెప్పుకుంటుందని కానీ ఆ బసులలో ప్రయాణించిన వారి పరిస్థితి ఎలా ఎలా ఉందనేది మనకు తెలిసిందేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతికి, అక్రమాలకు మారు పేరని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర నాయకత్వానికి డబ్బులు పంపించడానికే హైడ్రాను తీసుకు వచ్చిందని అన్నారు. కేవలం ఒక్క సంవత్సరంలోనే ఇంత వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వెల్లడించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై నిరంతరం పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగేదాకా బీజేపీ విశ్రమించేది లేదని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడమే కాకుండా వారికి బాసటగా బీజేపీ అండగా నిలుస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, పార్లమెంటు కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీలు అబద్ధాలేనని, ఇప్పటికే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 66 మోసాలు చేసిందని మేకల సారంగపాణి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్ది రవీందర్, సీకే శంకర్రావు, కంటోన్మెంట్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, వంశ తిలక్, కార్పొరేటర్ చీరాల సుచిత్ర కన్వీనర్లు నాగేశ్వర్ రెడ్డి, రమేష్ రామ్, శ్రీశైలం గౌడ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, ఆకారం రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాజు, అంబాల రాజేశ్వరరావు, పాల్గొన్నారు.

మాలల సింహగర్జనకు ఓయూ విద్యార్థులు

నవతెలంగాణ- ఓయూ

నగరంలోని పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన మాలల సింహ గర్జనకు ఓయూ ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థులు ఓయూ ఆర్ట్స్ కళాశాల నుండి భారీగా తరలి వెళ్లారు. ఈ సింహగర్జన ద్వారా మాలల పూర్వవైభవం చరిత్ర తిరగ రాయడం ఖాయమన్నారు. మాలలపై చేస్తున్న చెడు ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. మంచాల లింగస్వామి, ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, పీజీ, పీహెచ్డీ విద్యార్థులు ఉద్యోగులు పాల్గొన్నారు.





కోపం ఓ సాధారణ భావోద్వేగం. ఏదో ఒక సమయంలో ప్రతి మనిషికీ కోపం వచ్చితీరుతుంది. అయితే తమ భావాద్వేగాలను ఎవరితో పంచుకోవాలో తెలియక మహిళలు లోలోపలే కుమిలిపోతుంటారు. అలా అణిచిపెట్టుకున్న భావాలు ఒక్కసారిగా బద్దలై తీవ్రమైన బాధ కోపం రూపంలో బయటకు వచ్చేస్తుంది. అయితే తీవ్రమైన కోపం సమస్యలు పరిష్కరించకపోగా ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అందుకే కోపాన్ని నియంత్రించుకోవడం చాలా అవసరం.



కోపాన్ని నియంత్రించుకుందాం..

ఉమెన్ హెల్త్

కోపం వచ్చినప్పుడు శరీరంలో 'ఫైట్-ఆర్-ఫ్లైట్' అనే హార్మోన్ ప్రతిచర్యను చూపిస్తుంది. ఇది యాడ్రినల్ గ్రంథులలో కార్టిసోల్, యాడ్రినలిన్ వంటి హార్మోన్లను విడుదల చేస్తాయి.

దీని కారణంగా

రక్తపోటు పెరుగుతుంది: దీర్ఘకాలిక కోపం హైపర్‌టెన్షన్‌కు దారి తీస్తుంది.

గుండె జబ్బులు: గుండె వేగంగా కొట్టుకోవడం, కొవ్వు పేరుకుపోవడం జరిగి కార్డియాక్ సమస్యలు తలెత్తుతాయి.

ఇమ్యూనిటీ తగ్గుతుంది: ఒత్తిడి, కోపం కలిసి రోగ నిరోధక శక్తిని తగ్గిస్తాయి.

మానసిక ప్రభావాలు

కోపం మానసిక స్థితిని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

ఒత్తిడి, ఆందోళన: విపరీతమైన కోపం కారణంగా డిప్రెషన్, ఆందోళన వ్యాధులు ఎక్కువగా కనిపిస్తాయి.

తక్కువ ఏకాగ్రత: కోపం మనసును అస్థిరంగా మార్చి, ఏకాగ్రతను దెబ్బతీస్తుంది.

నిర్ణయాలు తప్పు: కోపంలో ఉన్నప్పుడు తీసుకునే నిర్ణయాలు అధ్వాన్నంగా ఉండే అవకాశాలే ఎక్కువ.

భావోద్వేగ ప్రభావాలు

కోపం వల్ల భావోద్వేగ సమతుల్యతకు విఘాతం కలుగుతుంది

సంబంధాల లోపం: కోపం ఎక్కువగా ఉంటే, వ్యక్తిగత, సామాజిక సంబంధాలు దెబ్బతింటాయి.

ఆత్మ విశ్వాసం తగ్గుదల: ఎక్కువగా కోపం వ్యక్తికి నెగటివ్ పర్సనాలిటీని ఏర్పరుస్తుంది.

శరీర శక్తిని ఎలా దెబ్బతీస్తుంది

కోపం మన శరీర శక్తిని మాత్రమే కాదు, శక్తి శరీరాన్ని (Energy Body) కూడా ప్రభావితం చేస్తుంది. శక్తి శరీరం అనేది మన జీవశక్తి (ప్రాణశక్తి) ప్రవాహానికి ఆధారమైనది. కోపం వంటి ప్రతికూల భావోద్వేగాలు ఈ శక్తి ప్రవాహాన్ని అడ్డుకుంటాయి, దెబ్బతీస్తాయి.

ప్రాణశక్తి తగ్గుదల: కోపం వచ్చినప్పుడు శక్తి కేంద్రాలు (చక్రాలు) అసమతుల్యమవుతాయి. ఇది ప్రాణశక్తి తగ్గుదలకు దారితీస్తుంది.

శక్తి వ్యర్థం: కోపం సమయంలో శరీరం, మనసు శక్తిని అధికంగా ఖర్చు చేస్తాయి. ఇది అలసట, నిస్సహాయతకు దారి తీస్తుంది.

శక్తి బ్లాక్‌లు: దీర్ఘకాలిక కోపం శక్తి మార్గాలను మూసివేస్తుంది. ఇది శారీరక, మానసిక అనారోగ్యాలకు కారణమవుతుంది.

చక్కెర స్థాయిలపై ప్రభావం

కోపం రక్తంలోని చక్కెర (Blood Sugar) స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. కోపం వచ్చినప్పుడు శరీరం అత్యవసర పరిస్థితులకు సిద్ధమవుతుంది. దీని కారణంగా యాడ్రినలిన్, కార్టిసోల్ వంటి హార్మోన్లు విడుదల అవుతాయి. వీటి ప్రభావం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది.

కార్టిసోల్ ప్రభావం: కోపం లేదా ఒత్తిడి కారణంగా కార్టిసోల్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది గ్లూకోజ్‌ను విడుదల చేసి, రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది.

ఇన్సులిన్ ప్రతిరోధకత: దీర్ఘకాలిక కోపం, ఒత్తిడి ఇన్సులిన్‌కు ప్రతిరోధకత (Insulin Resistance)ను కలిగిస్తుంది. ఇది టైప్ 2 డయాబెటిస్‌కు దారితీస్తుంది.

అధిక చక్కెర స్థాయి: కోపం, ఆందోళన కారణంగా నిరంతరం చక్కెర స్థాయిల్లో హెచ్చుతగ్గులు జరుగుతాయి. ఇది డయాబెటిస్ ఉన్నవారికి మరింత హానికరం.

రక్తపోటుపై ప్రభావం

కోపం రక్తపోటును (Blood Pressure) తీవ్రమైన విధంగా ప్రభావితం చేస్తుంది. కోపం వచ్చినప్పుడు శరీరం 'ఫైట్-ఆర్-ఫ్లైట్' మోడ్‌లోకి వెళుతుంది. తద్వారా యాడ్రినలిన్, కార్టిసోల్ వంటి హార్మోన్లు విడుదల అవుతాయి. వీటి ప్రభావం రక్తపోటును గణనీయంగా పెంచుతుంది.

తాత్కాలిక రక్తపోటు పెరుగుదల: కోపం వచ్చిన వెంటనే గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారంభమవుతుంది. రక్త నాళాలు కుదించబడతాయి, ఫలితంగా రక్తపోటు పెరుగుతుంది.

దీర్ఘకాలిక ప్రభావం: తరచుగా కోపం వస్తూ ఉంటే, రక్తపోటు స్థాయి స్థిరంగా అధికంగా ఉంటుంది. దీర్ఘకాలికంగా చూస్తే ఇది హైపర్‌టెన్షన్ (అధిక రక్తపోటు)కి దారితీస్తుంది.

గుండె సమస్యలు: అధిక రక్తపోటు గుండెకు అధిక ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రమాదాలకు దారితీస్తుంది.

పెరుగుతున్న ప్రమాదం: రక్తపోటు నియంత్రణలో లేకపోతే కళ్ళు, మూత్రపిండాలు వంటి అవయవాలు దెబ్బతింటాయి

నియంత్రణ

కోపం శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యంపై విస్తృత ప్రభావం చూపిస్తుంది. కోపాన్ని గుర్తించి అదుపులో పెట్టుకోవడం వల్ల మన జీవన విధానంలో నాణ్యతను మెరుగుపరచుకోవచ్చు. ఎమోషనల్ ఇంటెలిజెన్స్, ధ్యానం, శ్వాస, యోగా, వ్యాయామాలు వంటి పద్ధతుల ద్వారా కోపాన్ని నియంత్రించుకోవచ్చు. అలాగే నిత్య జీవితంలో సహనం, క్షమ, సహనం, ప్రేమ వంటి విలువలను అలవర్చుకోవడం చాలా ముఖ్యం. కోపం నియంత్రణలో భావోద్వేగ పరిణతి(ఎమోషనల్ ఇంటెలిజెన్స్) ముఖ్య పాత్ర పోషిస్తుంది. భావోద్వేగ పరిణతి అంటే స్వీయభావాలు, ఇతరుల భావాలను అర్థం చేసుకోవడం, ఎలా స్పందించాలో నేర్చుకోవడం. ఎమోషనల్ పరిణతి ఉన్న వ్యక్తులు కోపం వంటి తీవ్రమైన భావోద్వేగాలను గుర్తించి వాటిని సానుకూల మార్గంలో వాడుకోవడం నేర్చుకుంటారు.

ఉదాహరణకు

ఆత్మ పరిశీలన: మన కోపానికి గల కారణాలను అర్థం చేసుకోవడం ద్వారా వాటిపై నియంత్రణ సాధించవచ్చు.

ఇతరుల స్థితిని అర్థం చేసుకోవడం: ఎదుటి వ్యక్తి దృష్టికోణాన్ని అర్థం చేసుకోవడం, సహనంతో స్పందించడం వల్ల విభేదాలు తగ్గుతాయి.

భావోద్వేగాలను వ్యక్తీకరించడం: నిగ్రహం లేకుండా కోపాన్ని బయటపెట్టడం కంటే చర్చల ద్వారా భావాలను స్పష్టంగా వ్యక్తీకరించడం మంచిది. భావోద్వేగ పరిణతి పెంపుతో కోపాన్ని శాంతంగా, సమర్ధవంతంగా ఎదుర్కొని వ్యక్తిగత, సామాజిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

విష్యూ ఆల్ ఏ హెల్దీ అండ్ హ్యాపీ లైఫ్.



Dr.Prathusha. Nerella
MD(General Medicine) CCEBDM; CCGDM; NLP; FID
Senior General Physician
Positive Psychologist certified Nutritionist
Diabetes And Lifestyle Expert
Pranic Healer Chiief Holistic Health Consultant And Medical Director @ Praveha General, Diabetes And Lifestyle Clinic - A Holistic Centre With Integrated Approach.
Ph: 8897684912/040-49950314

ఇంట్లోనే ఇలా..

మౌత్ వాష్‌లను కొనుగోలు చేయాలంటే కాస్త ఇబ్బందికరమైన అంశంగానే చెప్పొచ్చు. ముఖ్యంగా మార్కెట్లో లభించే మౌత్ వాష్‌లు కాస్త ధర ఎక్కువగానే ఉంటాయి. అయితే ఇంట్లో లభించే కొన్ని సహజ వస్తువులు కూడా మౌత్ వాష్‌లుగా ఉపయోగ పడతాయి. ఇంతకీ మన ఇంట్లో లభించే నేచురల్ మౌత్ వాష్‌లు, వాటి వల్ల ప్రయోజనాలను చూద్దాం.

- సాధారణంగా చలికాలంలో దంతాలు సెన్సిటివ్‌గా మారతాయి. ఇలాంటి సమయంలో సాల్ట్, బేకింగ్ సోడాతో చేసిన మౌత్ వాష్‌లు బాగా ఉపయోగపడతాయి. ఇందుకోసం ఒక గ్లాస్ నీటిలో అర చెంచా ఉప్పు, అర చెంచా బేకింగ్ సోడా వేసి కలపాలి. దీంతో నోటిని శుభ్రం చేసుకుంటే నోరు శుభ్రంగా ఉంటుంది. ఇంది మంచి యాంటీ బ్యాక్టీరియల్‌గా పనిచేస్తుంది.
- పంటి నొప్పితో బాధపడే వారికి ఉప్పు నీరు మంచి ఔషధం. పంటి నొప్పితో పాటు చిగుళ్ల వాపు తగ్గించడంలో సాల్ట్ వాటర్ ఉపయోగ పడుతుంది. ఉప్పులోని సోడియం ఇన్ఫెక్షన్‌తో పోరాడుతుంది. టేబుల్ స్పూన్ ఉప్పును గ్లాస్ నీటిలో కలిపి పుక్కిలిస్తే పంటి నొప్పికి చెక్ పెట్టొచ్చు.
- నోటి దుర్వాసనతో బాధపడే వారికి కొబ్బరి నూనె బెస్ట్ ఆప్షన్. స్వచ్ఛమైన కొబ్బరి నూనెను నీటిలో కలుపుకొని నోట్లో వేసుకొని పదిహేను నిమిషాలు పుక్కిలించాలి. ఇలా చేస్తే నోటి దుర్వాసనకు చెక్ పెట్టొచ్చు.
- ఇక నోటి పూత సమస్యతో బాధపడే వారు పసుపుతో చేసిని మౌత్ వాష్‌ను ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. నోటి పూత, మౌత్ అల్సర్ వంటి సమస్యలు దూరమవుతాయి. చిగుళ్ల వాపును తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ఈ మౌత్ వాష్‌ను తయారు చేసుకోవడానికి 4 లవంగాలను కప్పు నీటిలో నానబెట్టాలి, దానిలో కొంచెం పసుపు, అర టేబుల్ స్పూన్ బేకింగ్ సోడా వేసి కలపాలి. దీనిని నోట్లో వేసుకొని పుక్కిలించాలి.

ఢిల్లీలో ఒంటరి పోరే

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా పంజాబ్‌లో కాంగ్రెస్‌తో పొత్తుకు ఆప్ నిరాకరించిన సంగతి తెలిసిందే. 13 స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగింది.మరోవైపు, ఢిల్లీ ఎన్నికల్లో పొత్తు లేకుండా పోటీ చేస్తామని ఇప్పటికే కాంగ్రెస్ కూడా ప్రకటించింది. ఈ క్రమంలోనే ఆప్ కూడా ఒంటరి పోరుకు సిద్ధమంటూ తాజాగా తెలిపింది. అయితే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సమయం ఉంది కాబట్టి..చివర్లో కేజ్రీవాల్ తీరు మారవచ్చని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాగా.. దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన సంచలనం రేపింది. మెరుపు వేగంతో స్పందించిన భద్రతా సిబ్బంది అతడిని అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. ఈ దాడిపై కేజ్రీవాల్ స్పందించారు.

నేను చేసిన తప్పేంటి..?

"అసలు నేను చేసిన తప్పు ఏంటి..? ఢిల్లీ శాంతిభద్రతల అంశాన్ని లేవనెత్తాను. కేంద్రమంత్రి అమిత్ షా ఈ విషయంలో చర్యలు తీసుకుంటారని ఆశించాను. కానీ, దానికి బదులు పాదయాత్రలో నాపైనే దాడి జరిగింది. ఓ వ్యక్తి నాపై ద్రావకం విసిరాడు. అది ప్రమాదకరం కాదు. కానీ, అది హానికరం కావొచ్చు. మేము ప్రజా సమస్యలను లేవనెత్తాము. మీకు వీలైతే.. గ్యాంగ్‌స్టర్లను అరెస్టు చేయించండి. అంతే కానీ, మమ్మల్ని ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారు" అని ప్రశ్నించారు.

జనాభా తగ్గుదల ఆందోళనకరం

నాగ్‌పూర్: జనాభా తగ్గుదలపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాలో క్షీణత కొనసాగితే సమాజం దానంతట అదే నశించిపోతుందని పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన.. కుటుంబ ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. కుటుంబాలు సమాజంలో భాగమని తెలిపారు.

"జనాభా తగ్గుదల అనేది ఆందోళనకర అంశం. జనాభా శాస్త్రం ప్రకారం సంతానోత్పత్తి రేటు 2.1 కన్నా దిగువకు వెళ్తే.. సమాజం నశించే ప్రమాదం ఉంది. దానిని ఎవరూ అంతం చేయాల్సిన అవసరం లేదు. ఈ సమస్యతో ఇప్పటికే అనేక భాషలు, సంస్కృతులు కనుమరుగయ్యాయి. భారత జనాభా విధానం కూడా ఈ రేటు 2.1 కన్నా తక్కువ ఉండకూడదని చెబుతోంది. మన దేశానికి సంబంధించి ఇది కనీసం మూడుగా ఉండాలి. ఈ సంఖ్య చాలా కీలకం. ఎందుకంటే సమాజ మనుగడకు అది అవసరం" అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.1960-2000 మధ్య రెట్టింపైన ప్రపంచ జనాభా పెరుగుదల రేటు ఆ తరవాత నుంచి తగ్గుముఖం పడుతోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రతి మహిళ 2.1 మందిని కంటేనే పాతతరాన్ని భర్తీ చేసే స్థాయిలో జననాలు జరుగుతాయి. దీన్ని జనాభా భర్తీ రేటు అంటారు. 2.1కి దరిదాపుల్లో ఉన్న దేశాల్లో భారత్, అర్జెంటీనా, ట్యునీసియా ఉన్నాయి. 2.1కన్నా తక్కువ రేటు ఉన్న దేశాల్లో అమెరికా, బ్రెజిల్, మెక్సికోలు ఉండగా.. చైనా, జపాన్, దక్షిణ కొరియాల్లో అంతకన్నా తక్కువ కనిపిస్తోంది.

ఏం జరిగింది..?

(మొదటిపేజీ తరువాయి)

అరవింద్ కుమార్ జైన్ ఆదివారం పర్యటనలో పాల్గొన్నారు. అయితే ముగ్గురు సభ్యులు గల ప్యానెల్‌లో మరొక సభ్యులు మాజీ ఐఎఎస్ అధికారి అమిత్ మోహన్ ఆదివారం పర్యటనలో పాల్గొనలేదు. ఆదివారం పర్యటన సందర్భంగా బృందం వెంట మోరదబాద్ డివిజినల్ కమిషనర్ అంజనేయ కుమార్ సింగ్, డీఐజీ మునిరాజ్ జి, సంభాల్ జిల్లా మేజిస్ట్రేట్ రాజేంద్ర పెన్సియా, ఎస్పీ కృష్ణ కుమార్ కూడా ఉన్నారు. ఈ ప్యానెల్‌ను గత నెల 28న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. రెండునెలల్లో విచారణ పూర్తి చేయాలని ఆదేశించింది. నవంబరు 24న హింసాకాండకు దారి తీసిన పరిస్థితులను, అలాగే పరిస్థితులను ఎదుర్కొవడంలో పోలీసుల, పరిపాలన యంత్రాంగం సన్నద్ధతను పరిశీలించే బాధ్యతను ప్యానెల్‌కు అప్పగించారు. హింసాకాండకు దారితీసిన పరిస్థితులను ఈ ప్యానెల్ విశ్లేషిస్తుంది. అలాగే భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడానికి చర్యలను సిఫారసు చేస్తుంది.

పిల్లల్లోనూ ఊబకాయం

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలకు గురవుతారని వైద్యులు హెచ్చరించారు. అధిక రక్తపోటు, గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, గుండె పోటు, కిడ్నీ జబ్బులు వంటి సమస్యలను వారు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. మన దేశంలో చిన్నారుల్లో ఊబకాయుల సంఖ్య పెరగడానికి కారణమేమిటని పరిశోధిస్తే జంక్ ఫుడ్, గంటల తరబడి టీవీలు, ల్యాప్‌టాప్‌లకు అతుక్కుపోవడం, శారీరక వ్యాయామం లేకపోవడం, డ్రైవింగ్ వంటివి ప్రధాన కారణాలని తేలింది. పిల్లలు బొద్దుగా ఉంటేనే ముద్దొస్తారని తల్లిదండ్రులు అపోహపడుతూ వారి ఆరోగ్యంపై అశ్రద్ధ వహించడం కూడా సమస్యకు కారణమవుతోంది.

తల్లిదండ్రులూ కారణమే

1980వ దశకం వరకూ మన దేశంలో పిల్లలు బక్కగానే ఉండేవారు. అయితే 1990వ దశకం నుండి పిల్లలు బొద్దుగా ఉంటేనే బాగుంటుందనే అభిప్రాయం పెరిగింది. పేదరికం, ఆహార కొరత వంటి సమస్యల నుండి కోలుకుంటున్న దేశంలో బొద్దుగా ఉండే పిల్లలు సంపన్నతకు ఉదాహరణగా నిలుస్తారు. తమ పిల్లలు అధిక బరువును కలిగి ఉంటే సంతోషించే, గర్వంగా భావించే తల్లిదండ్రులు ఇప్పటికీ ఎంతో మంది మనకు కన్పిస్తుంటారు. దీర్ఘకాలంలో ఊబకాయం కారణంగా ఎదురయ్యే సమస్యలు వారికి తెలియకపోవడమే దీనికి కారణం. ఇప్పుడు మార్కెట్‌లో ఎక్కడ చూసినా స్నాక్స్, చాక్లెట్లు కన్పిస్తున్నాయి. వాటిలో ఉప్పు, చక్కెర అధికంగా ఉంటాయి. అవే ఊబకాయానికి ప్రధాన కారణమవుతాయి. ఇక్కడ ఓ విషయాన్ని గమనించాల్సి ఉంది. పిల్లలు లావుగా, బొద్దుగా ఉండకపోతే తల్లి సరిగా శ్రద్ధ చూపడం లేదనో, కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేదనో భావించే వారు మన సమాజంలో బాగానే ఉన్నారు. ఉద్యోగాలు, వ్యాపారాల్లో నిమగ్నమయ్యే తల్లిదండ్రులు తమ పిల్లలకు తగిన సమయం కేటాయించలేకపోతున్నారు. దీంతో వారు డిమాండ్ చేసిన విధంగా ఫాస్ట్ ఫుడ్ అందిస్తూ, విషప్రాయమైన చక్కెర, ఉప్పు పదార్థాలు కొని తినిపిస్తూ సరిపెడుతున్నారు. 'పిల్లలు తల్లిదండ్రుల మాట వినడం లేదు. ఎందుకంటే తల్లిదండ్రులు తమ జీవితంలో బిజీబిజీగా గడిపేస్తూ పిల్లల్ని పట్టించుకోవడం లేదు. వారేమో ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్‌కు అలవాటు పడిపోతున్నారు' అని వైద్యులు వివరించారు.

చర్చకు ససేమిరా

(మొదటిపేజీ తరువాయి)

సార్లు వాయిదా పడ్డాయి.

గత వారంలో సోమవారం 6 నిమిషాలు, బుధవారం 14 నిమిషాలు, గురువారం 14 నిమిషాలు, శుక్రవారం 20 నిమిషాల పాటు మాత్రమే లోక్‌సభ పనిచేసింది. ఇక పెద్దల సభ విషయానికి వస్తే సోమవారం 33 నిమిషాలు, బుధవారం 13 నిమిషాలు, గురువారం 16 నిమిషాలు, శుక్రవారం 13 నిమిషాలు నడిచింది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉభయ సభలు మంగళవారం సంయుక్తంగా సమావేశమ య్యాయి. సభా కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రతిపక్ష పార్టీలు 267వ నిబంధనను ఓ ఆయుధం గా వాడుకుంటున్నాయని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా కార్యక్రమాల ను పక్కన పెట్టి తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ జరపాలని కోరడానికి ప్రతిపక్షాలు రూల్ 267 కింద నోటీసులు ఇవ్వడం పరిపాటి. అయితే ఈ నోటీసులను ధన్‌కర్ తప్పుపడుతూ 'ప్రతిపక్ష సభ్యులు పదేపదే ఈ అంశాలను లేవనెత్తారు. ఫలితంగా మనం ఇప్పటికే మూడు పని దినాలను కోల్పోయాం' అని ఆయన శుక్రవారం వాపోయారు. పత్రాలను సభ ముందు ఉంచడం, ఉప ఎన్నికల్లో విజయం సాధించిన ఇద్దరు సభ్యుల ప్రమాణస్వీ కారం, వక్ఫ్ సవరణ బిల్లును పరిశీలిస్తున్న జేపీసీ గడువు పొడిగించడం వంటి సాధారణ కార్యకలాపా లతోనే గత వారం గడిచిపోయింది.

అదానీ గ్రూపుపై వచ్చిన ముడుపుల ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో హింస, మణిపూర్‌లో కొనసాగుతున్న అల్లర్లపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో ఉభయ సభలు పలుమార్లు వాయిదా పడ్డాయి. ఉభయ సభలు వచ్చే వారానికి వాయిదా పడిన అనంతరం కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ శుక్రవారం ఎక్స్‌లో స్పందిస్తూ వాయిదాలను ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకించడంలేదో అంతుచిక్కని పెద్ద మిస్టరీగా ఉన్నదని వ్యాఖ్యానిం చారు. 'మోదానీ విషయంపై పార్లమెంట్‌లో గందరగోళం కొనసాగింది. ఉభయ సభలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే వాయిదా పడ్డాయి.

ఈ వాయిదాలను ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకించడం లేదన్నదే పెద్ద మిస్టరీగా ఉంది. మోదానీ, మణిపూర్, సంభాల్, ఢిల్లీలో శాంతి భద్రతలు తదితర అంశాలపై ఇండియా భాగస్వామ్య పక్షాలు చర్చకు డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు అంగీకరించడం లేదు?' అని ప్రశ్నించారు. మణిపూర్ విషయంలో మోడీ ఎందుకు మౌనం వహించారని, మోడీ-షా ద్వయం పార్లమెంటును పదేపదే ఎందుకు వాయిదా వేస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరికా ఘోష్ నిలదీశారు.

వైద్యులు, అధ్యయనాలు ఏం చెబుతున్నాయి?

(మొదటిపేజీ తరువాయి)

కవత్రా చెప్పారు. ఊబకాయం ఆస్థమా, లివర్, హార్మోన్ సమస్యలకు దారితీయడంతో పాటు పిల్లల మానసిక ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుందని మరో పిల్లల నిపుణుడు రుచి గాబా తెలిపారు. ఊబకాయం కారణంగా పిల్లలు ఒత్తిడికి గురవతారని, అధిక బరువు శారీరక కార్యకలాపాలకు ప్రతిబంధకం అవుతుందని, సవాలుగా మారుతుందని వివరించారు. బాలుడు లేదా బాలిక తన జీవితంలో తొలి వెయ్యి రోజులు అధిక చక్కెర తీసుకుంటున్నారని నవంబర్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం తెలిపింది. దీంతో గర్భధారణ సమయం నుండే డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి ఇబ్బందులు తప్పడం లేదని ఆ అధ్యయనం చెప్పింది. గర్భంతో ఉన్న మహిళ బరువు శిశువు ఆరోగ్యంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుందని, పుట్టుకతోనే కాక ఆ తర్వాత జీవితంలో కూడా ప్రభావం పడుతుందని, గర్భంతో ఉన్న మహిళ ఏం తింటుందో అదే పిల్లలకు అలవాటు అవుతుందని గైనకాలజిస్టులు చెబుతున్నారు.

తెగని మహా పంచాయితీ

(మొదటిపేజీ తరువాయి)

పక్కనబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆరోపిస్తోంది. ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ మాత్రం బీజేపీకే ముఖ్యమంత్రి పదవి అని, ఎన్సీపీ, శివసేనలకు ఉప ముఖ్యమంత్రి పదవులు అని అంటున్నారు.

తమ ఊళ్లో ఉన్న ఆపద్ధర్మ సీఎం శిండే మీడియా ముందుకు వచ్చి మా కూటమిలో ఎలాంటి బేధాల్లేవంటున్నారు. ముంబయికి త్వరలో వెళ్తానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇప్పటికే హోంమంత్రి శాఖ కావాలంటున్న శిండే..తనయుడు శ్రీకాంత్ శిండేకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని కోరుతున్నట్టు సమాచారం.

సీఎం ఎవరో తేల్చకుండానే ఏదో తేదీన ముహూర్తం ఖరారు కావటం..ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరవుతున్న నేపథ్యంలో..పదవుల పేచీతో మహాయుతి కూటమి విచ్ఛిన్నం దిశగా అడుగులు వేస్తున్నదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తున్న

మతోన్మాదులు, కార్పొరేట్లు

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వైవిధ్య భరితమైన భారత దేశానికి రక్షణగా ఉన్న రాజ్యాంగంలో పేర్కొనబడిన ఐదు మౌలికాంశాలను నిర్వీర్యం చేసేందుకు మతోన్మాద, కార్పొరేట్ శక్తులు కుట్రలు చేస్తున్నాయని, ఆ దుష్ట శక్తుల్ని ప్రజా పోరాట శక్తితో అడ్డుకోవాల్సిన అవసరముందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో జనవరిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఆదివారం "మతోన్మాదం సవాళ్లు-రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అంశంపై కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన సెమినార్‌కు ఆయన హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమైక్య వాదం, సోషలిజం అనే ఐదు మౌలికమైన హక్కుల్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యం ద్వారానే ప్రజలందరికీ ప్రాథమిక హక్కులు కల్పించబడ్డాయని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజలు పొందుతున్న ప్రాథమిక హక్కుల్లేకుండా చేసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. ఇది శ్రామిక ప్రజలకు తీరని నష్టాన్ని చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మతం వ్యక్తిగతమైనప్పటికీ దేశంలో మతం ఆధారంగా ఓట్లు అడగడం, చట్టాలు చేయడం చూస్తున్నామన్నారు. మతం పేరిట మణిపూర్‌లో అల్లర్లు సృష్టించడం, ఇతర ప్రాంతాల్లో మసీదుల పేర గొడవలు లేపడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాబ్రీ మసీదు-రామాలయం జడ్జిమెంట్ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తులు పేర్కొన్న విషయాల్ని విస్మరించి సంబాల్ పట్టణంలోని షాహి జామా మసీదు సర్వేకు కోర్టు ఆదేశించడం విస్మయానికి గురి చేస్తుందన్నారు. దాన్ని ఆసరా చేసుకుని కొందరు అల్లర్లులేపడంతో పోలీసుల కాల్పుల్లో ఐదుగురు మరణించిన సంఘటన బాధాకరమన్నారు. జైపూర్‌లోని అజ్మీర దర్గా విషయంలోనూ ఇదే తీరు ఉందన్నారు. అలాగే వేల సంవత్సరాల నుంచే మహిళలు, నిమ్నకులాలపై వివక్ష, చిన్నచూపు కొనసాగుతూ వస్తుందని తెలిపారు. శారీరక వ్యత్యాసం ఉన్నంత మాత్రాన సామాజిక వివక్ష చూపకూడదంటూ రాజ్యాంగం పేర్కొందని గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో కుల, మత, ప్రాంత, భాష,



లింగ భేదాలకు తావులేదని, సామాజిక న్యాయం ప్రాధాన్యతను పేర్కొనబడిందన్నారు. ఇప్పటికీ దేశంలో మహిళలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలంటూ వివక్ష, చిన్నచూపుకు గురిచేస్తున్న పరిస్థితి ఉందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో ఫెడరల్ స్ఫూర్తి ప్రధానమైందన్నారు. కేంద్రం, రాష్ట్రాలకు పరిపాలనా అధికారాలు, హక్కుల్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. బీజేపీ పాలనలో రాష్ట్రాలకున్న అధికారాల్ని హరిస్తూ ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న పరిస్థితి ఉందని ఆరోపించారు. అదానీ కేంద్ర ప్రభుత్వ సంస్థల్ని వాడుకుని రాష్ట్ర ప్రభుత్వాలను బెదిరిస్తూ దోపిడికి పాల్పడుతున్న పరిస్థితి ఉందన్నారు. సంపద, సహజవనరులన్నీ సమాజపరం చేసి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని చెప్పే సోషలిజం అనే పదాన్ని సైతం రాజ్యాంగంలోంచి తొలగించాలని కోరుతూ ఈ దేశంలో అసమానతలు కొనసాగించాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు మాత్రం సోషలిజం అనేది మంచి పదమే అయినందున దాన్ని తొలగించాల్సిన అవసరంలేదంటూ ఇటీవల స్పష్టం చేయడం శుభపరిణామమన్నారు. ప్రపంచంలోకెల్లా అత్యుత్తమంగా ఉన్న భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం, మతోన్మాదాన్ని తిప్పికొట్టేందుకు శ్రామికజనమంతా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్ని జయప్రదం చేద్దాం: పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ చుక్క రాములు

జనవరి 2025, 25-28 తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల్ని జయప్రదం చేసేందుకు అందరూ సహకరించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. 1995లో సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా కమిటీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఈ 30 ఏండ్లు.. కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీలు, మహిళలు, మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగుల పక్షాన పోరాటాలు చేస్తూ ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బలమైన పార్టీగా విస్తరిస్తుందన్నారు. పోరాటాల ద్వారా కార్మికులకు జీతభత్యాలు పెంచడంలో ఎర్రజెండా కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఇంటింటికీ సీపీఐ(ఎం) జెండాను తీసుకెళ్తూ మహాసభల ప్రాధాన్యతను వివరించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ సెమినార్‌కు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జే.మల్లికార్జున్, బి.మల్లేశం, కె.రాజయ్య, అతిమేల మాణిక్, రామచంద్రం, జి.సాయిలు, నర్సింహులు, నాయకులు పాండురంగారెడ్డి, బాగారెడ్డి, రాజారెడ్డి, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసులకు ఉద్యోగాలు అందట్లే

ప్రయివేటీకరణతో ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత

- ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి
- రాజ్యాంగం కల్పించిన హక్కులు పలుచన
- ఆదివాసులకు మోడీ సర్కార్ వంచన : ఎఎఆర్ఎం కన్వెన్షన్‌లో బృందాకరత్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉద్యోగాల నుంచి ఆదివాసులను మోడీ సర్కార్ దూరం చేస్తోందని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్ అన్నారు. ప్రయివేటీకరణ పెరగడంతో ప్రభుత్వ ఉద్యోగాల్లో భారీగా కోత జరుగుతోందని, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆదివారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ (ఎఎఆర్ఎం), సెంటర్ ఫర్ ఆదివాసీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో "ఆదివాసులను ఉద్యోగాల నుంచి దూరం చేయడం"పై జాతీయ కన్వెన్షన్ జరిగింది. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి భారీసంఖ్యలో ఆదివాసీ సంఘాల నేతలు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్ మాట్లాడుతూ మోడీ సర్కార్ ఆదివాసులను వంచించుతోందని విమర్శించారు. ఆదివాసీ హక్కులు, ఉద్యోగాలపై దాడికి పూనుకుందని ధ్వజమెత్తారు. అలాగే ఆదివాసుల భూములను అక్రమంగా గుంజుకుంటుందని దుయ్యబట్టారు. వీటిపై ఎఎఆర్ఎం పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆదివాసీ యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం అవుతున్నారని అన్నారు. అందుకు ప్రధాన కారణం మోడీ సర్కార్ ప్రభుత్వ విధానాలేనని స్పష్టం చేశారు. కన్వెన్షన్‌లో సమర్పించిన డేటా ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ రంగాల నుంచి ఆదివాసీలను ఆశ్చర్యపరిచే విధంగా మినహాయించడాన్ని వెల్లడిస్తుందని అన్నారు. ఇది రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల హక్కును కూడా తీవ్రంగా పలుచన చేయడం స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు.

మంచ్ చైర్‌పర్సన్ జితేంద్ర చౌదరి, మంచ్ జాతీయ కన్వీనర్ పులిన్ బాస్కే మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం మరింత పోరాటాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. దేశంలో ఆదివాసులను ఉద్యోగాలే కాదు.. భూమి , అడవి , సంపద నుంచి దూరం చేస్తోన్నారని, ఇలా ఒక్కొక్కటి ఆదివాసుల నుంచి లాక్కొంటున్నారని విమర్శించారు. ఆదివాసులకు రాజ్యాంగం ప్రకారం రావాల్సిన ఉద్యోగాల కోసం పని చేయాలని కోరారు. దేశ జనాభా (2011 జనాభా లెక్కల ప్రకారం)లో 8.6 శాతం ఆదివాసులు ఉంటే, 7.5 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నారని అన్నారు. ఎందుకు అలా? 8.6 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వచ్చే జనాభా లెక్కల్లో 8.6 శాతం కంటే ఆదివాసీ జనాభా పెరుగుతారని తెలిపారు.

ప్రొఫెసర్ వికాస్ రావల్ సమర్పించిన ముసాయిదా నివేదికలో ఎస్‌టీ జనాభాను తక్కువగా అంచనా వేశారని, అందువల్ల సీ, డీ కేటగిరిల్లో ఎక్కువ ఉద్యోగాలు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టీకరణ చేశారని తెలిపారు. అందులో కూడా ఎస్‌టీలకు తప్పని సరిగా రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2014 మోడీ అధికారంలోకి వచ్చేనాటికి మొత్తం కేంద్ర ప్రభుత్వ పోస్టుల సంఖ్య 32 లక్షలకు పైగా ఉన్నాయని, 2023లో దాదాపు 30 లక్షలకు తగ్గాయని తెలిపారు. 2014లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో దాదాపు 4.2 లక్షల ఖాళీలు ఉన్నాయని, అయితే ఇప్పుడు ఖాళీల సంఖ్య 5 లక్షలు పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నుంచి ధర్మానాయక్, సచిన్, శోభన్ నాయక్, భీంరావు ,ఆంధ్రప్రదేశ్‌నుంచి వి.తిరుపతిరావు, కె.సత్యన్నారాయణ, డి. ప్రభాకర్, బి. తౌడన్న, టి.చిట్టిబాబు, ప్రజా సంఘాల నేతలు కరుమలయన్ (సీఐటీయూ), బి.వెంకట్ (ఎఐడబ్ల్యుయు), అర్చన ప్రసాద్ (ఐద్వా), నత్తు ప్రసాద్ (డీఎస్ఎంఎం), మురళీధరన్ (ఎన్‌పీఆర్‌డీ) తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు

1. ఆదివాసీ జనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్లు అమలు చేయాలి.
2. కాంట్రాక్ట్, డైలీవేజ్, క్యాజువల్, అవుట్‌సోర్సింగ్ ఇలా అన్ని పభుత్వం ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి.
3. ప్రయివేట్ రంగానికి రిజర్వేషన్ విస్తరించాలి.
4. ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, టీచింగ్, ఇతర
అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి.
5. పోస్టుల భర్తీలోనూ, పదోన్నతల్లోనూ రిజర్వేషన్ అమలుపై సమగ్రమైన డేటాను రెగ్యులర్‌గా విడుదల చేయాలి.
6. గ్రేడ్‌లు వారీగా మంజూరైన పోస్టులు, ఖాళీలతో కూడిన రిజర్వేషన్ల పరిస్థితిపై పూర్తిస్థాయి డేటాను ఇవ్వాలి.
7. ఎస్‌టీ కాంట్రాక్ట్ ఉద్యోగుల (గ్రేడ్‌ల వారీగా) డేటా ఇవ్వాలి.
8. ప్రయివేటీకరణ విధానాన్ని రద్దు చేయాలి.



మన షట్లర్ల మెరుపుల్

సింధు, లక్ష్య, గాయత్రి-ట్రెసాలకు టైటిల్స్
సయ్యద్ మోడీ ఇండియా ఓపెన్

లక్నో (ఉత్తరప్రదేశ్) : సయ్యద్ మోడీ ఇండియా ఇంటర్నేషనల్ ఓపెన్‌లో భారత షట్లర్లు మెరిశారు. ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో మన షట్లర్లు హవా చూపించారు. ఐదు విభాగాల్లో ఏకంగా మూడింట విజేతలుగా అవతరించారు. మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు 21-14, 21-16తో చైనా షట్లర్ యు యును చిత్తు చేసింది. వరుస గేముల్లోనే ప్రత్యర్థిని మట్టికరిపించి సుదీర్ఘ విరామం అనంతరం టైటిల్ సొంతం చేసుకుంది. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ లక్ష్యసేన్ చాంపియన్‌గా నిలిచాడు. 21-6, 21-7తో ఇండోనేషియా షట్లర్ జియపై ఏకపక్ష విజయం సాధించాడు. మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి, ట్రెసా జాలి జంట సైతం అదరగొట్టారు. 21-18, 21-11తో చైనా జోడీ జింగ్, లిలపై వరుస గేముల్లో విజయం సాధించారు. పురుషుల డబుల్స్ ఫైనల్లో పృథ్వీ, సాయి ప్రతీక్ జోడీ 14-21, 21-19, 17-21తో మూడు సెట్ల పోరాటంలో చైనా జోడీ చేతిలో ఓటమి చెందారు. మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ పోరులో ధ్రువ్ కపిల, తనీశ క్రాస్టోలు సైతం 21-18, 14-21, 8-21తో థాయ్‌లాండ్ జంట చేతిలో పోరాడి ఓడారు.

హైదరాబాద్ పరాజయం

సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీ

రాజ్‌కోట్ : దేశవాళీ టీ20 టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీలో హైదరాబాద్ మరో ఉత్కంఠ మ్యాచ్‌లో పరాజయం పాలైంది. ఆదివారం పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో 197 పరుగుల ఛేదనలో హైదరాబాద్ 20 ఓవర్లలో 189 పరుగులే చేసింది. కెప్టెన్ తిలక్ వర్మ (9) నిరాశపరిచాడు. రోహిత్ రాయుడు (56), మికిల్ జైస్వాల్ (39), సివి మిలింద్ (55) మెరవటంతో హైదరాబాద్ ఆఖరు వరకు పోటీలో నిలిచింది. 7 పరుగుల తేడాతో పంజాబ్ మెరుపు విజయం సాధించింది. అన్మోల్‌ప్రీత్ (60), నేహల్ వదేరా (31), రమణ్‌దీప్ (39 నాటౌట్) రాణించటంతో పంజాబ్ తొలుత 196/6 పరుగులు చేసింది.

ఉత్సాహంగా పికిల్‌బాల్ టోర్నమెంట్

చాంపియన్స్ అనిరుధ్, విక్రమ్ లగడపాటి



హైదరాబాద్ : ఆద్యంతం ఉత్సాహంగా సాగిన ఆల్ ఇండియా టోర్నమెంట్‌లో అనిరుధ్ సోమ్‌పల్లి, విక్రమ్ లగడపాటి టైటిల్ సాధించారు. ఓ ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మాణం కోసం నిధుల సమీకరణకు కొండాపూర్‌లోని పికిల్‌బాల్ ఏరినాలో డిసెంబర్ 1న టోర్నమెంట్ నిర్వహించారు. ఫండ్ రైజర్ టోర్నమెంట్‌కు విశేష స్పందన రావటంతో రోజంతా మ్యాచులు సాగాయి. పికిల్‌బాల్ పోటీలతో పాటు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన, ఫిట్‌నెస్‌పై వర్క్‌షాపులు నిర్వహిస్తూ సందడిగా జరిగింది. దాసోస్ క్యాబినెట్స్, ఏరెటె హాస్పిటల్స్, నేయ స్కిన్ క్లినిక్ సహా సాత్విక రుచులు ఈ ఫండ్ రైజింగ్ టోర్నమెంట్‌కు మద్దతు పలికాయి.

రాణించిన గిల్, యశస్వి

ఆకట్టుకున్న నితీశ్, వాషింగ్టన్
వార్మప్ మ్యాచ్‌లో భారత్ గెలుపు



కాన్‌బెర్రా (ఆస్ట్రేలియా) : ఏకైక పింక్ బాల్ వార్మప్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా మెరుగైన ప్రదర్శన చేసింది. వర్షం కారణంగా తొలి రోజు ఆట రద్దు కావటంతో.. రెండో రోజు ఇరు జట్లు 46 ఓవర్ల చొప్పున ఆడాయి. భారత బ్యాటర్లు సమిష్టిగా రాణించారు. యువ బ్యాటర్లు శుభ్‌మన్ గిల్ (50, 62 బంతుల్లో 7 ఫోర్లు) అర్థ సెంచరీతో మెరిశాడు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (45, 59 బంతుల్లో 9 ఫోర్లు) తనదైన శైలిలో రాణించాడు. యువ ఆల్‌రౌండర్లు నితీశ్ కుమార్ రెడ్డి (42, 32 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), వాషింగ్టన్ సుందర్ (42 నాటౌట్, 36 బంతుల్లో 5 ఫోర్లు) ఆకట్టుకున్నారు. రవీంద్ర జడేజా (27, 31 బంతుల్లో 3 ఫోర్లు) సైతం మెప్పించాడు. సమిష్టిగా రాణించటంతో 46 ఓవర్లలో భారత్ 257/4 పరుగులు చేసింది. ఆరు వికెట్ల తేడాతో ఆసీస్ పీఎం ఎలెవన్‌పై సాధికారిక విజయం సాధించింది. యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్ (27) ఓపెనింగ్ జోడీ వార్మప్‌లో కొనసాగింది. రోహిత్ శర్మ (3) మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చినా.. పెద్దగా పరుగులు చేయలేదు. విరాట్ కోహ్లికి విశ్రాంతి లభించింది.

తొలుత ఆసీసీ పీఎం ఎలెవన్ 43.2 ఓవర్లలో 240 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ శామ్ (107, 97 బంతుల్లో 14 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో రాణించగా.. టెయిలెండర్ హన్నో జాకబ్స్ (61, 60 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), జాక్ క్లైటన్ (40, 52 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. భారత యువ పేసర్ హర్షిత్ రానా (4/44) నాలుగు వికెట్ల ప్రదర్శన చేశాడు. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా వార్మప్ మ్యాచ్ నుంచి విశ్రాంతి తీసుకున్నాడు. భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్టు ఆడిలైడ్‌లో ఈ నెల 6 నుంచి ఆరంభం కానుంది.

ఐసీసీ చైర్మన్‌గా జై షా

బాధ్యతలు చేపట్టిన అమిత్ షా తనయుడు



దుబాయ్ : కేంద్ర హోంశాఖ మంత్రి కుమారుడు, బీసీసీఐ మాజీ కార్యదర్శి జై షా ఆదివారం నుంచి ఐసీసీలో సరికొత్త శకాన్ని మొదలుపెట్టాడు. 36 ఏండ్ల జై షా.. డిసెంబర్ 1న ఐసీసీ కొత్త చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఈ పదవి చేపట్టిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు నెలకొల్పాడు. 'ఐసీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఐసీసీ డైరెక్టర్లు, సభ్య దేశాల మద్దతుకు ధన్యవాదాలు. లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ ఉండబోతున్న తరుణంలో బాధ్యతలు చేపట్టడం ఉత్సాహంగా ఉంది. అందరి సహకారంతో ఆటను పురోగతి బాటలో నడిపించేందుకు కృషి చేస్తానని' జై షా తెలిపారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా, ఐసీసీ ఫైనాన్స్-కమర్షియల్ అఫైర్స్ కమిటీ చైర్మన్‌గా జై షా పని చేశారు.

ఐసీసీ చైర్మన్‌గా జై షా తొలి వారంలోనే కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ప్రస్తుతం పీటముడి నెలకొంది. టోర్నమెంట్ పూర్తిగా పాకిస్థాన్‌లో జరగాలని పీసీబీ పట్టుబడుతోండగా.. భారత్ మాత్రం హైబ్రిడ్ మోడల్‌కు మొగ్గుచూపిస్తుంది. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదంలో ఉన్న పీసీబీ.. హైబ్రిడ్ మోడల్‌లో భారత మ్యాచ్‌లను దుబాయ్ లేదా ఇతర తటస్థ వేదికపై నిర్వహించేందుకు అంగీకరించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకట్రెండు రోజుల్లో ఈ అంశంపై పూర్తి స్పష్టత రానుంది.

నవచిత్రం

క్రేజీ కాంబినేషన్


వరుణ్ తేజ్

హీరో వరుణ్ తేజ్, డైరెక్టర్ మేర్లపాక గాంధీ వంటి క్రేజీ కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందనుంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్‌తో వరుణ్ తేజ్ చేస్తున్న తొలి చిత్రమిది. అయితే వరుణ్ తేజ్ గతంలో బ్లాక్ బస్టర్ 'కంచె' కోసం ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో జతకట్టారు. ఈ చిత్రం విమర్శకులు, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంది. యువి క్రియేషన్స్‌లో బ్లాక్ బస్టర్ 'ఎక్స్‌ప్రెస్ రాజా'ని అందించిన డైరెక్టర్ మేర్లపాక గాంధీ ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి ఒక యూనిక్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చిలో రెగ్యులర్ షూటింగ్‌ని ప్రారంభించుకోనుంది. డైరెక్టర్ మేర్లపాక గాంధీ అద్భుతమైన స్క్రిప్ట్‌ని రెడీ చేసిన ఈ ప్రాజెక్ట్‌లో వరుణ్ తేజ్ ఫ్రెష్, యూనిక్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు.

'మా బ్యానర్ల ద్వారా ఎప్పటికప్పుడు వైవిధ్యమైన చిత్రాలను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నాం. ఆ లక్ష్యంలో భాగంగానే వరుణ్‌తేజ్, మేర్లపాక గాంధీ వంటి డిఫరెంట్ కాంబినేషన్‌లో ఈ సినిమాని నిర్మిస్తున్నాం. ఈ క్రేజీ కాంబినేషన్‌లో సినిమాని అనౌన్స్ చేసిన దగ్గర్నుంచి చాలా పాజిటివ్ బజ్ క్రియేట్ అవ్వడం ఆనందంగా ఉంది' అని మేకర్స్ తెలిపారు.



సంగీతం ఉన్నంత కాలం..

అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవితం మీద తెరకెక్కిన బయోపిక్ 'ఘంటసాల ది గ్రేట్'. కృష్ణ చైతన్య టైటిల్ పాత్ర పోషించారు. ఇందులో ఘంటసాల భార్య సావిత్రి పాత్రలో కృష్ణ చైతన్య భార్య మృదుల నటించారు. సిహెచ్ రామారావు దర్శకత్వంలో సిహెచ్ శ్రీమతి ఫణి నిర్మించారు. ఫిబ్రవరి 14న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఆదివారం ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రిలీజ్ డేట్ పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ఆర్.నారాయణమూర్తి, నిర్మాత అశోక్ కుమార్, సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్, నటులు అశోక్ కుమార్, సుబ్బరాయ శర్మ, నటి జయవాణి, నిర్మాత దామోదర ప్రసాద్, దర్శకులు కర్రి బాలాజీ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, 'ఘంటసాల జీవితం గురించి నవ తరానికి, యువ తరానికి, నేటి తరానికి తెలియచెప్పే కార్యక్రమం కావడంతో వచ్చాను. ఘంటసాల సమగ్ర జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకుని సినిమా తీశామని, అన్ని విషయాలు స్పృశించామని మేకర్స్ తెలిపారు. స్వాతంత్ర సమరయోధుడిగా, ప్రజా గాయకుడిగా, ప్రముఖ సంగీత దర్శకుడిగా, అన్నింటికీ మించి అమర గాయకుడిగా దేశానికి, తెలుగు ప్రజలకు పరిచయస్తులు. సంగీతం ఉన్నంత కాలం ఆయన ప్రజల మనసుల్లో ఉంటారు' అని తెలిపారు.

'ఘంటసాల పాట అందరికీ తెలుసు. ఆ పాట ఎంత గొప్పదో తెలుసు. కానీ, ఆయన వ్యక్తిత్వం చాలా కొంతమందికే తెలుసు. కృషితో నాస్తి దుర్భిక్షం, వినయంతో విద్య ప్రకాశిస్తుందని చెప్పడానికి నిలువెత్తు నిదర్శనం ఘంటసాల. ఆయన వ్యక్తిత్వాన్ని, ఆ జీవితాన్ని మా సినిమాలో చూపించడం జరిగింది. భారతదేశ సినిమా చరిత్రలో ఏ గాయకుడి మీద పూర్తి స్థాయి నిడివి సినిమా రాలేదు' అని దర్శకులు సిహెచ్ రామారావు చెప్పారు.

దిగ్విజయంగా 80 వసంతాలు

ఏఎన్నార్... తెలుగు చలన చిత్ర చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్న నటుడు. తన అసమాన నటనా ప్రతిభతో అందరినీ అలరించి సినీ పరిశ్రమలో అప్రహాతిత ప్రయాణాన్ని కొనసాగించారు.

ఆయన కథానాయకుడిగా వెండితెరకు పరిచయం అయిన చిత్రం 'శ్రీ సీతా రామ జననం'. 1-12-1944వ తేదీన విడుదలైన ఈ సినిమా ఆదివారంతో సరిగ్గా 80 వసంతాలు పూర్తి చేసుకోవడం విశేషం. అత్యంత పిన్న వయస్కుడైన తొలి కథానాయకుడిగా అక్కినేని ఈ చిత్రంతో చరిత్ర సృష్టించారు.

అలాగే తొలి చిత్రంతోనే కథానాయకుడిగా శ్రీ రాముని పాత్ర ధరించిన ఏకైక నటుడిగానూ ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని పొందారు.

ఘంటసాల బలరామయ్య స్వీయ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పద్యాలను ఏఎన్నార్ సొంతగా పాడారు.

ప్రతిభా ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన ఈ చిత్రానికి సంగీత దర్శక ద్వయం ప్రభల సత్యనారాయణ, ఓగిరాల రామచంద్రరావు సంగీతం సమకూర్చారు. వీరిద్దరి కంపోజిషన్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమా అప్పట్లోనే విజయవాడలోని దుర్గా కళామందిర్ థియేటర్‌లో శతదినోత్సవాన్ని జరుపుకుంది. ఏఎన్నార్ నట జీవితంలో ఇదొక రికార్డ్ కూడా. నటించిన తొలి చిత్రమే శతదినోత్సవం జరుపుకున్న నటుడిగా గుర్తింపు పొందడమే కాకుండా ఏఎన్నార్ సుదీర్ఘ సినీ ప్రయాణానికి మంచి బీజం వేసిన సినిమాగానూ ఇది నిలిచింది. 80 ఏండ్ల క్రితం ఈ చిత్రంతో కథానాయకుడిగా వెండితెరపై ప్రారంభమైన అక్కినేని నట జీవితం కోట్లాదిమంది హృదయాలను హత్తుకుంటూ, స్ఫూర్తిదాయకంగా నిలిచింది.


అక్కినేని నాగేశ్వరరావు


శ్రీలీల, నితిన్

ఆ అంచనాలకు మించి..

హీరో నితిన్ నటించిన కొత్త సినిమా 'రాబిన్‌హుడ్'. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం ఈనెల 25న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

నితిన్, వెంకీ కుడుమల కాంబినేషన్‌లో విడుదలైన చిత్రం 'భీష్మ'. హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా విశేష ఆదరణ పొంది, బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీంతో ఇదే కాంబోలో రూపొందిన 'రాబిన్‌హుడ్'పై అందరిలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే ఇప్పటివరకు విడుదలైన ఈచిత్ర టీజర్, పాటలకు మంచి స్పందన లభించింది. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై హ్యూజ్ బజ్ క్రియేట్ అయ్యింది. అందరి అంచనాలకు మించి ట్రైలర్ ఉండబోతోందని దర్శకుడు వెంకీ కుడుమల ఇటీవల మీడియా సమావేశంలో చెప్పారు. అలాగే తాను, వెంకీ కలిసి చేస్తున్న సెకండ్ ఫిల్మ్ ఇదని, 'భీష్మ' మ్యాజిక్ ఈ సినిమాతో మళ్లీ రిపీట్ అవుతుందని స్ట్రాంగ్‌గా బిలీవ్ చేస్తున్నట్లు హీరో నితిన్ అన్నారు. శ్రీలీలతో కూడా తనది సెకండ్ ఫిల్మ్ అని, ఈ సినిమాతో తమ పెయిర్ హిట్ పెయిర్ అనిపించుకుంటుందని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

భిన్న కాన్సెప్ట్


నాగశౌర్య

హీరో నాగ శౌర్య తన నూతన చిత్రాన్ని కొత్త దర్శకుడు రామ్ దేశిన (రమేష్) దర్శకత్వంలో చేస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వైష్ణవి ఫిలింస్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు.


తాజాగా ఈ సినిమా నయా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నారు.

ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే 60శాతం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. త్వరలో టైటిల్, ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

'పవర్‌ఫుల్ కంటెంట్‌తో ఈ కథని నూతన దర్శకుడు రామ్‌దేశిన రాసుకున్న విధానంగా చాలా బాగుంది. ఇప్పుడొస్తున్న సినిమాల మాదిరిగా కాకుండా ప్రతీదీ చాలా డిఫరెంట్‌గా ఉండేలా ఆయన డిజైన్ చేసుకున్నారు. ఈ ఫ్రెష్‌నెస్ కచ్చితంగా స్క్రీన్ మీద కనిపిస్తుంది. అలాగే హీరో నాగశౌర్య పోషించిన పాత్రలతో పోలిస్తే ఇందులో ఆయన పాత్ర సైతం చాలా వినూత్నంగా ఉంటుంది. ఇది తప్పకుండా ఆయన కెరీర్‌కి బాగా ఉపయోగపడే పాత్రగా నిలుస్తుందనే నమ్మకం ఉంది. ఆద్యంతం ప్రేక్షకులను అలరించే అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి' అని నిర్మాత చింతలపూడి శ్రీనివాసరావు తెలిపారు.

సముద్రఖని, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, పృథ్వి, అజయ్, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్ చంద్ర, శివన్నారాయణ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి డీవోపీ: రసూల్ ఎల్లోర్, సంగీతం: హారిస్ జైరాజ్, ఆర్ట్: రాజీవ్‌నాయర్, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, పృథ్వీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుధాకర్ వినుకొండ.

క్రిస్మస్ కానుకగా రిలీజ్


కిచ్చా సుదీప్

క్రిస్మస్ సీజన్‌ని క్యాష్ చేసుకోవడానికి మరో సినిమా రంగంలోకి దిగింది.

ఇప్పటికే క్రిస్మస్ పండగ సందర్భంగా నితిన్ 'రాబిన్ హుడ్', వెన్నెలకిషోర్ 'శ్రీకాకుళం షెర్లాక్‌హోమ్', కొత్త నటీనటులు నటించిన 'పతంగ్'తోపాటు కీర్తిసురేష్ బాలీవుడ్‌లోకి అడుగిడుతూ నటించిన 'బేబీ జాన్' చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు ప్రకటించాయి.

ఈ నేపథ్యంలో హీరో కిచ్చా సుదీప్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'మ్యాక్స్' చిత్రం కూడా క్రిస్మస్ పండగ కానుకగా ఈనెల 25న విడుదల కానుంది.

వరలక్ష్మీ శరత్‌కుమార్, సునీల్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ బ్యానర్స్ పై కలైపులి ఎస్ థాను నిర్మించారు. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించారు. ఈ సినిమా కన్నడ, హిందీతోపాటు తెలుగులోనూ ఈనెల 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోందని చిత్ర బృందం తెలిపింది.

ఈ చిత్రంలో అర్జున్ మహాక్షయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కిచ్చా సుదీప్ కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఈ సినిమా టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. దీంతో తెలుగులోనూ ఈ సినిమాపై హై ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి. అలాగే ఈనెల 25న పలు చిత్రాలు విడుదలవుతున్నప్పటికీ తెలుగులో సుదీప్‌కి ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ చిత్రానికి కూడా భారీ ఓపెనింగ్స్ వస్తాయని మేకర్స్ నమ్మకంతో ఉన్నారు అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ - శేఖర్ చంద్ర, ఎడిటింగ్ - ఎస్ఆర్ గణేష్ బాబు, మ్యూజిక్ - అజనీష్ లోకనాథ్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బీ అలర్ట్

- ఉత్తర తెలంగాణ పోలీసులను అప్రమత్తం చేసిన డీజీపీ
- పోలీసుల అనుమతి లేనిదే మారుమూల ప్రాంతాలకు వెళ్లొద్దు
- ప్రజాప్రతినిధులకు అధికారుల సూచనలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ములుగు జిల్లాలో ఆదివారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఉత్తర తెలంగాణ పోలీసు యంత్రాంగాన్ని రాష్ట్ర డీజీపీ జితేందర్ అప్రమత్తం చేశారు. జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన కారణంగా ప్రతీకార చర్యలకు పాల్పడే ప్రమాదమున్నదనీ, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా మెలగాలని ఆయన హెచ్చరించినట్టు తెలిసింది. ములుగుతో పాటు, ఉత్తర తెలంగాణలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సాయుధ పోలీసుల గస్తీని విస్తృతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాన్ని ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతంలో సాయుధ గ్రేహౌండ్స్‌తో పాటు సీఆర్పీఎఫ్ బలగాలను మోహరించి కూంబింగ్ ఆపరేషన్‌ను కొనసాగించాలని కూడా ఆయన దిశానిర్దేశం చేసినట్టు తెలిసింది. ఇదిలాఉంటే, ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని మారుమూల ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు పర్యటించే ముందు పోలీసులకు సమాచారమిచ్చి వెళ్లాలని కూడా ఆయా జిల్లాల ఎస్పీలు సూచించారు. కాగా, ములుగు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ నేపథ్యంలో తాజా పరిస్థితిని ఇంటెలిజెన్స్, ఎస్‌ఐబీ ఉన్నతాధికారులతో పాటు రీజియన్ ఐజీలతో డీజీపీ జితేందర్ మాట్లాడి.. పరిస్థితిని సమీక్షించారు. అలాగే, గ్రేహౌండ్స్, ఎస్‌ఐబీ ఉన్నతాధికారులు ఉత్తర తెలంగాణలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి, మావోయిస్టుల కదలికలకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. ఇటీవలి కాలంలో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో 70 మందికి పైగా మావోయిస్టులు మరణించటం, మరోవైపు రాష్ట్రంలో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవటంతో రీజియన్ ఐజీలతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని ఎస్పీలు అప్రమత్తంగా మెలగాలనీ, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా ఇంటెలిజెన్స్ అధికారులు హెచ్చరించినట్టు తెలిసింది.

హెచ్‌ఐవీ నియంత్రణకు పటిష్ట చర్యలు

- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

తిరువనంతపురం : కేరళలో ఎయిడ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. డిసెంబరు 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫేస్‌బుక్‌లో విజయన్ ఈ మేరకు ఒక పోస్టు చేశారు. ప్రపంచవ్యాప్తంగా హెచ్‌ఐవి సోకిన వ్యక్తుల పునరావాసం కల్పించడంలోనూ, వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలోనూ ప్రజల భాగస్వామ్యాన్ని నిర్ధారించడాన్ని ఈ దినోత్సవం గుర్తు చేస్తుందని పోస్టులో తెలిపారు. కేరళలో హెచ్‌ఐవి సోకిన వ్యక్తుల సాంద్రత తక్కువగానే ఉన్నప్పటికీ, ఇక్కడ ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. వ్యాధి నివారణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని, ఈ వ్యాధిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ప్రకారం 2030 నాటికి కొత్త కేసులు లేని పరిస్థితిని సృష్టించాలని, అయితే ఈ లక్ష్యాన్ని కేరళ చాలా ముందుగానే 2025 నాటికే చేరుకునేలా కృషి చేస్తున్నామని విజయన్ తెలిపారు. ఈ మహమ్మారిని అరికట్టడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు.

కువైట్ విమానాశ్రయంలో భారతీయుల అవస్థలు



కువైట్: ముంబయి నుంచి ఇంగ్లండ్‌లోని మాంచెస్టర్‌కు బయల్దేరిన గల్ఫ్ ఎయిర్ విమానం కువైట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. దీంతో ఇందులో ప్రయాణిస్తున్న భారతీయులు కువైట్ విమానాశ్రయంలోనే చిక్కుకుపోయారు. అమెరికా, ఇంగ్లండ్ పాస్‌పోర్టులు కలిగిన వారికి మాత్రమే హోటల్ సదుపాయాలు అందించడంతో ఆహారానికి, తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు 13 గంటలకు పైగా 100 మంది భారత్, పాక్‌కు చెందిన పౌరులు విమానాశ్రయంలో చిక్కుకొని తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. ఎయిర్‌పోర్టు అధికారులతో ప్రయాణికులు వాగ్వాదానికి దిగిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వ్యవహారంపై కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ప్రయాణికులకు కలిగిన తీవ్ర అసౌకర్యాన్ని గల్ఫ్ ఎయిర్ దృష్టికి తీసుకెళ్లి వసతి కోసం ఏర్పాట్లు చేసేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొంది.

మహారాష్ట్రను అవమానించడమే

- సిఎం ఎంపికలో జాప్యంపై ఆదిత్య థాకరే

ముంబయి : మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి వారం రోజులైనా ముఖ్యమంత్రి పేరును ఖరారు చేయడంపై బిజెపి నాన్చుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో బిజెపి తీరుపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరగడం మహారాష్ట్రను అవమానించడమేనని శివసేన (యుబిటి) ఎమ్మెల్యే ఆదిత్య థాకరే తప్పుబట్టారు. రాష్ట్రం పట్ల బిజెపి నిర్లక్ష్య ధోరణికి ఇది నిదర్శనమన్నారు. ఎన్నికల సంఘం (ఇసిఐ) అందించిన సహకారాన్ని కూడా అవమానించడమేనని ఆయన విమర్శించారు. గవర్నర్ వద్ద సంఖ్యా బలం చూపకుండానే ఏకపక్షంగా ప్రమాణ స్వీకార తేదీని ప్రకటించడం అరాచకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో అధికార మహాయుతి తీరు చూస్తుంటే.. నిబంధనలు కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే వర్తిస్తాయని, అధికార పార్టీలకు కాదని తెలుస్తోందని వ్యాఖ్యానించారు. ఒకవేళ ప్రతిపక్షం ఎన్నికల్లో విజయం సాధించి, ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకపోతే.. ఈ పాటికే కేంద్రంలోని మోడీ సర్కార్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి ఉండేదని అన్నారు.

రోగిని తరలిస్తున్న అంబులెన్స్‌కు ప్రమాదం

- నలుగురి మృతి

భోపాల్ : ఒక రోగిని కర్నూలు జిల్లా నుంచి బీహార్ తరలిస్తున్న అంబులెన్స్ ప్రమాదానికి గురవడంతో నలుగురు ప్రాణాలు కోల్పోయిన సంఘటన మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో జరిగింది. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో ఆదివారం ఉదయం ఓ పాదచారుడిని ఢీకొట్టిన అంబులెన్సు ఆ తర్వాత స్తంభాన్ని ఢీకొట్టి బోల్తా పడినట్లు పోలీసులు వెల్లడించారు. జబల్‌పూర్ -నాగ్‌పూర్ హైవే (ఎన్‌హెచ్ 34)పై చోటుచేసుకున్న ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా.. ఐదుగురికి గాయాలైనట్లు తెలిపారు.

అనిష్ షా (18) అనే రోగిని కర్నూలు నుంచి బీహార్‌లోని చంపారన్‌లో తమ స్వగ్రామానికి తరలిస్తుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాదం సమయంలో అంబులెన్సులో ఇద్దరు డ్రైవర్లతో పాటు అనిష్ షా కుటుంబ సభ్యులు ఆరుగురు ఉన్నారు. మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో పాదచారుడిపైకి దూసుకెళ్లిన అంబులెన్సు.. ఆ తర్వాత ఓ స్తంభాన్ని ఢీకొట్టి బోల్తా పడటంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మృతులను ప్రమిత షా (35), ప్రిన్స్ షా (4), ముకేశ్ షా (36), సునీల్ షా (40)గా గుర్తించారు. క్షతగాత్రులను జబల్‌పూర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

'స్వగృహ' వేలం 'వర్రీ'



17 ఏండ్లుగా పలుమార్లు టెండర్లకు పిలుపు

- ధర భారీగా ఉండటంతో ముందుకు రాని కాంట్రాక్టర్లు
- ఈసారైనా ప్రభుత్వ ప్రయత్నం ఫలించేనా..?
- జిల్లాలో వృధాగా రూ.250 కోట్ల భవనాలు, స్థలాలు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు 2007లో అప్పటి ప్రభుత్వం రాజీవ్ స్వగృహ పథకాన్ని ప్రవేశపెట్టింది. రూ.కోట్ల విలువచేసే అపార్ట్‌మెంట్‌లను నిర్మించింది. కానీ అవి అప్పటినుంచి వృధాగానే ఉంటున్నాయి. దాంతో రాష్ట్రవ్యాప్తంగా రూ.వేల కోట్ల విలువ చేసే రాజీవ్ స్వగృహ ఇండ్లు, భూములు వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పలుమార్లు టెండర్లు పిలిచినా దాఖలుకు ఎవరూ ఆసక్తి చూపించడం లేదు. రూ.250 కోట్లకు పైగా విలువైన భవనాలు, భూములు వృథాగా ఉండటంతో ప్రభుత్వం వీటిని విక్రయించి సొమ్ము చేసుకోవాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా వృధాప్రయాసే అవుతోంది.

ఈ సారైనా ముందుకు వచ్చేనా..?

స్వగృహ సముదాయాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. వేలం వేసేందుకు నిర్ణయించినా ధర నిర్ణయంపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. గతం కన్నా ప్రస్తుత మార్కెట్ ధరలు పెరిగిన దృష్ట్యా చదరపు అడుగు ధర రూ.3వేల పైనే ఉండే అవకాశాలు ఉన్నాయి. సుమారు 7,60,104 చదరపు అడుగుల్లో ఇండ్ల సముదాయం విస్తరించి ఉంది. ప్రభుత్వానికి రూ.250 కోట్లకుపైగా ఆదాయం సమకూరనుంది. రెండో దశ నిర్మాణం కోసం కేటాయించిన సుమారు ఏడెకరాల ఖాళీ స్థలాన్ని వేలం వేస్తే అదనంగా రూ. 20-30 కోట్ల ఆదాయం లభిస్తుంది. కానీ టెండర్ల దాఖలు పైనే అనుమానాలు ఉన్నాయి. రాజీవ్ స్వగృహ ఇండ్ల సముదాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం పలుమార్లు యత్నించినా విఫలమైంది. 2022 మార్చి 24 నాటికి దీన్ని వేలం వేసేందుకు జలజ టౌన్‌షిప్ పేరు మార్చి జీహెచ్ఎంసీకి అప్పగించింది. చదరపు గజానికి రూ.1500 నుంచి రూ.2వేలు ధర నిర్ణయించి వేలం నిర్వహించగా ఎవరూ ముందుకు రాలేదు. ఇండ్ల వారీగా కాకుండా బ్లాకుల వారీగా విక్రయించేందుకు చేసిన ప్రయత్నాలూ విఫలమయ్యాయి. ఆ తర్వాత 2023లో మరోసారి విక్రయించేందుకు వేలం నిర్వహించాలనుకుంది. కానీ ఆ నిర్ణయాన్నీ ఉపసంహరించుకుంది.

ధర సగానికి సగం తగ్గిస్తేనే ఆసక్తి..

ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి పంచాయతీ పరిధిలో 576 రాజీవ్ స్వగృహ ఇండ్ల సముదాయంలో భాగంగా 9.23 ఎకరాల సువిశాల ప్రాంగణంలో తొమ్మిది ఫ్లోర్లు, ఎనిమిది బ్లాకులుగా నిర్మాణ పనులు చేపట్టింది. ఎనిమిది బ్లాకుల్లో 288 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, మరో 288 మూడు పడక గదుల ఇండ్ల నిర్మాణం చేపట్టింది. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం 2009లో పనులు ఆగిపోయాయి. ప్రభుత్వం దాదాపు రూ.60 కోట్లు వెచ్చించినా ఫలితం లేకుండా పోయింది. సేకరించిన డిపాజిట్లను తిరిగి చెల్లించాల్సి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా రాజీవ్ స్వగృహ ఇండ్ల సముదాయాలను సద్వినియోగం చేసుకోలేకపోగా.. రూ.వేలకోట్ల విలువైన ఆస్తులు వృధాగా ఉండటం ప్రభుత్వానికి భారంగా మారింది. రోజురోజుకు నిర్మాణాలు పాతబడటం, వాటి నిర్వహణ కూడా లేకపోవడంతో దెబ్బతింటున్నాయి. కాబట్టి వాటిని ఏదో ఒక రకంగా విక్రయించాలనే ప్రభుత్వ ప్రయత్నం మంచిదే కానీ ధర అధికంగా ఉందనే భావన కాంట్రాక్టర్లలో ఉండటంతో పలుమార్లు వేలానికి పిలిచినా ఎవరూ ముందుకు రావడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. భవనాల్లో చదరపు గజం రూ. 3000 కాకుండా రూ.1500 లోపు ఉంటే వేలం ప్రక్రియ కొంతమందికి ఉపయోగపడే అవకాశం ఉందని స్థానిక రియల్టర్ల అభిప్రాయం.

విద్యా సంస్థలు నడపడం చేతకాకపోతే మాకు అప్పగించు

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురుకుల బాట
- శేరిగూడ సాంఘిక, కేజీబీవీ సందర్శన
- అనుమతి లేకుండా హాస్టల్‌లోకి ప్రవేశించారంటూ ఆర్ఎస్‌పై శేరిగూడ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

విద్యా సంస్థలు నడపడం చేతకాకపోతే తమకు ఆ శాఖలు అప్పగించాలని ముఖ్యమంత్రికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. బీఆర్ఎస్ గురుకుల బాటలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ సాంఘిక సంక్షేమ గురుకులం, వినోబానగర్‌లోని కస్తూర్బా గాంధీ వసతి గృహాలను బీఆర్ఎస్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పలు సమస్యలను బీఆర్ఎస్ బృందం దృష్టికి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలను సందర్శిస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షేమ గురుకులం, కస్తూర్బా గాంధీ హాస్టల్లో సందర్శించామని తెలిపారు. దీన్ని కూడా అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. గురుకులాలను సందర్శిస్తే అరెస్టులు చేయడం దారుణమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే గురుకులాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. ఇప్పుడు అనేక సమస్యలతో గురుకులాలు కొట్టుమిట్టడుతున్నాయని, ముఖ్యంగా విద్యార్థులకు ఆడుకోవడానికి మైదానం, కనీస అవసరాలైన దుస్తులు, షూ, బెడ్ షీట్స్ ఇప్పటివి అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, కమిటీ సభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆంజనేయగౌడ్, వాసుదేవరెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మెన్ భరత్‌కుమార్, బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజకుమార్, మాజీ ఎంపీపీ కృపేష్, నాయకులు జర్కోని రాజు, ప్రవీణ్‌కుమార్, టిల్లు, కరుణాకర్, తదితరులున్నారు.

ఆర్ఎస్‌పై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ఎలాంటి అనుమతులు లేకుండా ప్రయివేట్ వ్యక్తులు హాస్టల్లోకి ప్రవేశించారంటూ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు కేసు నమోదు చేశారు. శేరిగూడలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ప్రశాంతంగా చదువుతున్న విద్యార్థులకు, డ్యూటీలో ఉన్న టీచర్లకు అంతరాయం కలిగిస్తూ బీఆర్ఎస్ బృందం హాస్టల్‌లోకి ప్రవేశించినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు కాంపౌండ్ గోడ లేకపోవడంతో, ప్రజలు సులభంగా క్యాంపస్‌లోకి ప్రవేశించారని, విద్యార్థుల నుంచి వ చ్చిన ప్రతి స్పందనలను హైలైట్ చేస్తూ ప్రస్తుత పరిపాలనకు వ్యతిరేకంగా మాట్లాడమని విద్యార్థులను ప్రేరేపించడానికి ప్రయత్నించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఏపీలో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఆందోళన



విజయవాడ : టిడిపి కూటమి ప్రభుత్వం విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపనుందని, పెంచుతున్న కరెంటు ఛార్జీలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. విజయవాడ బీసెంట్ రోడ్డులోని మహంతి మార్కెట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా జరిగింది. ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని, అదానీ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని నినదించారు. ధర్నానుద్దేశించి కాశీనాథ్ మాట్లాడుతూ కరెంటు ఛార్జీలు పెంచబోమని టిడిపి కూటమి నాయకులు ఎన్నికల ముందు చెప్పారని, అధికారంలోకి వచ్చాక దశల వారీగా ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.9,412 కోట్ల మేర భారాలు మోపుతున్నారని, ఇచ్చిన హామీని విస్మరించడం తగదన్నారు.

అదానీ లాభాల కోసం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం పరితపిస్తున్నాయని, ప్రజల ప్రయోజనాలను ఆలోచించే పరిస్థితుల్లో లేవని ధ్వజమెత్తారు. గతంలో కరెంటు ఛార్జీలు పెంచడం వల్లనే టిడిపి అధికారం కోల్పోయిందని, మరలా అదే దుస్థితి టిడిపి కూటమి ప్రభుత్వానికి ఏర్పడుతుందని హెచ్చరించారు. అవినీతిలో కూరుకుపోయిన అదానీని కాపాడటం కోసం మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ వెంపర్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని, ఉరితాళ్లుగా తయారైన స్మార్ట్ మీటర్లను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు, టి.ప్రవీణ్, నగర కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీనివాస్, ఎస్.కె పీరు సాహెబ్, పి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పౌరసంబంధాలు ప్రగతికి మార్గదర్శకాలు

మహీంద్రా యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ శశి నంజుండియా



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అన్నిరంగాల్లోనూ పౌరసంబంధాలు (పీఆర్) ప్రగతికి మార్గదర్శకాలుగా నిలుస్తాయని మహీంద్రా యూనివర్సిటీ డీన్ (స్కూల్ ఆఫ్ మీడియా) ప్రొఫెసర్ శశి నంజుండియా అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహా సాంకేతికత ఎంత పెరిగినా పౌరసంబంధాల ప్రాధాన్యత ఏమాత్రం తగ్గబోదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల సహకారంతో పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక బూట్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్గోరిథం యుగంలో పీఆర్ పాత్ర పెరిగిందని వివరించారు. పీఆర్‌కు కొత్త పేర్లను జోడిస్తున్నారే తప్ప, దాని మూలాలు మాత్రం ఎప్పటిలాగే ఉన్నాయని తెలిపారు. సమాచారాన్ని మనస్సును కదిలించే విధంగా ప్రెజెంటేషన్ చేయడం గొప్ప కళ అని చెప్పారు. సాంకేతికత పెరిగే కొద్దీ పీఆర్‌లో సవాళ్లు కూడా పెరుగుతున్నాయనీ, వాటిని అధిగమించడానికి నిరంతర అధ్యయనం, ఆసక్తి, ఆధునికత ఉండాలని సూచించారు. వోక్సెన్ యూనివర్సిటీ డీన్ (స్కూల్ ఆఫ్ లా) ప్రొఫెసర్ జోష్ డాల్రింపుల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ సొంత ప్రయోజనాల కోసం నెట్‌వర్కింగ్‌పై దృష్టి పెట్టాలనీ, ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ బాగుంటేనే భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవడం తేలిక అవుతుందని చెప్పారు. ఎన్ఎండీసీ కార్పొరేట్ కమ్యూనికేషన్ హెడ్ జై ప్రకాష్, ఆలిండియా రేడియో ప్రోగ్రాం హెడ్ ఎస్ రమేష్, ప్రొఫెసర్ కింగ్‌స్టన్ జే, అనిందితా ముఖర్జీ సిన్హా, ముక్తాకుమార్, మృణాళ్, పీఆర్ఎస్ఐ జాతీయ న్యాయ సలహాదారు వై బాబ్జీ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ ఎమ్ శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయా రంగాల్లోని ప్రముఖులు చర్చలు నిర్వహించారు.

భోపాల్ విషాదంపై ముందే హెచ్చరించిన న్యాయవాది !



భోపాల్ : నలభై ఏళ్ల క్రితం మధ్యప్రదేశ్‌లో జరిగిన దుర్ఘటన గురించి ఒక న్యాయవాది ముందే హెచ్చరించారు. భోపాల్‌ని యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుంచి వెలువడిన విషవాయువులు పెను విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. అయితే, ఆ ఘటనకు సంబంధించిన పలు కీలక విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఫ్యాక్టరీ నుంచి విషవాయువులు వెలువడుతున్నాయని, దాన్ని మూసివేయాలని ఘటనకు ముందే నోటీసులు పంపినట్టు షానవాజ్ ఖాన్ (75) అనే న్యాయవాది తెలిపారు. అయితే, ఈ హెచ్చరికలను ఫ్యాక్టరీ యాజమాన్యం కొట్టిపారేసిందని వెల్లడించారు.

1983 మార్చి 4న యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్‌కు షానవాజ్ లీగల్ నోటీసులు పంపారట. 'ప్లాంట్ జనావాసాల మధ్య ఉంది. దీని నుంచి వెలువడుతున్న విషపూరిత వాయువులు, రసాయనాల నిల్వలతో సమీప కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే 50 వేల మంది ప్రాణాలకు హాని కలుగుతుంది. 15 రోజుల్లోపు మీ ఫ్యాక్టరీలో విషవాయువులు, ప్రమాదకర రసాయనాల వినియోగాన్ని నిలిపివేయాలి. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుంది' అని తాను నోటీసులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. 1981లో ఆ ఫ్యాక్టరీలో పనిచేసే ఓ కార్మికుడు విషవాయువు లీకవడంతో మృతి చెందారని ఖాన్ తెలిపారు. ఆ తర్వాత అక్కడ పలు మార్లు ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడంతో స్థానిక ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని వెల్లడించారు. ఈ క్రమంలోనే తాను యూసీఐఎల్‌కి లీగల్ నోటీసులు పంపించానన్నారు. అయితే, వాటిని యూసీఐఎల్ కొట్టిపారేసిందని ఖాన్ తెలిపారు. భోపాల్‌లో 1984 డిసెంబర్ 2న అర్ధరాత్రి విష వాయువులు లీక్‌అయిన దుర్ఘటనలో 3,787 మంది ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 5లక్షల మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దాని బాధితులు ఇంకా న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారు.

సెకి ఒప్పందంపై సంకోచమెందుకు ?

రద్దుకు మార్గాలున్నాయి

- అదాని ప్రాజెక్టులపై దర్యాప్తు చేపట్టండి : సీఎంకు ఇఎఎస్ శర్మ లేఖ



అమరావతి : అదాని - సెకి - రాష్ట్రప్రభుత్వం మధ్య జరిగిన విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకోవచ్చునని కేంద్ర మాజీ కార్యదర్శి ఇఎఎస్ శర్మ రాష్ట్రప్రభుత్వానికి సూచించారు. ఈ ఒప్పందాన్ని రద్దు చేయడంలో రాష్ట్రప్రభుత్వం సంకోచించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇటీవల ఆయన లేఖ రాశారు. 2014 నుంచి ప్రభుత్వాలు అదాని కంపెనీలకు ఎన్నో విధాలుగా భూములను, ఇతర వనరులను ఉదారంగా ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఈ అంశాలపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయడం అవసరమని పేర్కొన్నారు. అదాని కుంభకోణానికి సంబంధించిన సెకి ఒప్పందాన్ని రద్దుచేయడం వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు రావని భయపడుతున్నట్లు తెలుస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంలో సంకోచించాల్సిన అవసరం లేదని, ముడుపులు చెల్లించి, ప్రజలకు నష్టం కలిగించే పెట్టుబడిదారులను రాష్ట్రం బహిష్కరించాలని డిమాండ్ చేశారు. చట్టాలను గౌరవించి, ప్రజా ప్రయోజనాలు నెరవేర్చే పెట్టుబడులనే రాష్ట్రం ప్రోత్సహించాలని కోరారు. అదాని సెకి ఒప్పందంలో కొన్ని క్లాజ్‌ల కింద, ప్లాంట్ యాజమాన్యాలు ముడుపులు చెల్లించిన విషయాల ఆధారంగా, ఫోర్స్ మేజర్ కింద ప్రభుత్వ ఒప్పందాన్ని రద్దు చేసే అవకాశం ఉందని వివరించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రప్రభుత్వం సిబిఐ, ఇడి, సిబిడిటిలతో కేంద్రం దర్యాప్తు చేపట్టాలని తెలిపారు. అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బిఐ నుంచి వివరాలు సేకరించి సమగ్రంగా దర్యాప్తు చేయించాలని కోరారు. అదాని ప్రమేయం ఉండటం వల్ల కేంద్రప్రభుత్వం అంగీకరించకపోతే రాష్ట్రం దర్యాప్తు చేయవచ్చని తెలిపారు. సెకి ఒప్పందంపై హైకోర్టులో గతంలో టిడిపి సీనియర్ నేత, ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్, సిపిఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ కేసులు వేశారని, వీటిపై ఇంకా తీర్పులు రాలేదని పేర్కొన్నారు. ఈ కేసులలో గత రాష్ట్రప్రభుత్వం దాఖలు చేసిన తప్పుడు అఫిడవిట్లను వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఒప్పందం రద్దు విషయంలో అభ్యంతరం లేదని అమెరికా కోర్టు వివరాలతో హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించారు. అదాని - సెకి ఒప్పందం కారణంగా విద్యుత్ వినియోగదారులపై మోపిన 2021-22 ఎఫ్‌పిపిసిఎ చార్జీలను వెనక్కి తీసుకొని నష్టపరిహారం ఇచ్చేలా రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం ఈ ఒప్పందం వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.3850 కోట్ల మేరకు గండి పడుతుందని, కాబట్టి అందుకు బాధ్యులైన నేతలు, అధికారుల నుంచి ప్రభుత్వం ఆ డబ్బులను వసూలు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో నేతలు అదాని వంటి కంపెనీలకు అక్రమంగా ఇతర ప్రాజెక్టులను కూడా కట్టబెట్టారని తెలిపారు. కడప, సత్యసాయి, అనకాపల్లి, పార్వతీపురం జిల్లాల్లో 6,200 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను ఎటువంటి కాంపిటేటివ్ బిడ్డింగ్ లేకుండా అక్రమంగా అప్పజెప్పారని పేర్కొన్నారు. మన్యంలో ఇచ్చిన ప్రాజెక్టులు పీసా చట్టానికి, అటవీ హక్కుల చట్టానికి విరుద్ధంగా ఇచ్చారని వివరించారు. ప్రజలకు, ఆదివాసీలకు నష్టం కలిగే ఈ ప్రాజెక్టులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గంగవరం పోర్టు కేంద్రప్రభుత్వంలోని నేతల ఒత్తిడితో అదాని కంపెనీ అధీనమైందని తెలిపారు. పోర్టులో ఉన్న రాష్ట్రవాటా 10.4 శాతాన్ని తక్కువ ధరకు అదానికి కట్టబెట్టిన నేతలు, అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల విద్యుత్ వినియోగదారులకు నష్టమని ఒక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రప్రభుత్వానికి నివేదిక ఇచ్చినా అదానికి ఈ కాంట్రాక్టను అప్పగించారని తెలిపారు. ఈ అంశంపై కూడా దర్యాప్తు చేపట్టి స్మార్ట్ మీటర్ల ఆర్డర్లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖలోని డేటా సెంటర్ ముసుగులో మధురవాడలో ధారాదత్తం చేసిన వేల కోట్ల విలువ చేసే 270 ఎకరాల భూమిని వెనక్కి తీసుకోవాలని కోరారు. అదాని కుంభకోణంలో అప్పటి రాజకీయ నేతలకు ఎంత బాధ్యత ఉందో, అంతే బాధ్యత కేంద్రంలో తమ భాగస్వాములైన ఎన్‌డిఎ ప్రభుత్వానికి కూడా ఉందని గుర్తించాలని సిఎంకు తెలిపారు.

అదాని కుంభకోణం సందర్భంగా దేశవ్యాప్తంగా ఒక చట్టబద్ధమైన జ్యుడీషియల్ కమిషన్ ద్వారా అన్ని సోలార్ ప్లాంట్ల విషయంలో సమగ్రమైన దర్యాప్తు జరపాలని కోరారు. 15 ఏళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వాలు, ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు కేంద్రీకృతమైన సోలార్ ప్లాంట్‌లు స్థాపించడానికి విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారని తెలిపారు. ఈ ప్లాంట్ల వల్ల వినియోగదారులు నష్టపోతున్నారని వెల్లడించారు.